ఆంధ్రసచిత్ర వారపత్రిక

23-11-84
రు. 2/-




చెమటకాయల బాధనుండి ఉపశమనానికి టాల్కం పౌడర్ కాదు నైసిల్ కావాలి!



నైసిల్ వాడండి



చెమటకాయల బాధనుండి శీఘ్ర ఉపశమనం పొందండి.



2 ప్యాక్ లలో లభిస్తుంది–'బ్లూ' మరియు 'శాండల్ వుడ్'

నైసిల్ చెమటకాయల బాధనుండి ప్రతిదశలోనూ ఉపశమనాన్నిచ్చేందుకై ప్రత్యేకించి రూపొందించబడిన ఔషధయుక్త పౌడర్. ఇది దురదను, మంటను, చిరచిరను వెంటనే ఉపశమింపజేస్తుంది టాల్కం పౌడర్లవలెకాక ఇది క్రిమిచర్యను అరికట్టి బాధ ముదిరించకుండ చేస్తుంది.

నైసిల్– చెమటకాయల బాధనుండి ఉపశమనానికి నమ్మకమైన, నిరపాయకరమైన మార్గం.


1. అతిగా వచ్చే చెమటను ఆపుతుంది. 2 చెమటను పీలుస్తుంది.
3 దుర్గంధకారక క్రిములను ధ్వంసం చేస్తుంది. 4. శరీరానికి హాయినిస్తుంది.

మంచి ఆరోగ్యానికి మూలస్థానం

గ్లాక్సో

ఐశ్వర్యానికి
వైశ్యాబ్యాంక్
పథం

కేవలం సాధారణ వస్తు సామగ్రితో మీ యింటిని నింపి తృప్తి పొందలేరు



మీరు సుఖ జీవనాన్ని సాగించాలంటే మీ యింట్లో కనీస సౌకర్యాల అవసరము ఎంతైనా ఉంది.

మీరు సుఖంగా జీవించడానికి కావలసిన కనీస సౌకర్యాలు లేని మీ యిల్లు సంపూర్ణమైనది కానేరదు. ఉదాహరణకు ఒక మిక్సి, ఒక టి.వి. లేక ఒక ఫ్రిడ్జి. ఇవి మీకు ఎంతో సౌకర్యాన్ని కలిగించేవి. మీరు మా డబుల్ బెనిఫిట్ డిపాజిట్ స్కీమ్ ద్వారా వీటిని మీ స్వంతం చేసుకోవడాన్కి ఒక ప్రణాళికను వేసుకోండి.

ప్రతి నెలా ఒక్క రూ. 50/- లేక వాటి గుణితాల్లో 1, 2, 3, 5, 7 లేక 10 సంవత్సరాలు మా స్కీంలో పొదుపు చేసుకున్నారంటే మీరు కూడబెట్టు కున్నంత మొత్తాన్ని మా నుండి అదనంగా ఋణంగా పొందవచ్చు. మీ ఆశలు నెరవేర్చుకోవచ్చు.

మా డబుల్‌బెనిఫిట్‌స్కీం పనిచేసే విధానాన్ని మీరే గమనించండి.

నెలసరి పొదుపు రూ.	పొదుపు చేయవలసిన కాలము నెలల్లో.	పరిపక్వ మొత్తము రూ.	పరిపక్వమైన తర్వాత మా నుండి లభించే ఋణము రూ.	మీరు పొందబోయే సంపూర్ణ మొత్తము రూ.
50 – 00	12	626 – 50	500 – 00	1,126 – 00
100 – 00	24	2,637 – 00	2,500 – 00	5,137 – 00
200 – 00	36	8,416 – 00	8,000 – 00	16,416 – 00

ఇంకా ఎక్కువ వివరాలకు మీ సమీపంలోని మా బ్రాంచిలో విచారించండి.




ది వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీను : అవెన్యూరోడ్, బెంగుళూరు-560 002.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీను : 72 సెయింట్ మార్క్సరోడ్, బెంగుళూరు-560 001.

ఛైర్మన్: రమేశ్‌గెల్లి

కలసి
అభివృద్ధి
సాధిస్తాం

KIRON/VBL/84



ఎవరు రాస్తారో ఎందుకు రాస్తారో?

జయ్ దుబాషీ ఆర్ ఎస్ ఎస్ వాడని తెలుసుకొని ఆనందించాను ఆర్ ఎస్ ఎస్ లోమేదావులు లేరని ఎక్కడో చదివినట్లు గుర్తు

ఎమర్జెన్సీలో జైల్లో ఉన్నవారిలో మూడింట రెండు వంతులు ఆర్ ఎస్ ఎస్ వారే అట్లా జైలులో ఉన్న వారిలో శ్రీ దేవరస్ కూడా ఉన్నారు తనను తన అనుచరులను జైలులో పెట్టి హింసించిన శ్రీమతి ఇందిరా గాంధీని బలపరుస్తూ ఆయన ఉత్తరం వ్రాసి ఉంటే ఆయన అమాయకుడైనా అయి ఉండాలి లేదా తన మద్దతుదారులను సహితం జైలులో పెట్టేటంత స్వార్థపరురాలు ఇందిరాగాందీ అయినా అయి ఉండాలి

బారతీయ జన సంఘ్‌నుంచి శ్రీ బలరాజ్ మదోక్ వెళ్లిపోయారు ఆయన వేరే పార్టీని పెట్టుకొన్నారు కాని ఆయన తనదే నిజమైన జనసంఘ్ అని వాదించలేదు ఆయన వదలి వచ్చిన జనసంఘ్ ఏ మాత్రం చెక్కు చెదరలేదు డా సుబ్రహ్మణ్యస్వామి బి జె పి ని వదలిపెట్టినప్పుడు జరిగింది ఇదే కాని కాంగ్రెస్ విషయం వేరు కాంగ్రెస్‌ను వదలిపెట్టి వచ్చిన వారు ఏర్పాటు చేసుకున్న పార్టీయే కాంగ్రెస్‌గా చెలామణి అవుతూ ఉంది మొదటినుంచి ఉన్నవారితో గూడిన కాంగ్రెస్ పార్టీ దాదాపుగా అంతరించింది అందువల్ల కాంగ్రెస్‌లో వచ్చిన చీలికవంటిదే బి జె పి లోను వచ్చిందనడం సరికాదు

బారతీయ జనతా పార్టీ గుణాలుగా వర్ణింపబడినవి మన దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తాయి కాంగ్రెస్ కమ్యూనిస్టు, సోషలిస్టు మొదలైన పార్టీల నాయకులంతా అగ్రవర్ణాలవారే మనదేశంలో సాంఘికంగా ఆర్థికంగా ముందున్న అగ్రవర్ణాలవారే రాజకీయ రంగంలోను ముందున్నారు ఈ పరిస్థితి మారడానికి కొంతకాలం పడుతుంది మహమ్మదీయ సమస్యలకు హిందీ బాషకు బి జె పి కి ఎటువంటి సంబంధంలేదు నేడు కాంగ్రెస్ (ఐ) హిందీ బాషా ప్రాంతాలలోనే ఉంది మద్రాసు కర్నాటక ఆంధ్ర పంజాబ్, బెంగాల్ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ స్థితి అందరికీ తెలిసిందే అంతమాత్రాన కాంగ్రెస్ హిందీ ప్రాతపు రాజకీయ పక్షమని అంటామా?

శ్రీ వాజపేయి కమ్యూనిస్టేతర ప్రతి పక్షాలతో సర్దుబాటు చేసుకోవడంలో తప్పు పట్టవలసిందేమీ లేదు ప్రతిపక్షం వారు ఏ స్థాయిలో అధికారంలోకి వచ్చినా సహించలేకపోవడం కాంగ్రెస్ పార్టీని ఆవహించిన అవగుణం విశాఖ పురపాలక సంఘంలో బి జె పి అధికారంలోకి వచ్చింది దాని మేయర్ అయిన రెడ్డిని పడగొట్టడానికి ఒక సంవత్సరంపాటు శ్రీ ద్రోణంరాజు ప్రభృతులు చేసిన కృషి మరువరానిది కర్నాటకలో హెగ్డే ప్రభుత్వాన్ని పడగొట్టడానికి పడిన పాట్లు అందరికీ తెలిసినవే

బింద్రేన్‌వాలా అకృత్యాలను ప్రోత్సహించడానికీ, శ్రీ లోంగీవాలా పక్షాన కోర్టులో వాదించడానికి పోలిక ఏముంది? ఒక హత్య కేసులో నిందితుని తరఫున కూడా న్యాయవాది వాదిస్తుంటాడు ఆ న్యాయవాది హత్యలను ప్రోత్సహిస్తున్నాడంటూ ఎవ్వరూ తప్పు పట్టరు న్యాయ వ్యవస్థ పని తీరు అది రామ్ జెత్మలానీ న్యాయవాది ఆయన తన వృత్తి రీత్యా పని చేసారు రాజకీయ ప్రయోజనాల కోసం ఆ పనిని చేయలేదు

చట్టబద్ధంగా ఏర్పడి, స్పష్టమైన మెజారిటీ ఉన్న ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసిన కారణంగా ఆంధ్రలో సంక్షోభం ఏర్పడింది ఆ అక్రమానికి ఒడిగట్టినందువల్లనే పదవిని కోల్పోయాడు రామ్‌లాల్ పదవి నుంచి తొలగింపబడినవారు శ్రీ ఎన్ టి ఆర్ ప్రజా ఉద్యమం కారణంగా తిరిగి తన న్యాయమైన స్థానాన్ని పొందారు విజయం శ్రీ రామారావుదే అయినప్పటికీ ప్రతిపక్షాలు కలసి కట్టుగా వ్యవహరించినందువల్లనే ఆ విజయం సాధ్యమైంది ఇది అందరికీ తెలుసు ఎన్నికలలో సీట్ల సర్దుబాటుకు దీనికీ సంబంధం లేదు ఉదాహరణకు పాకీస్థాన్ మనపై దండయాత్ర చేసినపుడు మన సైన్యాలు ఆ దాడిని తిప్పి కొట్టాయి విజయం మన సైనికులది కాని మనమందరము ఆనందించాము ఉత్సాహంతో జయ జయ ధ్వానాలు చేసాము మనమే స్వయంగా శత్రువులను జయించినట్లు బావించాము అది సహజము శ్రీ ఎన్ టి ఆర్ తిరిగి పదవిలోకి వచ్చినపుడు ప్రతిపక్ష నాయకులు వెలిబుచ్చిన ఆనందం అటువంటిదే

రచనలు సామాజిక మార్పుకు తోడ్పడాలి దేశ ప్రజలలో ఉత్సాహము, ఐకమత్యము మొదలైన గుణాలను ప్రేరేపించాలి అంతేగాని పాఠకులలో విభేదాలు సృష్టించేవిగాను, అవాస్తవిక విషయాలను ప్రచారం చేసేవిగాను ఉండకూడదు

కె ఎస్ మూర్తి, గుంటూరు □

గమనిక

గతవారం (16-11-84) సంచికలోని 26వ పేజీలో ప్రచురించిన 'వారఫలం'లో సింహ రాసికి సంబంధించిన ఫలితాలని పొరపాటు వదలివేయడం జరిగింది దానిని ఈ కింద ఇస్తున్నాము పొరపాటుకి చింతిస్తున్నాము - సం

★ సింహం : ధన విషయంలో అంటే రాబడిలో ఏమాత్రం యిబ్బంది లేదు ఇది వరకు యితరులకు యిచ్చిన ధనం కూడా అతి ప్రయత్నం మీద అందనున్నది. గ్రహించండి రాజకీయంగా అనుకూలత సంపాదించారుగా! స్త్రీలకు రచనా విధానాన, ఉద్యోగ రీత్యా మేలున్నది

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు
(1938-1972)

శుక్రవారం 23-11-84
శ్రీ రక్తాక్షినామ సం మార్గశిర శు పాడ్యమి

సంపుటము 77 : సంచిక 12

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు	2-00
ఆరు మాసాల చందా	రు	55-90
పోస్టులో ఏడాది చందా	రు	111-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం
'సంపూర్ణ ప్రేమాయణం'లో
జయప్రద

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :

5 చుక్కల హొటళ్ళు ఎవరికోసం?


అయిదు సంవత్సరాల కింద జనతా వాళ్ళు అధికారంలో ఉండేవాళ్ళు (డిల్లీలో) అప్పటికీ, ఇప్పటికీ భారతీయుల పరిస్థితి మెరుగు పడిందా? పడిందనే శ్రీమతి గాంధి అంటారు కొందరు భారతీయుల పరిస్థితి మెరుగుపడి ఉండవచ్చు అధ్యక్షుడు రీగన్ అమెరికా దేశస్థుల పరిస్థితి బాగు-పడిందని అంటారు అంటే తాము అధ్యక్షుడు అయిన తరువాత అన్నమాట ఆర్థిక నిపుణులు ఇది నిజం కాదంటారు రొనాల్డ్ రీగన్ ఇందిరాగాంధిలు ఒకే రకం విధానాలని అనుసరిస్తున్నారు ఇద్దరూ పెద్ద లోటు బడ్జెట్‌లని తయారు చేయిస్తూ ఉంటారు మన దేశంలోనూ సంపన్నులూ, మధ్య తరగతులలో పలు వర్గాల వాళ్ళూ బాగు పడు-తున్నారని నా అనుమానం మధ్య – మధ్య తరగతి వాళ్ళు ఎప్పటిలాగే ఉంటే కింది – మధ్య తరగతి వాళ్ల పరిస్థితి 1980 కన్నా ఇప్పుడు చెడిపోయి ఉందని నా అభిప్రాయం

ధనమంతా ఎక్కడికి పోయినట్లు? ఎవరికి పోయి-నట్లు? మీ చుట్టూ చూడండి మీకే తెలుస్తుంది ఇన్ని 5 చుక్కల హొటేళ్ళు ఎలాగ వచ్చాయి? ఢిల్లీలో ఏడాదికి ఒక 5 చుక్కల హొటలు తెలుస్తుంది ఇంకా మూడు నిర్మాణంలో ఉన్నాయి బొంబాయిలోనూ అంతే, మరికొన్ని నగరాలలోనూ అంతే 5 చుక్కల హొటలు రేట్లని భరించే వాళ్ళు 5 చుక్కల మనుషులే! ఇన్ని హొటళ్ళని భరించే ఖాతా-దారులకి కొదువ లేదన్న మాటే కదా? ఇన్ని 5 చుక్కల హొటేళ్ళు వెలుస్తూ ఉంటే 3 చుక్కల హొటేళ్ల సంగతి ఏమిటి? అవి ఇన్ని రావటం దెందుకు? ఎందుకంటే, ధనవంతులు ఇంకా ధన-వంతులు అవుతున్నారు కాబట్టి బీదవారు ఇంకా బీదవారు (మీలాగా, నాలాగా) అవుతున్నారు కాబట్టి

బీదవారు ప్రయాణం చేసేది రైలు బళ్ళలో ధనవంతులు ప్రయాణం చేసేది విమానాలలో విమాన ప్రయాణీకుల సంఖ్య సాలుకి 10 శాతం పెరుగుతుంది ఇంకా పెరగగలదు కాని విమానాలు కావలసినన్ని లేవు రైలు ప్రయాణీకుల సంఖ్య ప్రతి సంవత్సరమూ తగ్గుతోంది టిక్కెట్ చార్జీలు తీసు-కోండి, రైలు ప్రయాణంతో పోలిస్తే విమానయానం చాలాప్రియం

విమానాలలో ప్రయాణం చేసే వాళ్ళు ఎవరు? రాజకీయవాదులూ, (వాళ్లకి డబ్బులు ఇచ్చే) వ్యాపారులూ, (వేరే చెప్పాలా?) ప్రభుత్వోద్యోగులూ, సామాన్య ప్రజల ద్వారా ప్రయోజనం పొందేది ఈ మూడు వర్గాలకి చెందిన పెద్ద మనుషులే కదా! మీరు వయికి ఎక్కినకొద్దీ మీ ప్రయోజనాలు పెరుగు-తాయి 1980 జనవరిలో శ్రీమతి గాంధీ తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత అనామకులుగా ఉండిన రాజకీయవాదులు కొందరు లక్షాధికారులు అయ్యారు 'అయిదేళ్ల కింద మీ ఆస్తులు ఎంత? ఇప్పుడు ఎంత? అని అడగండి అబ్దుల్ రెహమాన్ అంతులేని కాని గుండూరావుని కాని వాళ్ల ఆస్తులు ఎలాగ పెరిగాయి? అని నన్ను అడగకండి వాళ్ల పద్ధతులు వాళ్లకి ఉంటాయి ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసరుకి చెప్పనక్కరలేని విషయాలు ఉంటాయి అంతరాత్మకి సయితం చెప్పనక్కర లేదనుకుంటే అది వేరే సంగతి

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

'నా ప్రతిపక్షాల వారి కింద కన్నా నా కింద దేశం మొత్తంమీద బాగు పడింది అని శ్రీమతి గాంధి అనవచ్చు నిజానికి అది వితండవాదమే అవుతుంది జాతీయ శ్రేయస్సు అనేది కింది వర్గాల వారితో మొదలవుతుంది పోర్చుగల్ నియంత సాలజార్ అనేవాడు నా పరిపాలనలో పోర్చుగల్ బలం అధికం అయింది, పోర్చుగల్ ద్రవ్యం ఎప్పుడో బలపడు-తుంది' అని అయితే పోర్చుగల్ ఇంకా యూరోపులోని దేశాలన్నిటిలోనూ బీదది జన సామాన్యం పస్తులు పడుతూఉంటే పరిపాలకులు దేశాన్ని బలపరుస్తూ ఉంటారు భారత దేశంలో పంటలు బాగా ఉన్నాయి ధాన్యాన్ని ఏమి చెయ్యాలో తెలియటంలేదు

జనాభాలో సగం మందికి రోజూ తిండి లేదు భారతదేశం గోదుమని రష్యాకి ఎగుమతి చేస్తుందిట! రష్యా ఒక సంపన్న దేశం ఆ దేశంలోని ప్రజలు చాలామంది ఉంటే సోవియట్ రష్యా కూడా పోర్చుగల్‌లాగే యూరోపు పేద దేశాలలో ఒకటి (జాతీయ ముడి ఉత్పత్తిని తీసుకుంటే) ఈ దేశం భారతదేశం నుంచి ధాన్యం దిగుమతి చేసుకోవాలి ఈ భారత దేశంలో ఆకలితో మాడే వాళ్లకి కొదవలేనే లేదు

మనం సంపన్నులమని బయటి వారికి అనిపించ-వచ్చు ఆ-ంయాడ్ కోసం తటస్థ దేశాల అధిపతుల సమావేశం కోసం మాత్రం మనంగా ఖర్చు చేస్తాము దేశ రాజధానిలోని నెహ్రూ స్టేడియమ్‌లో దీపాలన్నీ వెలగాలంటే ఎన్ని ఇళ్లకి కరెంటు ఆపేస్తారు? మన 5 చుక్కల హొటళ్లలో ఉత్తరం – దక్షిణం సమస్యల-మీద సమావేశాలు జరుపుతారు ఇవి ఎంత వైభోగ-మయిన గదులలో జరుగుతాయ్యో? అసలు సమస్య ఇదే కదా! శ్రీమతి గాంధి ఇతరులూ కొనసాగిస్తున్న వైభవాల భావం ఎప్పుడో ఒక రోజు మనందరినీ దివాలా తీయిస్తుంది అప్పుడు మనం కూడా మెక్సికో బ్రెజిల్ దేశాలలాగ అప్పులు తీర్చలేము అనెయ్యాలి

1979–80 నాటికి భారతదేశం యొక్క విదేశీ ఋణం రు 10,000 కోట్లు కన్నా తక్కువ ఉండేది జనతావారి హయాములో పెరిగిన విదేశీ ఋణం 2000 కోట్లు కన్నా తక్కువే పెరిగింది 1984–85 నాటికి విదేశీ ఋణం రు 17000 కోట్లు దాట-గలదుట 1980 నుంచి శ్రీమతి గాంధి ప్రభుత్వం వాళ్ళు సాలుకి రు 1400 చొప్పున అదనంగా అప్పు చేస్తున్నారన్న మాట జనతా హయాములో సాలుకి ఇంత అప్పు చేశారా? మనం అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రపంచ బాంకు, హాంకాంగ్ బాంకులు – ఒకరేమిటి అందరి దగ్గరా అప్పు తీసుకున్నాము ఇంకా తీసుకుంటున్నాము

ఈ అప్పులని ఎలాగ తిరిగి ఇవ్వటం? మన వాళ్లని పస్తులు పెట్టి, ఇంకా ఎలాగా? మన వస్త్రాలని విదేశాల వాళ్ళు కొనరు ఎందుకంటే వాటి నాణ్యత తక్కువ మన యంత్రాలు ఆదునికముయినవి కావు మనం ఎగుమతి చేసే సరుకు – కప్పలూ, మామిడి పళ్ళూ, రొయ్యలూ వగయిరా ఇవన్నీ మన జనం తినగలిగినవి విదేశాల వాళ్ళు తినేస్తున్నారు అభివృద్ధి అంటే జీవన ప్రమాణాలు పెరగటమే కదా?

మాకు రొట్టె కావాలి! అని జనం అడిగితే మీకు సర్కస్‌లు ఇస్తాము అంటున్నారు శ్రీమతి గాంధీ ఈ సర్కస్‌లకి ఎంత అప్పు చేస్తున్నారు! రోమ్‌లో జన సామాన్యానికి రొట్టెలూ, సర్కస్‌లూ రెండూ ఇచ్చే-వాళ్ళు □

స్వర్గీయ ఇందిరా ప్రియదర్శిని

బాష్పాంజలి

ద్వాదశాబ్ద ప్రాయమ్మున
వానర సేనను నడిపిన
వీరబాల; ఇందిరమ్మ
దారుణముగ తనువుబాసె
విషమ పరిస్థితులలోన
సత్వరముగు నిర్ణయాలు
విజ్ఞులైన నాయకులకు (స్వతం)
అతి విస్మయదాయకాలు
దేశ విదేశాలలోన
ఆమె కీర్తి వెల్లి విరిసె
ఆమె లేని భరత భువిని
అలమె విషాదచ్ఛాయలు
రాజనీతి విదుషీమణి
సకల ప్రజా ప్రియదర్శిని
భరతదేశ నాయికమణి
ఆమెకు మన బాష్పాంజలి

–లతిక

ర(భ)క్షకులు

మానవత్వం మాయమయింది
దానవత్వం పొంచి కాటేసింది
రక్షకులే భక్షకులై
దాపురించారు ప్రజాస్వామ్యానికి
పొట్టన పెట్టుకున్నారు శాంతి మాతను
ఆమె ఆశయాలకై కలిసి అడుగేద్దాం
ఆమే ఆత్మకు శాంతిని చేకూర్చుదాం

–రేపాక రఘునందన్

గుండె కోత

పంతొమ్మిది వందల ఎనభైనాలుగు
అక్టోబరు ముప్పైఒకటి, బుధవారం!
నువ్వు రాకుండా 'కాలం' ఆగినా బాగుండు-
మా అమ్మ 'ఇందిరమ్మ' మాకు మిగిలుండు;
అమ్మా, ఇందిరమ్మా, మాయమ్మా!! మనిషివి...
'నిన్ను' రాక్షసులు చంపగల్గిరిగాని...
మా మనసుల్లో ముద్ర పడ్డ 'నీ రూపాన్ని',
నర నరాల్లో నీపై 'మా అభిమానాన్ని',
కాల్చగలరా? తుడిచిపెట్టగలరా?
బ్రతికినన్నాళ్ళూ పగలూ రేయనక
మాతల్లిని ఆడిపోసుకున్న వివిధ
ప్రతిపక్ష నాయకుల్లారా, శాంతించండి!
ఇక ఇండియాకు పెద్దలు మీరే సుమా!!
దేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే వుంది-
పాల తేల్చేరో, నీట ముంచేరో మీ ఇష్టం

–పరాగిత్

హింస

హింసా బందూకాలు
శాంతి కపోతాల్ని
కాల్చివేస్తున్నాయి
నిన్న-
జాతిపితయైనట్టి
మహాత్మాగాంధీ తాత,
నేడు-
భారత రత్నమైనట్టి
శ్రీమతి ఇందిరాగాంధీ మాత
బంధూకాలకే
బలియైపోయారు
అయినా అమర జీవులైనారు
రేపు-
ఈ హింసా బందూకాలు
భారతీయులనందరినీ
బలి తీసుకోవచ్చు-
ఈ బందూకాలే
రాబందులై, మన శవాల్ని
పీక్కు తిన్నా, తిననూ వచ్చు

-గాధిరాజు మధుసూదనరాజు

మాతాజీ జిందాబాద్

ఇది నిజమా మాతాజీ
ఇక మాకు కనిపించవా!
నీ దివ్య మంగళ రూపం
ఇక మా కంట పడదా!
నీ కోయిల కంఠం
ఇక వినిపించబోదా!
నీ తేజో వికాస స్వరూప
దర్శన భాగ్యముండదా!
నీ చైతన్యమూర్తిమత్వం
ఇక మమ్ము నడిపే వీలు లేదా!

కోటానుకోట్ల గుండెల
కన్నీరు గంగలయ్యె
నడి సంద్రాన నావ-
కర్మదారి లేక నిలచిపోయె
దిక్కులేని వారమైతిమి!!
అమ్మ లేని బిడ్డలైతిమి!!
చేతులూపి మమ్ము పిలిచే-
మాత లేని వారలైతిమి!!

మానవత్వము ఉండు వరకు
మాసిపోదు నీదు పేరు
చిన్ని పాపల చిరునవ్వులలో
మంచు కొండల తెల్లదనంలో
నింగి నేలపై అణువణువులో
భారతీయుల నరనరంలో
అమ్మా! నీవున్నావు!! నీవున్నావు!!!
మాతాజీ! అమర్ రహే!!

–కాణిపాకం లింగన్న

ఇందిరాప్రియదర్శిని

రాజనీతిజ్ఞతలో చాణుక్యుని చెల్లీ
రాక్షసుల తుపాకి గుళ్ళకు బలి ఆయ్యావా తల్లీ
కంటికి రెప్పలా కాపాడాల్సిన అంగ రక్షకులే
కసాయి వారిలా కాల్చేస్తే దిక్కెవ్వరు?
కంచే చేను మేస్తే ఇక రక్షణ ఎవ్వరు?
ప్రధాని ఇందిర ఇక లేరా? ఇది నిజమేనా?
నమ్మ శక్యం కాలేదు
ఎంత చేదు నిజం
విరిగింది భారత మాత కుడి భుజం
నేలకు ఒరిగింది సోషలిజం
భారత దేశ చారిత్రాకాశాన
ఒక ధృవ తార రాలిపోయింది
భారత దేశానికి రక్షణగా వున్న
కంచుకోట కూలిపోయింది
ఆసేతుహిమాచల ప్రజలకిది అశనిపాతం
బడుగు వర్గాలవారికిది విద్యుద్ఘాతం
క్షణంలో ఎంత ఘోరం జరిగిపోయింది
ఇందిరమ్మ ఒక కలగా మిగిలిపోయింది
ఇప్పటికైనా చిగిందా మతోన్మాదులారా మీ మత్తు
ఏమిటో చెప్పండి ఇప్పుడీ దేశ భవిష్యత్తు?

–ఆర్. పట్టాభిరామరాజు

గాంధీకి కవితాశ్రుతర్పణం.......

జాతి రత్నం జారిపోయిందా!

రక్తాక్షి రాక్షసి
నీ కక్ష తీర్చిందా!
మతోన్మాద వాది
నీ అభిమతమ్మైందా!
అశేష జన ఆశాజ్యోతి
 ఆరిపోయిందా!
విశ్వ విఖ్యాత నాయకమణిహారంలో
జాతిరత్నమ్మొకటి జారిపోయింది
భారత జాతీయ కాంగ్రెస్ సంస్థ
వెన్నెముక విరిగిపోయింది–
అలీన రాజ్యాల అధ్యక్ష స్థానం
విషాద మేఘావృతమయింది–
ప్రియదర్శినీ దేశసేవాంకిత జీవితం
ప్రపంచ దేశ చరిత్రలో మహోన్నతం
భారత దేశ మాత శిరోమణి మకుటం–

— డా. అయల సోమయాజుల గోపాలరావు

ప్రియదర్శిని

అమ్మా! ఇందిరా ప్రియదర్శిని
భారతావని భాగ్యజ్యోతి
దళిత పీడిత జన ఆశాజ్యోతి
ఆంధ్ర మాత జీవన జ్యోతి
నేలకొరిగినది పూజ్య ప్రధాని
పుడమి తల్లి పర రక్తసిక్తమైపోయింది

–కృష్ణ

మా అందరి మెప్పును పొందేవు
ఈనాడు బాహ్యంగా అస్తమించావు
చివరకు మాకు దుఃఖాన్ని మిగిల్చావు
 విదేశ దాడుల నుండి
 విధ్వంసక చర్యల నుండి
 మమ్ములను కాపాడావు
 శాంతిని నెలకొల్పావు
కంచే చేను మేస్తుందనుకోలేదమ్మా!
మతోన్మాద శక్తులకి నువ్వు బలియై
 పోయావమ్మా!
మమ్మల్నందర్నీ వదిలేసి వెళ్ళిపోయావమ్మా!
మా మనస్సులన్నీ నీవే ఇందిరమ్మా!
 జోహార్లు–జోహార్లు ఇందిరమ్మా!
 నిన్ను మేము మర్చిపోలేమమ్మా!

–మధుశ్రీ

మరువలేనివీరనారి

జోహార్లు–జోహార్లు ఇందిరమ్మా!
నిన్ను మేము మర్చిపోలేమమ్మా!
ఈ భూమిపై మేధాసంపత్తితో ఉద్భవించావు

ఆశనిపాతం

అక్టోబరు, ముప్పయి ఒకటి
పట్టపగలు కటిక చీకటి!
మితి మీరిన మతోన్మాదము
మతి మాలిన హింసావాదము
"భారత మాత" గుండెల్లో
పిడుగులు కురిపించాయి!
భరత జాతి నయనాలు
రక్తాశ్రువులు వర్షించాయి!

–చలమ్

బాష్పాంజలి!

అఖిల భారత సమగ్రతకయి
నిఖిల ప్రజా సమైక్యతకయి
కృషి యొనర్చిన నేతృమణీ!
కీర్తిఖని! ప్రియదర్శిని!
 అప్రతిమాన ప్రతిభ నించి
 అకుంఠిత దీక్షనవధరించి
 దేశసేవానురక్తి మించి
 తేజరిల్లిన గుణమణీ!
స్థైర్యమలరగ ధైర్యమొదవగ
శక్తియొసగగ యుక్తి మెరయగ
ప్రపంచ నేతృ మహాసభలను
ప్రణుతిగున్న ప్రజా ప్రతినిధి!
 బడుగు ప్రజలు కొల్చు తల్లివై,
 వారి దిశను వెల్గు వెల్లివై,
 నేమ మరయు కల్పవల్లివై,
 ప్రేమ పంచిన ఇందిరా!
విశాల భారత రాజకీయ
వినీలాకాశ భవ్య వధాన
మహత్తర తారవై మెరసిన
మధుర భారత రత్నమా!
 నీదు దుర్మరణ దుఃఖ వార్త
 వేదనాగ్ని నెద రగుల్చగ
 భరత దేశ ప్రజాళి యొసగు
 బాష్పాంజలి యిదె గ్రహింపు!

–భారతి

జోహారు

దుర్మార్గపు ద్వేషాగ్నికి,
ప్రియదర్శిని బలి అయ్యెను
దిగంతాల దేశ కీర్తి
నింపిన, అపూర్వ మహిళ!
ప్రగతికి బాటలు వేసిన,
చైతన్యపు క్రాంతి వర్షి,
బాష్ప పిహిత కంఠంతో,
"ఇందిరా ప్రియదర్శినీ"
నీకు జోహారులంటు,
ఆక్రోశించెను జగతి!

–బలూరి నాగభూషణమ్

ఆదర్శమానిని!

ఆడది ఒక మహాశక్తి
అని నిరూపించిన ప్రముఖ వ్యక్తి....
ఆమెతోనే వుంది ఇండియా ప్రగతి
అని నిరూపించుకున్న సాహస యువతి
భారతీయులందరికీ ఆదర్శ మానిని
స్వర్గీయ ప్రధాని శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని!

-ఎన్. వి. ఆర్. సత్యనారాయణమూర్తి

మళ్లీ అధ్యక్షుడుగా రోనాల్డ్ రీగన్

రోనాల్డ్ రీగన్ సినిమాలలో వేసినప్పుడు "మొదటి తరగతి" నటుడిగా పేరు పొందలేదు చలన చిత్ర పరిశ్రమలో ఆయన తెరమీద వేషాలు వెయ్యటం ద్వారా మాత్రమే కాకుండా ఇతర కార్య-కలాపాలద్వారా కూడా కొంచెం పేరు సంపాదించు-కున్నారంటారు


ఏది ఏమయితేనేమి అనతి కాలంలోనే శ్రీ రీగన్ రాజకీయాలలోకి దిగి, శాసన సభలకి ఎన్నిక అయి, తమ రాష్ట్రానికి గవర్నర్ (ఈ పదవి భారత దేశం గవర్నరు పదవిలాంటిది కాదు, ముఖ్యమంత్రి పదవి-లాంటిదేమో!) కూడా కాగలిగారు చివరికి ఆయన అమెరికా అద్యక్ష పదవికి రెండుసారులు ఎన్నిక అయారు శ్రీ రీగన్ బాగా వివాదాలకి కారకులుగా ఉండే రాజకీయవాది రష్యాలో అధికారంలో ఉండే వారికి ఆయన మీద మంచి అభిప్రాయం లేదు మేదావులు అనతగిన వారికీ శ్రీ రీగన్ అంటే సదభి-ప్రాయం లేదు ఆయన చెప్పే మాటలకీ చేసే పనులకీ పొంతన తక్కువ అన్న విమర్శ తరచు వినపడుతూ ఉంటుంది

అమెరికా సంయుక్త రాష్ట్రాలు ప్రపంచంలోని దేశాలన్నిటిలోనూ అన్ని రంగాలలోనూ ఎక్కువ అబివృద్ధి సాదించిన దేశంగా పరిగణించబడుతోంది పరిశ్రమలలో కాని, వ్యవసాయంలో కాని ఈ దేశాన్ని మించిన దేశం లేదు జీవన ప్రమాణాలుగా పిలువ-బడేవి ఇక్కడ చాలా ఉన్నతంగా ఉంటాయని అంగీకరించనివారు ఉండరు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో సంఘ సంక్షేమ కార్యక్రమాలకి చాలా ప్రాముఖ్యం ఉండటానికీ, జీవన ప్రమాణాలకీ దగ్గర సంబంధం ఉందని కూడా ఎందరో నమ్ముతారు కొన్ని సంవత్సరాలుగా అ సం రా లో ఆర్థికాభివృద్ధి మందగించి, నిరుద్యోగ సమస్య పెరుగుతూ వచ్చి-నట్టు చెప్పబడుతూ ఉంటోంది

ఈ పరిస్థితి జనంలో కొందరిలో అసంతృప్తి కలిగించటం సహజం శ్రీ రీగన్ తాము అద్యక్షులు కాక ముందు పన్నులు తగ్గిస్తామనీ, ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తీసుకు వస్తామనీ ప్రచారం చేశారు మార్పుని కోరిన వారి వోట్లతో గెలిచే కావచ్చు, ఆయన తాము చెప్పినదంతా చెయ్యగలిగారు-అయితే, ఆయన సంఘ సంక్షేమ కార్యక్రమాలకి కోత పెట్టి రక్షణ శాఖ (అంటే ఆయుదాల మీద) కర్చు బాగాపెంచేశారు భారత దేశంలో బలహీన వర్గాలుగా వర్ణించబడేవి అ సం రా లోనూ ఆ దేశానికి తగినవి ఉంటాయి

శ్రీ రీగన్ ఈ వర్గాలకి ఆప్తులుగా చెలామణి కావటం లేదు ఆయుధాల మీద వ్యయం బాగా అదికం అవటం చేత బడ్జెట్ లోటు విపరీతంగా పెరిగి-పోతోంది దీనంతటి వల్లా ఎప్పుడో అప్పుడు అమెరికా సంయుక్త రాష్ట్రాలకి బాగా నష్టాలు రాగలవని హెచ్చరించే వారే ఎక్కువ మంది ఉన్నారు

ఇటువంటి వారి హెచ్చరికలని శ్రీ రీగన్ పట్టించు కోరు ఆయనకి వోటు వేసేవారు సయితం వాటిని



పట్టించుకోరని భావించక తప్పటం లేదు వ్యాఖ్యా-తలు ఎన్ని లెక్కలు సాక్ష్యంగా చూపించినా, బలహీన వర్గాలు అన తగిన వాటికి చెందిన వారు ఏమను-కున్నా- చివరికి శ్రీ రీగనే గెలిచారు ఆయన ప్రత్యర్థి డెమోక్రటిక్ పార్టీ నాయకుడు శ్రీ మాండేల్ ఓడిపోయారు శ్రీ రీగన్ ఎన్నికల ప్రచారాన్ని పరిశీ-లించిన వారు అది అచ్చం సినిమా షూటింగులాగ నడిచిందని అన్నారు

ఉదాహరణకి బ్రిటన్ నుంచి వెలువడే గార్డియన్ వారపత్రికలో అలెక్స్ బ్రమ్మర్ అనే విలేఖరి ఇలాగ రాశాడు! రాష్ట్రపతి రీగన్‌తో ఎన్నికల ప్రచారం సభలకి వెళ్లే వారికి ఏ విషయంలోనూ ఆశ్చర్యం కలుగదు ప్రతి సంఘటనకీ స్క్రిప్టు రాసి ఉంటోంది, దానికి రిహార్సళ్లు జరుగుతాయి, ప్రతి కెమెరా కోణం- లైట్ ఏర్పాటుకీ (జాగ్రత్తగా) తరిఫీదు ఇస్తారు


ఇలాంటి సందర్భాలలో ఫిలిమ్ ఎక్స్ట్రాలతో సమానమయిన వారిని ప్రేక్షకులుగా వాడుతారు ఒక రీగన్ సభ జరగటానికి రెండు గంటల ముందు వారి తరిఫీదు చురుకుగా మొదలవుతుంది'

ఇదంతా హాలీవుడ్ పద్ధతి రాజకీయాలు సినిమా కెమెరాలకీ, అధ్యక్షుడి వెంట వెళ్లే టెలివిషన్ సిబ్బందికీ టెలివిషన్ స్టేషన్‌ల సిబ్బందికీ పనికి వచ్చే ఒక కాల్పనిక జగత్తు

శ్రీ రీగన్ తడుముకోకుండా తమకి తోచినది చెప్పేస్తూ ఉంటారని ప్రతీతి ఆయన వయస్సు (73) ఎక్కువ అంటారు భారత దేశంలో ఉండే వారికి ఈ విమర్శలు అంత గొప్పగా తోచవు ఆ మాటకి వస్తే శ్రీ డంగ్‌కి ఎన్నేళ్ళు? శ్రీ చెర్నెంకో వయసు ఎంత? శ్రీ రీగన్ తమ దేశ భక్తి- నినాదాన్ని అధికంగా వాడుకుంటా-రన్న వ్యాఖ్య కూడా ఇక్కడి వారికి వింతగానే ఉంటుంది

అమెరికా ప్రజలు మీ అధ్యక్షతని గుర్తించి ఏమి ఎక్కువగా చెప్పగలిగితే బాగా ఉంటుంది మీకు?" అన్న ప్రశ్నకి శ్రీ రీగన్ 'ప్రభుత్వాన్ని (శ్రీ రీగన్) ప్రజలకే తిప్పి ఇచ్చేశాడు- అని వారు అనగలిగితే నాకు ఎక్కువ సంతోషంగా ఉంటుంది" అని సమాధానం చెప్పారుట ప్రజల జీవితంలో ప్రభుత్వం పాత్ర తగ్గించటమే ఆయన ధ్యేయం అని కొందరి అభి-ప్రాయం ఇంత ఆయుధాల కర్చు చేస్తూ ప్రభుత్వం పాత్ర తగ్గించటానికి వీలు అవుతుందా? సంఘ సంక్షేమ కార్యక్రమాలకి ప్రభుత్వం సహాయం తప్పదు కదా? అని కొందరి సందేహాలు

బారత దేశంలోలాగే అమెరికా సంయుక్త రాష్ట్రా-లలోనూ ప్రచారంతో వాస్తవాలు పోటీ పడలేవని-పిస్తుంది □


ఇదిగో
మీ అంగరక్షకుడు
రోజుకు అరలీటర్ చెమట కారుస్తాం మనందరమూనూ.
ఆ చెమటతో వచ్చే శరీర దుర్గంధం పోగొట్టడానికి దుర్గంధ నివారక
సబ్బు మాత్రమే సరిపోతుంది. సింథాల్ —30 ఏళ్లపైగా
విశ్వసించబడుతున్న పేరు. దుర్గంధకారక క్రిముల్ని నాశనంచేసే
కుటుంబపు సబ్బు. దీనితో మీకు రోజంతా దుర్వాసన లేని తాజాదనం.
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
గోద్రెజ్
సింథాల్ - దుర్గంధ నివారక సబ్బు
అందరి శరీరాలకు
కావలసిన అంగరక్షకుడు
CHAITRA-B-G-189-TEL

మసకచీకట్లో కాంతిపుంజం



"మీకే ఉద్యోగం చేయాల్సిన అవసరం లేనప్పుడు – నేను కూడా ఉద్యోగం చేయడం దేనికండీ!? బేంకుల్లో మనకున్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు చాలకనా? నెలకి మీ కొచ్చే రెండు వేల జీతం మనకు చాలటం లేదనా!? మీరు తలచుకుంటే మీ పెర్సనల్ పి ఏ గానే చేరడం పెద్ద కష్టం కాక-పోయినా – నిజంగా ఉద్యోగం చేస్తేనే గడవని వాళ్ళకు నా మూలంగా ఆశాభంగం కలగజేయడం అంత మంచిది కాదని నా అభిప్రాయం!

తన శ్రీమతి సుందరి మాటల్ని తేలిగ్గాతీసిపారేస్తూ శ్రీపతి – నీవు చెప్తోంది కరెక్టే కాదనలేను కానీ నే లేని సమయంలో నీకు బోరు కొడ్తోంది కదా? అలాగే నాక్కూడాను సాయంత్రం ఇంటికి వచ్చేదాకా నిన్ను చూడ్డానికి – నీతో కబుర్లు చెప్పడానికి అవకాశం లేదు కదా? నా పి ఏ గా చేరిపోతే మనకు ఆఫీసుకి – ఇంటికీ తేడా వుండకుండా పోతుంది ఎప్పుడూ ఒకరి కెదురుగా మరొకరం వుండొచ్చు ఇద్దరం కలిసి ఆఫీసుకి పోవచ్చు రావచ్చు కాస్త నా మనస్సులోని భావాల్ని కూడా నీ ఆలోచనలకి జోడించి చూడు శ్రీపతి అర్థింపుగా

"స్సరే మీ రింతగా చెప్తున్నప్పుడు మీ మాటిలా కాదనడం? ఈ రోజే ఆ ఉద్యోగానికి అప్లై చేస్తాను


"వెరీగుడ్! అయామ్ సో హేపీ డియర్!

*　　　　*

"ప్లీజ్ టేక్ యువర్ సీట్!

థేంక్యూ వెరీమచ్ సార్!

"మీ పేరు?"





సుస్మితా రమణమూర్తి

వసంతండీ!

వెరీ గుడ్ నేమ్! బికాం దాకా చదివి – అంతో ఇంతో ఉద్యోగానుభవం వుండి కూడా ఇంకా మీకు పెర్మనెంట్ ఉద్యోగం దొరకలేదన్నమాట!?

"అవునండీ రెండు కేజువల్ ఉద్యోగాలు – కొన్ని లీవ్ వేకెన్సీల్లోనూ చేశానండీ! పెర్మనెంట్ ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నా దాని కటాక్షం నా కింకా కలగలేదు

ఈ ఉద్యోగం మీ కంత అవసరమా?

"చెప్పండి ఈ ఉద్యోగం మీ కంత అవసరమా అని? "

ఈసారి మవునంగా వుండలేక పోయింది వసంత

"అవసరం లేకపోతే ఇంటర్వ్యూకి ఎందుకు వస్తానండీ?

"కేవలం ఇంటర్వ్యూకి వచ్చినంత మాత్రాన – ఈ ఉద్యోగం మీకు అవసరమని ఎలా అనుకోడం? కేవలం కాలక్షేపానికో లేక పాకెట్‌మనీ కోసమో ఉద్యోగం చేయాలనుకునే వాళ్ళెంతమంది లేరు?"

మీరు చెప్పింది కూడా కరెక్టే! ఐతే అందరికీ వర్తించదు మీ అంచనా! భర్త ఆఫీసరు ఉద్యోగం చేస్తూ వేలకి వేలు సంపాదిస్తున్నా – వారి శ్రీమతికి ఉద్యోగం చేయాల్సిన అవసరం లేకపోయినా –– కేవలం తన కాలక్షేపం కోసమో లేక భర్త ప్రోద్బలం వల్లో ఈ రోజుల్లో చాలామంది ఆడవాళ్ళు మీరన్నట్లు ఉద్యోగాల కోసం ఎగబడుతున్నారు ఉద్యోగాలు వెలగబెడుతున్నారు కూడాను ఇదంతా మీకు తెలియందేమీకాదు గదా?

అంత సూటిగా వస్తుందని ఎదురు చూడని ఆ సమాధానంకి శ్రీపతి కొన్ని క్షణాలు విస్తుపోయాడు – 'తన మనస్సునెంత సునాయాసంగా బహిర్గతం చేసిందీ వసంత!? ' స్వగతంలో వెల్‌సెడ్! వెల్‌సెడ్! అలాంటి వాళ్ళపై మీ అభిప్రాయం?

"ప్రత్యేకమైన అభిప్రాయమంటూ ఏమీ లేదండీ! ఓ రకమైన ఈర్ష్య – జుగుప్స తప్పిస్తే! దర్జాగా బ్రతికేయడానికి అన్ని అవకాశాలు వుండి కూడా నాలాంటి వాళ్ళకు అడ్డు గోడల్లా నిలుస్తున్న వాళ్ళని చూస్తూ – మా పరిస్థితికి కుమిలి పోవడం తప్ప మేమేవి చేయగలం చెప్పండి? ఏం చేయడానికైనా అర్థ బలం – మాట బలం వుండాలికదా??

"యూ యార్ వెరీ కరెక్ట్! రిటన్ టెస్ట్‌లో మీరే ఫస్ట్ గనక ఈ ఉద్యోగం మీకే రావచ్చు ఎనీ హౌ విష్ యూ ఆల్ ద బెస్ట్! యూ కెన్ గో! నెక్స్ట్!

*   *   *

అంతవరకూ ఫార్మాలిటీ కోసం జరిపిన ఇంటర్వ్యూ పూర్తి కావడంతో శ్రీపతి రిలాక్సింగ్గా సీట్లో కూలబడ్డా తన ఆలోచనల్లో వసంత చోటు చేసుకుంది

తనన్న మాటలే ఇంకా చెవుల్లో గింగుర్లాడుతున్నాయ్!

మీకు తెలియందేముంద్సార్! భర్త ఆఫీసర్ ఉద్యోగం చేస్తూ వారి శ్రీమతికి ఉద్యోగం

తన మాటల్లో ప్రస్తుత సమాజంలో ఉద్యోగపర్వంలోని సాదక బాదకాల్ని – అవసరాన్ని – అనవసరాన్ని ఎంత చక్కగా వివరించింది? ఎంత సున్నితంగా తన మనస్తత్వంపై దెబ్బ తీసింది??

తనన్న మాటల్లో తప్పేముంది?

శ్రీమతి – అన్న మాటను మరచిపోతే – వసంతేగా అందర్లోకీ బ్రిలియంట్ కాండిడేట్!

తన స్థానంలో మరొక రెవరైనా వుంటే వసంతకే పోస్టింగ్ ఆర్డర్స్ పంపుతారు అది దర్మం కూడాను

అంతా నీకు దర్మంగానే తోస్తుంది కనిపిస్తుంది కూడాను మరి నీ శ్రీమతికే ఆ ఉద్యోగం కేటాయించేసావుగా? అలాంటప్పుడు ఈ దర్మం – అధర్మం గురించి ఆలోచన దేనికో? నిజంగా న్యాయం – ధర్మం – మానవతా దృష్టి – అన్న పదాలకు నీ నిఘంటువులో తావుంటే – అన్ని అర్హతలూ వున్న ఆ వసంతకు ఆర్డర్సు పంపించు లేదా నీ స్వార్థం కోసం – నీ శ్రీమతి ఎప్పుడూ నీ ఎదుటే వుండాలనుకుంటే – వసంత గురించి అక్కరకు రాని సానుభూతి చినుకుల్ని చిందించకు

నీ శ్రీమతికి ఉద్యోగం రావడం అదర్మం!

వసంతకే రావడం దర్మం!! ఆలోచించి చూడు

మనస్సలా నిలదీసి దర్మా దర్మాల గురించి గొడవ చేస్తుంటే ఏనిర్ణయమూ తీసుకోలేక సతమవుతూ బుర్ర పట్టుకున్నాడు శ్రీపతి

ఉద్యోగంలో చేరమని తనే సలహా ఇచ్చి – అప్లై చేయించి రిటన్ టెస్టుకి – ఇంటర్వ్యూకి రప్పించి – ఇప్పుడు శ్రీమతిని కాదని – ఆ వసంతకు ఆర్డర్స్ పంపిస్తే తనేమనుకుంటుంది? మంచి మనస్సుతో తనను అర్థం చేసుకుంటుందా సుందరి?

ఈ విషయం సుందరితో చర్చించి ఓ నిర్ణయానికొస్తేనే బాగుంటుంది

తనను బలవంతంగా ఇంటర్వ్యూకి రప్పించి – ఇప్పుడు ఆ వసంత గురించి తన ముందు మాట్లాడితే తన ఆడ మనస్సు పరిస్థితిని సరిగ్గా అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తుందా!? ఏమో???

వసంతికి నిజంగా ఈ ఉద్యోగం అంత అవసరమా?

ఏమో? తన కెన్ని బాదలున్నాయో? తన చుట్టూ ఎన్ని సమస్యల సాలిగూళ్ళున్నాయో??

ఉద్యోగం అవసరం లేకుంటే కేజువల్ ఉద్యోగాలు వెలగబెట్టడం – పెర్మనెంట్ ఉద్యోగం కోసం విశ్వ ప్రయత్నం చేయడమూ దేనికంట? నీ వనుకుంటున్నట్లు కేవలం కాలక్షేపం కోసం ఉద్యోగాలు వెలగబెట్టాలనుకునే వాళ్ళకు కేజువల్ ఉద్యోగాలు – లీవ్ వేకెన్సీలు చేయడం – మళ్ళీ పెర్మనెంట్ ఉద్యోగం కోసం ప్రాకులాడ్డం – అంత ఓపిక సహనమూ వుండవు దీన్ని బట్టి వసంతకు ఈ ఉద్యోగం అంత అవసరమా? – అన్న ప్రశ్నే తలెత్తకూడదు నీలో! మళ్ళీ మనస్సు తన ఉనికిని తెలియజేసింది

మారు మాట్లాడలేక శ్రీపతి సీట్లోంచి లేచిపోయాడు

మెయిన్ రోడ్డుమీద జనం గుంపుగా అడ్డు రావడంతో అప్రయత్నంగా కారాపి గుంపుకు మద్యకు వెళ్ళాడు శ్రీపతి

పాపం! నడుస్తూ నడుస్తూ పడిపోయింది!


జనంలోంచి కొన్ని గొంతుకలు సానుభూతిని వర్షిస్తున్నాయ్


గుంపు మద్య ఓ స్త్రీమూర్తి స్పృహ తప్పి పడి వుంది

వసంత!? అప్రయత్నంగా శ్రీపతి నోట్లోంచి ఊడిపడిందా మాట

వెంటనే కార్లోని వాటర్ బేగ్ తెచ్చి ఆమె ముఖంమీద నీళ్ళు జల్లి – కొంచెం నీళ్ళు ఆమెచేత త్రాగించాడు తను

ఆమె కాస్త తేరుకుని తనున్న పరిస్థితికి సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ లేచి నిల్చుని – దేంక్సండీ!





అంది శ్రీపతి వేపు చూస్తూ

మీ ఇల్లెక్కడో చెప్పండి డ్రాప్ చేస్తాను అంటూ కారు వేపు నడిచాడు శ్రీపతి

తనను అనుసరిస్తూ – మరేం పర్లేదండీ! నడిచి వెళ్ళిపోగలను మీకు శ్రమివ్వడం దేనికి? అంది వసంత

చాలా నీరసంగా వున్నారు మీరు మళ్ళీ ఎక్కడైనా పడిపోగలరు ఇప్పటిదాకా నడిచింది చాలు ముందు కారెక్కండి! అంటూ డ్రైవింగ్ సీట్లో కూర్చున్నాడు శ్రీపతి

మరి తప్పేది లేనట్లుగా తను దిగాల్సిన చోటు చెప్పి వెనక సీట్లో కూర్చుంది వసంత

జనాన్ని తప్పించుకుంటూ కారు ముందుకి సాగిపోయింది

నడవలేని పరిస్థితిలో వుండి కూడా బస్సెందుకు ఎక్కలేదండీ మీరు?

"ఆ రూపాయి ఓ పూట కూరకి పనికొస్తుందని!

అంటే ఇంటర్వ్యూకి కూడా నడిచే వచ్చారన్న మాట!?

సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నట్లు మౌనం వహించింది తను

ఆమె సమాధానం – మౌనం వహించడం మరింత ఆలోచించేలా చేసింది శ్రీపతిని

ఇక్కడే మా ఇల్లు కాస్త ఆపండి

కారుని ఓ ప్రక్కకు తీసి ఆపాడు తను

చాలా థేంక్సండీ! అంటూ వసంత వెళ్ళిపోతోంటే

మీకు అభ్యంతరం లేకుంటే మిమ్మల్ని ఇంటిదాకా దిగబెడ్తాను పదండి అంటూ శ్రీపతి ఆమెను అనుసరించాడు

వసంత కాదనలేకపోయింది

* * *

వీడు మా పెద్దబ్బాయ్ రవికుమార్! కాన్వెంట్‌లో ఆరో క్లాసు చదువుతున్నాడు వీడు రెండో వాడు ఆఖరి వాడూను భాస్కర్ మూడో క్లాసు చదువుతున్నాడు వీళ్ళ నాన్నగారేమో వీళ్ళ బాధ్యతంతా నా కొదిలేసి అదిగో ఆ గోడ మీద ఫోటోలో నవ్వులు చిందిస్తున్నారు ఏదైనా ఉద్యోగం వున్నప్పుడు చేస్తూ లేనప్పుడు ఆ కుట్టుమిషన్ ఆసరాతో పిల్లల భవిష్యత్తు కోసం మొండిగా బ్రతికేస్తున్నాను.

పిల్లల పరిచయాలు – తన పరిస్థితిని వివరిస్తూ పంచదార కలిపిన నీళ్ళందించింది శ్రీపతికి – వసంత

మౌనంగా ఆ నీళ్ళతో గొంతు తడుపుకుంటూ శ్రీపతి తీక్షణంగా ఆమె నుదుట మెరిసి పోతున్న తిలకం బొట్టు వేపు ప్రశ్నార్థకంగా చూడసాగాడు

అందరికీ కలిగే అనుమానమే మీలో నూ తలెత్తిందన్నమాట? ఎవరేమనుకున్నా – అనుకుంటున్నా ఈ విషయం పూర్తిగా నా వ్యక్తిత్వానికి సంబంధించినది గనక నే నెవరినీ ఖాతర్చేయను మూడు ముళ్ళు పడిం తర్వాత వచ్చినవి కావీ బొట్టు కాటుకలు వారు లేనంత మాత్రాన వీటికి స్వస్తి చెప్పాల్సిన అవసరం లేదనిపించింది నాకు అందుకనే నా వేషంలో మార్పు లేదు రాదు కూడాను

ఆమె అంత ఖచ్చితమైన తన నిర్ణయాన్ని తెలియజేయడంతో శ్రీపతిలోని ప్రశ్నార్థకం గాలిలో కలిసిపోయింది

ఇట్సాల్‌రైట్ వసంతగారూ! ముందు మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి మీరు బాగుంటేనే మీ పిల్లల భవిష్యత్తు తీర్చి దిద్దబడ్డం అన్ని రోజులూ ఒకేలా వుండవు మీకూ మంచి రోజులు తప్పకుండా వస్తాయ్ విష్ యూ ఆల్ ద బెస్ట్! అంటూ సెలవు తీసుకున్నాడు శ్రీపతి

* * *

ఈ విషయం సుందరి కెలా చెప్పడం? ఎలా ఒప్పించడం?? పిల్లల భవిష్యత్తుని చక్కగా తీర్చి దిద్దడానికి – గుట్టుగా బ్రతకడానికి వసంతకు ఉద్యోగం చేయడం తప్పనిసరి!

ఆలోచనల అలల్లో మునుగుతూ తేలుతూ నిద్రాదేవి వడిలోకి జారిపోయాడు శ్రీపతి

ఏమండోయ్ శ్రీవారూ! ఏమిటా కలవరింతలు!? ఆ వసంత ఆలోచనలు మీ బుర్రని కూడా తొలిచేస్తున్నాయన్న మాట!? ఓ విషయం గురించి మీరు బుర్ర పాడు చేసుకున్నారా? అంటూ సుందరి తట్టి లేపేసరికి దిగ్గున లేచి కూర్చున్నాడు శ్రీపతి

వసంత నీకు తెల్సా!?

తెల్సండీ! ఇద్దరం ఒకప్పటి క్లాస్‌మేట్సమి ఇంటర్‌తో చదువుకు స్వస్తి చెప్పేద్దామనుకున్నాను ఈరోజు ఇంటర్వ్యూ దగ్గరా అని ఇద్దరం చాలాకాలం తర్వాత కల్సుకున్నాం ఈరోజే తెల్సింది – తను ప్రయివేటుగా బి కాం పాసైందని

అలాగా!!! రికమెండ్ చేయమని అడగలేదాతను?

అసలే తనకున్న ఆస్తి ఆత్మాభిమానమాయె! అందునా ఉన్నది ఒక్కటే పోస్టు పైగా ఆఫీసరు పెళ్ళాం ఇంటర్వ్యూకి వచ్చిందాయె! అలాంటప్పుడు అడగడానికై అవకాశం ఏదంట?

ఇంకా ఈ విషయం గురించి మీరిలా ఆలోచనలతో బుర్ర వేడెక్కించేసుకోడం అనవసరమండీ! నాక ఉద్యోగం రావడం కోసం ఆ వసంతను – అన్ని అర్హతలూ వున్నదాన్ని కాదనడం దేనికి? అన్యాయం చేస్తున్నానేమో? – అంటూ కలవరించడం దేనికి?

మీరు బలవంతం చేస్తే ఏదో ఇంటర్వ్యూకి వచ్చాను గాని – నిజంగా ఉద్యోగం చేయాలన్న తపనగాని – అవసరం గాని నాకు లేదని మీకు తెలీదా చెప్పండి? మరో మాట! ఆఫీసరు తన పెళ్ళాన్నే కాదని వేరొకరికి ఆ ఉద్యోగం ఇచ్చారన్న మంచి పేరు మీకు దక్కుతుంది వసంత అవసరాల్ని తీర్చేందుకు – తనకు ఆ ఉద్యోగం మసక చీకట్లో కాంతి పుంజంలా అండగా నిలుస్తుంది నా కాలక్షేపం మాటంటారా? ఏ మహిళా సంఘంలో చేరితే నాకు కాలక్షేపం కాదు? అభ్యర్థనగా శ్రీపతి ముఖంలోకి చూస్తూ అంది సుందరి

తన బుర్రని తొలుస్తున్న సమస్య దూది-పింజలా తేలిపోయే సరికి సంతృప్తి – అనురాగం నిండిన కళ్ళతో – ఇంత మంచి శ్రీమతి మాట కాదనడమే? అంటూ సుందరిని తన బాహువుల్లో బంధించాడు శ్రీపతి □

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

జె. ఎస్. – ముది మాణిక్యం

అక్కయ్య ప్రేమకు సంబంధించిన ప్రశ్నలకు మీరు తేలిక భావంతో జవాబులు యిస్తున్నారు మీకు ప్రేమపై విశ్వాసం లేదా? లేక ప్రేమంటే అసహ్యమా?

★ విశ్వాసం వుంది. అసహ్యం కాదు కాని – యిలాంటి ప్రేమ ప్రశ్న లడిగే వారి ప్రేమ ఎంతటిదో వూహించలేని బాలా కుమారిని కాదు నేను! "ప్రేమించానేం చేయను?" అనే వారి ప్రేమ ప్రేమా? ఐదో క్లాసులో ప్రేమించి 'ఆమె పాస్తోంది నేను ఫేలయ్యాను – ఎలా? అనేది ప్రేమా? 'మేం ఒకరి నొకరు చూసుకుంటాం నవ్వుకుంటాం కాని ఆమె నన్ను ప్రేమించిందో లేదో ఎలా తెలుస్తుంది" అనే కుర్ర కుంక ప్రేమని ప్రేమంటారా? అందరూ అనేటట్టు ప్రేమ గుడ్డిది కాదు మూగది కాదు మూర్ఖురాలు అంతకంటే కాదు ప్రేమ పెద్ద బాధ్యత నిజంగా ప్రేమించుకున్న వాళ్ళకీ బాధ్యత ఎవరూ చెప్పకుండానే అర్థం అవుతుంది ప్రేమించుకోవడం అంటే లేవ తీసుకు పోవడం కాదు పక్క పంచుకోవడం కాదు అవాంఛిత గర్భం విచ్ఛిన్నం చేసుకోవడం కాదు నిజమైన ప్రేమ – కంగారు పడదు పరుగెత్తి గోతిలో పడదు నిదానంగా ఆలోచించి – అప్పుడే దిగుతుంది – అది గొయ్యి అయినా, నుయ్యి అయినా ప్రేమించిన కంటికి కుబ్జ కూడా రంభలా కనబడవచ్చు కాని – కుబ్జే కదా అని – రంగంలోకి దించి – జారుకోవడం ప్రేమ కాదు ఈ సంగతులన్నీ – ప్రేమ ప్రశ్నల వాళ్ళకి తెలియక కాదు తెలిసీ తెలియకా, పొగరుబోతుతనంతోనూ, ఏం చెప్తానోననీ – రాసేవే! అందుకే తేలికగా కొట్టి పారేస్తాను

పి. ఎస్. ఆర్. – యం. పాలెం

ఆస్తులను పట్టి హోదా వుండడముపై మీ అభిప్రాయం?

★ ఆస్తి పోగానే పోతుంది అలాంటి హోదా

చెడును ద్వేషిస్తే కదా మంచికి విలువ?

★ మంచిని ద్వేషిస్తే చెడు విలువైనదైపోతుందా?!

బి ఎ. – తిరుపతి

ఒక పక్క వరకట్న దురాచారాన్ని రూపుమాపడానికి ఉద్యమాలు ప్రదర్శనలు, కట్నం యివ్వలేక ఆడపిల్ల పెళ్ళి చేయలేక బాధపడే తల్లిదండ్రులు కట్నం పూర్తిగా యివ్వలేదని అత్తగారింట్లో కోడలు సజీవ దహనం ఇంకో వైపు దరిద్రుడి చేతకానితనాన్ని వెక్కిరించినట్టుగా వేలు లక్షలు వరకట్నాలతో పెళ్ళిళ్ళు జరుగుతూనే వున్నాయి ఇక చట్టము- శిక్ష యీ దేశంలో ఎవరిని భయపెడుతుందంటారు?

★ ఎవరినీ భయపడేలా చేయవు మన చట్టాలు ప్రతి చట్టాన్నీ- తప్పించుకుందుకు దారులు వదిలే రూపొందిస్తారు! ఇక, కట్న సమస్యకు సామాజిక బాధ్యత తక్కువ ఇది వ్యక్తిగత సమస్య సంస్కరణ- కూడా వ్యక్తిగత మార్పు తెచ్చితే తీగల్లాలి- యింకోలా రాదు మనిషి తత్వం మారనప్పుడు చట్టం ఏం చేస్తుంది? పబ్లిక్‌గా తీసుకోవడం జరుగుతుంది అమ్మాయిలూ, అబ్బాయిలూ- ప్రేమకీ, ప్రేమించడానికీ సాహసిస్తారే- పెళ్ళి దగ్గరకొచ్చేసరికి ఎందుకు పెద్దల వెనుక దాగి- 'వారి యిష్టం- నేనేం చేయను' అని తప్పించుకుంటారు? దీన్ని పెద్దల పట్ల భక్తి అనాలా? చేతకానితనం అనాలా? పెళ్ళాం తెచ్చిన కట్నంతో పెళ్ళాన్ని పోషించాలనుకునే వాడు పెళ్ళి చేసుకోకూడదు పెళ్ళాన్ని పోషించకల స్తోమతు వచ్చే దాకా ఆగాలి


కె. వి. జె. ఎల్. బి. – సికింద్రాబాదు

మగవారిని దయ్యపట్టడమే మీ ఉద్దేశ్యమా?

★ కాదు ఝాన్సీలక్ష్మీబాయ్! వారి చిన్న చిన్న- లోటు పాట్లు, కళ్ళుండీ చూడ లేని గుడ్డితనం- చెప్పక చెప్పడమే- నా ఉద్దేశ్యం

మీరు మీ భర్తను ఎంత రేటుకి కొన్నారు?

★ పేరు మార్చేసుకో సోదరీ, ఏ సోమిదేవమ్మో సరిపోతుంది- నీ వూహలకి- ఆరుద్రనెవరేనా కొన కలరా?! స్నేహానికి ప్రాణమిస్తారు కాని మెత్తని పులి నాలా విషపు నాల్క లెరుగని బంగారం మా పెళ్ళికి మేం ఏడు రూపాయలు కర్చు పెట్టినట్టు జ్ఞాపకం □



MCA/NTC/104/TEL



ఎన్‌లైన్స్®

మి జీవితాలను వెలిగిస్తుంది

డ్రెస్‌మెటీరియెల్
పాలియెస్టర్,
పాలియెస్టర్ బ్లెండ్
మరియు కాటన్

ఎన్‌లైన్స్®

మంచి అభిరుచి తగిన ధరలు.

నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ (తమిళనాడు మరియు పాండిచెరి) లి
భారత సర్కారువు ఒక ఉద్యోగ సంస్థ
10.64 సోమసుందరం మిల్స్ రోడు కోయమత్తూరు-641 009

ఇండెంటింగ్ ఏజెంట్లు :- ఆంధ్రప్రదేశ్ : బాలాజీ టెక్స్‌టైల్ ఏజన్సీస్, 3-4-394, టొబాకో బజార్, సికిందరాబాద్ 500 003, స్టాక్-కం-సేల్స్ డిపో : ఆర్. పి డిస్ట్రిబ్యూటర్స్.
3-4-394 టొబాకోబజార్, సికిందరాబాద్ 500 003.

సీరియల్

ఎదవీణ మ్రోగిన వేళ

— కృష్ణజ

(గత సంచిక తరువాయి)

దీపావళి పదిహేను రోజుల్లోకి వచ్చింది

అల్లుణ్ణీ–కూతుర్నీ పండుగకు ఆహ్వానించేందుకు వచ్చారు రాజారావు గారు

"వచ్చేవా నాన్నా ?" అంది సాకేత ఆనందంగా

తండ్రిని చూసిన ఆనందంతో ఆ పిల్ల కళ్లలో నీళ్ళు తిరిగాయి

"అమ్మా, సాగర్ బావున్నారా నాన్నా ?"

"మాకేమమ్మా, మేం బాగానే ఉన్నాం నువ్వెలా ఉన్నావమ్మా కులాసాగా ఉన్నావా ? అల్లుడుగారు బావున్నారా ?"

చేతిలోని సంచి కూతురికి అందించి, ఆనందంగా, ఆశగా కూతురి ముఖం వంక చూస్తూండి పోయారు

ఆయన కెందుకో కూతురు బాగా చిక్కినట్టూ, రంగు తగ్గినట్టూ కనిపించింది

"ఏమ్మా! కులాసాగా ఉన్నావా ?" అన్నారు పదో సారి

"ఏమ్మా! ఇక్కడ నీకు సంతోషంగా ఉందా ? సుఖంగా ఉన్నావా?" అనే ప్రశ్నను సూటిగా అడగలేక, ఆ ప్రశ్నకు జవాబు ఎలా రాబట్టాలో తెలీని అవస్థలో వేసిన ప్రశ్ననే పది సార్లు వేశారు రాజారావు గారు

"బాగానే ఉన్నాను నాన్నా " కూతరి జవాబు విని సంతృప్తి చెందినట్లే కనిపించారు రాజారావు గారు

వియ్యంకుడిని చూసి ముక్తసరిగా పలకరించి, ముభావంగా ఉండిపోయింది జానకమ్మ

జరిగిన కథ-4 : సాకేత మాధవ్‌ల పెళ్ళి జరిగిపోయింది. సాకేత మాధవ్‌లు బయట ప్రపంచానికే భార్యా భర్తలు. కాని వారి మనస్సులు కలవలేదు. సాకేత అత్తగారి గురించి వేసుకొన్న అంచనాలన్నీ తారుమారు అయ్యాయి.

వియ్యంకుడికి చేయవలసిన మర్యాదల విషయంలో, భోజన ఏర్పాట్లలో పట్టీ పట్టనట్టుండి పోయింది

పెళ్ళి చూపులప్పుడు తప్ప ఆమె ఎప్పుడూ కోడలి పుట్టింటి వారితో సామరస్యంగా మెలగలేదు

తండ్రి కోసం ప్రత్యేకంగా టిఫిన్ చెయ్యాలనీ, మాంసాహారం తయారు చెయ్యాలనీ మనస్సులో ఉబలాట పడినా, అత్తగారి మౌనం చూసి మరి మాట్లాడలేక పోయింది సాకేత

తనదైన ఇంటికి తన కోసం, తనను చూచేందుకు వచ్చిన తండ్రికి ప్రేమగా ఆయనకు నచ్చిన వంటకాన్ని చేసి పెట్టలేనందుకు బాధ పడింది సాకేత

దోసకాయ పప్పు, చారు, పచ్చడితో తండ్రికి మామూలు భోజనం వడ్డిస్తూ కన్నీళ్ళు రాలకుండా అతి ప్రయత్నంమీద నిగ్రహించుకుంది

"అల్లుడుగారు ఏడమ్మా ?"

"షాపుకు వెళ్ళారు నాన్నా "

వచ్చేక ఇద్దరికీ ఒకేసారి వడ్డించాల్సింది "

వద్దులే నాన్నా ఆయన మధ్యాహ్నం ఇంటికి రారు మామయ్యకూ, ఆయనకూ టిఫిన్ అక్కడికే పంపుతాం

బట్టలూ అవీ సర్ది పెట్టుకోమ్మా నేను మీ అత్తగారికి చెబుతాను

సాకేత మౌనంగా ఉండిపోయింది

భోజనం పూర్తి చేసి రాజారావు గారు జానకమ్మ దగ్గరకు వెళ్ళి కూర్చున్నారు.

జానకమ్మ ముభావంగా ఉండిపోయింది.

అక్కయ్యగారూ, అమ్మాయినీ, అల్లుణ్ణీ పండక్కి తీసుకెళదామని వచ్చాను

జానకమ్మ అయిష్టంగా మొహం పెట్టుకు కూర్చుంది

షాపుకు వెళ్ళి అల్లుడి గారికి చెప్పి వస్తాను

వాడికెలా వీలవుతుందీ షాపూ అదీ పండగ ముందు

"నిజమేలెండి అమ్మాయిని ఇప్పుడు పంపితే, పండగ రేపనగా అల్లుడుగారు వస్తే రెండు రోజులుండి మళ్ళీ ఇద్దరూ కలిసి వచ్చేస్తారు "

"పండక్కి మా అమ్మాయీ – అల్లుడూ వస్తున్నారు పండుగ మా ఇంట్లోనూ ఉంటుంది కదండీ "

"పిల్ల వచ్చి మూణ్నెల్లు అయిందేమో తల్లి మరీ ఇదిగా ఎదురు చూస్తుంది ఇంతవరకూ పిల్లను విడిచి ఎప్పుడూ ఉండలేదు "

అభిమానంగా చూస్తూ జాలిగా చెప్పారాయన

నిజమేగానీ సంక్రాంతికి వస్తుంది లెండి స్వాతి కూడా ఒదిన్ని చూడాలని ఉబలాట పడుతోంది

"అక్కయ్యగారూ "

"మీరు మరోలా అనుకోకండి

"సాకేత పెళ్ళయ్యాక ఇది తొలి దీపావళి అక్కయ్యగారూ

మా ఇంట్లో మాత్రం పండుగ చేసుకోమా ? మీ కంత పట్టుదలగా ఉంటే "

"పట్టుదల కాదు అక్కయ్యగారూ కూతురూ అల్లుడూ పండక్కి వస్తారని వాళ్లమ్మ కొండంత ఆశతో ఎదురు చూస్తుంది

అనంగీకార సూచకంగా ఉన్న ఆమె ముఖం చూస్తూ అంతకంటే మరి ఒత్తిడి చేయలేక పోయారు రాజారావుగారు

కానీ, ఆయన ఎంత బాధ పడుతున్నారూ, అనే విషయం ఆయన మొహం చూస్తేనే స్పష్టంగా తెలిసి పోతూంది

మొదటి సంతానం సాకేత అంటే దంపతు లిద్దరికీ వల్లమాలిన మమకారం

ఆ పిల్లను చూడకుండా ఇన్నాళ్ళు ఉండగలగడమనేది వాళ్ళకు చాలా గొప్ప విషయమే

తండ్రికీ, అత్తగారికీ జరుగుతున్న సంభాషణ విన్న సాకేతకు తండ్రి పరిస్థితికి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి

ఆయనా కూతురి ముఖంలోకి చూడలేకపోయారు

మ్లానమైన కూతురి ముఖాన్ని చూస్తే తనకు కన్నీళ్ళు ఆగవు తన కళ్ళల్లో తడి చూసిన తన పిచ్చి తల్లి మరింత బాధ పడుతుంది

మనస్సులు విప్పి మాట్లాడుకునేందుకు గానీ, కనీసం కూతురి కన్నీళ్ళు తుడిచేందుకు గానీ తగిన చోటు కాదది

వియ్యపురాలి ముభావం చూసిన ఆయనకు ఇక అక్కడ ఉండాలనిపించలేదు

సత్యా! అలా షాపుకు వెళ్ళి అల్లుడ్ని, మీ మావగార్ని కలిసి రాత్రి బండికి వెళ్ళిపోతానమ్మా

కాలి వేలితో నేల రాస్తూ, తలవంచుకుని మౌనంగా ఉండిపోయింది

తన కళ్ళల్లో నీళ్ళు తండ్రి కళ్ళబడటం ఇష్టం లేదామెకు

"అమ్మా! మీ అమ్మకు ఏం చెప్పమన్నావ్ ?

బావున్నానని చెప్పండి నాన్నా



ఎదవీణ మ్రోగిన వేళ

రాజారావుగారు ఒక్కడుగు ముందుకు వేసి కూతురి తలపై చెయ్యి వేశారు ప్రేమగా

ఆ స్థితిలో కన్న తల్లి అయితే బావురుమని ఏడ్చి ఉండేది

మగవాడు కాబట్టి దుఃఖాన్ని గుండెల్లోనే దాచుకో గలిగాడు

తండ్రిని రెండు రోజులు ఉండమని కోరాలని ఉంది ఆమెకు కానీ, "ఇవ్వాళ ఉండండి నాన్నా రేపు వెడుదురు గాని" అని కూడా అనలేక పోయింది

తన తండ్రి పట్ల అత్తగారి ఆదరణ చూశాక ఆమెకు తండ్రిని అక్కడ ఉండమని కోరి అవమనించాలనిపించలేదు

"వెళ్లొస్తానమ్మా " అన్నారు మరోసారి

"సరె నాన్నా " అనలేక పోయింది సాకేత

అవమాన భారంతో వెడుతున్న తన తండ్రి తలను గుండెల్లో ఇముడ్చుకుని పసిపాపలా ఓదార్చాలనిపించింది

తండ్రి గుండెల్లో తల పెట్టుకుని కరువుతీరా ఏడవాలనిపించింది

తండ్రితో తన పుట్టింటి కబుర్లు చెబుతూ హాయిగా నవ్వుతూ గడపాలనిపించింది కానీ ఏమీ చెయ్యలేక మౌనంగా ఉండిపోయింది

వెళ్ళొస్తాను తల్లీ మళ్ళీ వస్తానుగా ' అన్నారు లాలనగా

సాకేత మౌనంగా తల ఊపింది

"వెళ్ళొస్తాను అక్కయ్యగారూ "

"మంచిది అందర్నీ అడిగానని చెప్పండి

ఈవేళకు ఉండిపొండి అని ఆమె మాట వరసగా అన్నా ఉండిపోవాలనే వుంది రాజారావుగారికి

ఆయన కూతురితో పట్టుమని పది మాటలు కూడా మాట్లాడలేదు ఏదో పరాయి మనిషిగా, చుట్టపు చూపుగా కూతుర్ని దూరం నుండి చూసి వెళ్ళడం అతనికి బాధాకరంగా ఉంది

ఇదీ అని వివరించలేని వేదనతో భారంగా గుమ్మం దిగారు రాజారావుగారు తండ్రి కనుచూపుమేర దాటి పోయేవరకూ నీళ్ళు నిండిన కళ్ళతో చూస్తుండి పోయింది సాకేత

"మీ నాన్న అప్పుడే వెళ్ళిపోయాడేం ?"

సాకేతకు బదులు చెప్పాలనిపించలేదు

కనీసం ఒక్క రోజన్నా ఉండకుండా వెళ్ళిపోయాడేం, అంత దూరం నుండీ కూతుర్ని చూడ్డానికి వచ్చి "

తప్పు తన తండ్రిమిదే మోపుతూ నిష్ఠూరంగా మాట్లాడుతున్న అత్తగారి వైఖరికి విస్తుపోతూ, పని ఉందటత్తయ్యా " అంది మెల్లగా

"అంత పనులు నెత్తిమీద పెట్టుకుని రాకపోతేనేం ?"

సాకేత మాట్లాడలేదు

'మీ నాన్న వచ్చారుగా బజారునుండి కాస్త ఏమైనా తెప్పించి వండలేకపోయావా? " ఇదుగోమ్మా వియ్యాల వారింటికి వెడితే పచ్చడి మెతుకులతో భోజనం పెట్టారు" అని అనిపించడానికా? " రుస రుస లాడింది జానకమ్మ

"మా నాన్న అలాంటివారు కాదత్తయ్యా "

అంటే మేమే అలాంటి వాళ్ల మన్నమాట "

ప్రసంగం మరోదారి పట్టడం చూసిన సాకేత మౌనంగా ఉండిపోయింది

అత్తగారి ఈ ద్వంద్వ వైఖరి ఆమెకు బొత్తిగా అంతు పట్టదు

అత్తయ్యా కూర ఏం చెయ్యాలి అని అడిగితే"

ఏమో నీ ఇష్టం అయినా చేసినవేవో ఉన్నాయిగా అంది ముఖం చిట్లించుకుంటూ

ఇప్పుడేమో ఏమైనా చెయ్యలేక పోయావా? అంటూంది

మనషులు ఎందుకిలా ఉంటారు ?

మనసు లెందు కిలా ఉంటాయి ? అనే విషయాన్ని ఇంతవరకూ ఏ శాస్త్రజ్ఞుడూ సూత్రీకరించలేదు

కోడలి పుట్టింటినుండి వచ్చిన స్వీట్‌ను భర్తకు పెడుతూ అడిగింది జానకమ్మ, కోడలి తండ్రి వచ్చాడు కలిశాడా ?

ఆఁ అన్నారు స్వీటు తుంచి నోట్లో వేసుకుంటూ

ఏవంటాడూ ?'

నాతో ఏమీ అనలేదే

మరి ఎందుకొచ్చాడుట ?'

ఎందుకు రావడ మేమిటీ నీ మొహం కూతుర్ని చూసుకునేందుకు వచ్చి ఉంటాడు

కాదు అంది రహస్యం చెబుతున్నట్టుగా

మరి ఎందుకుటా ?

కూతుర్నీ అల్లుడ్నీ పండక్కి పిలవడానికి వచ్చాడు

అహఁ అలాగా

నేను వీల్లేదని చెప్పేశాను

అదేం ?

మికేమి తెలీదు రేపు స్వాతీ, అల్లుడుగారూ వస్తున్నారా

వస్తే ?

ఈవిడగారెళ్ళి పుట్టింట్లో కూర్చుంటే పండగ పనులన్నీ ఎవరు చేస్తారు ?

భార్య పట్ల కోపంతో, అసహ్యంతో మోహన్రావుగారి ముఖం కఠినంగా మారిపోయింది

"స్వాతీ, అల్లుడూ పండక్కి మనింటికి రావడం లేదా ?

"వస్తున్నారు అయితే ?'

వాళ్లకు మాత్రం కూతుర్నీ, అల్లుడ్నీ పండక్కి పిలుచుకు వెళ్ళాలని ఉండదా ? నీ కూతురు నీ కెంతో, వాళ్లమ్మాయి వాళ్ళకూ అంతేగా జానకీ '

"అబ్బబ్బ మీదంతా వితండవాదం అసలు మీకు చెప్పడం నాదే బుద్ధి తక్కువ

"నాది కాదు వితండవాదం నీది పండగకు తీసుకెళ్ళడానికి వచ్చిన ఆ తండ్రి మనస్సు ఎంత బాధ పడి ఉంటుంది ? ఎంత అవమాన పడి ఉంటుంది నీకూ ఒక ఆడపిల్ల ఉందిగా ఆ మాత్రం తెలీదూ ?

జానకమ్మ ముఖం ముడుచుకుంది

జానకీ పిల్లను తీసుకొస్తాడని కొండంత ఆశతో ఎదురు చూస్తుంటుందా తల్లి ఆ తల్లి బాధ నీ కేందుకు అర్థం కాదు కోడలు మాత్రం ఎంత బాధ పడి ఉంటుంది "

మీరూరుకోండి మీది మరీ చిత్రం అయిన వాళ్ళకు ఆకుల్లో కానివాళ్లకు కంచాల్లో అసలు దానికి వెళ్ళాలని లేదు "

భార్య వంక అసహ్యంగా చూశారు మోహన్రావుగారు

ఆ క్షణంలో ఆమె ముఖంలో ఒక తోడేలూ, ఒక గుంట నక్కా, ఒక మొండి పిశాచమూ కనిపించా యతనికి

ఆ తరువాత ఇంకా ఆమెతో సంభాషణ పొడిగించేందుకు ఇష్టం లేక పేపర్లో తలదూర్చుకున్నారు

* * * * *

పండుగ మూడు రోజుల్లోకి వచ్చింది

జానకమ్మ నిలువెల్లా కళ్ళు చేసుకుని ఎదురు చూస్తున్న సమయం రానే వచ్చింది

రిక్షాలోనుండి దిగుతున్న కూతుర్నీ, అల్లుడ్నీ చూస్తూనే చాటంత ముఖంతో సంతోషంగా ఎదురు వెళ్ళింది

దబ్బ పండులా నిగ నిగ లాడుతూ ముద్దుగా, ముద్ద గులాబీలా ఉన్న స్వాతిని చూస్తూ, నాతల్లీ ఎంత చిక్కిపోయావే రంగు కూడా బాగా తగ్గింది ' అంది ప్రేమగా తడుముతూ

ఛోమ్మా, నీదంతా ఛాదస్తం నేను లావవుతున్నానని మీ అల్లుడు-గారు ఓ వైపు గోల పెట్టేస్తుంటేనూ '

'అత్తగారూ నేనూ అదే చెబుతున్నాను మీ అమ్మాయి వినిపించు-కుంటేనా ? మా బెజవాడ ఎండలకు చిక్కి పోతున్నావూ నల్లబడు-తున్నావూ బాగా తినూ అంటే వింటేనా ? అన్నాడు నవ్వుతూ భార్య వంక చూసి కన్ను గీటుతూ

ఏయ్‌ఁ అంది ముద్దుగా కోపం నటిస్తూ స్వాతి

కూతురూ – అల్లుడూ ముద్దూ – ముచ్చటా చూసి మురిసి పోయింది జానకమ్మగారు

'లోపలికి రండి కాళ్ళు కడుక్కుని కాఫీ త్రాగుదురు గానీ అంది లోపలికి వస్తూ

బయటి హడావిడి విని సాకేత బయటికి వచ్చింది

"అరే వదినా! నువ్వు ఇక్కడే ఉన్నావా ? పండక్కు మీ వాళ్ళింటికి వెళ్ళావనుకున్నాను " అంది స్వాతి ఆశ్చర్యంగా

జానకమ్మ కలుగజేసుకుంటూ, 'స్వాతి వస్తుంది చూడాలంటూ ఉండిపోయిందే అమ్మాయి ' అంది

"అయ్యో! అదేమిటి వదినా! వెళ్ళాల్సింది మీ వాళ్ళెంతగా డిస్సపాయింట్ అయ్యారో కదా నొచ్చుకుంది స్వాతి

సత్యా! కాఫీ కలుపు " అత్తగారి పురమాయింపుతో లోపలికి నడుస్తూ, 'రా స్వాతీ అంటూ వంట గదిలోకి వెళ్ళింది సాకేత


"అమ్మాయ్ మీ ఆయనకేమేం ఇష్టమో చెప్పి చేయించుకో సత్యా! కాస్త పప్పు నానబోయమ్మా

ఊపిరి తిరగని ఆనందంతో పనుల పురమాయింపుతో సతమతమయి పోయింది జానకమ్మ

పండుగ పనులతోనూ అతిథి మర్యాదలతోనూ ఊపిరి సలపకుండా పోయింది సాకేతకు

నిజమైన పండుగ సంబరం, సంతోషం అనుభవించింది స్వాతి – ఆమె భర్త ఆనంద్ మాత్రమే

ఎక్కడా జంటగా మాత్రమే కనిపించే ఆ జంట సాకేత కళ్ళ పంటగా, విచిత్రంగా అనిపించింది



ఎదవీణ మ్రోగిన వేళ

స్వాతి భర్త ఆనంద్ చాలా సరదా అయిన మనిషి అందరితోనూ సరదాగా మాట్లాడుతూ నవ్వుతూ, నవ్విస్తూ చలాకీగా ఉంటాడు

అల్లుడి బెట్టుసరి చూపకుండా కుటుంబంలో ఒకడిలా కలిసి పోయిన ఆనంద్ అంటే అందరికీ ఇష్టం ఏర్పడింది

ఆనంద్‌కు స్వాతి అంటే చాలా ప్రేమ

ఆమెను పసిపాపలా లాలిస్తాడు ప్రేమిస్తాడు

స్వాతి కూడా భర్త దగ్గర చిన్న పిల్లలా గారాలు పోతుంది అలుగుతుంది అల్లరి పోతుంది

మోహపు వెల్లువ పొంగి పొరలే యువ జంట వారిది

అనురాగం ప్రేమ అలలుగా సాగే జీవిత ప్రవాహం వారిది

స్నేహంలో ప్రేమనూ ప్రేమలో స్నేహాన్నీ పొందగల మనస్సులు కలిసిన మనుగడ వారిది

భోజనానికీ, కాఫీ – టిఫిన్‌కూ బయటికి వచ్చినప్పుడు కూడా వాళ్ళ కబుర్లకు అంతుండదు

పగలంతా నవ్వులతో, కేరింతలతో క్యారమ్సూ, కార్డ్సూ ఆడుతూ, సాయంత్రం సినిమాలూ – షికార్లతో గడిపివేసే ఆ జంటను ఆనందంగా ఆశ్చర్యంగా చూసేది సాకేత

మధ్యాహ్నం భోజనాల తరువాత కాలక్షేపానికి కార్డ్స్ తీశారు స్వాతి – ఆనంద్

స్వాతీ మా చెల్లాయికి కూడా కార్డు వెయ్యి

వెయ్యనా వదినా ?"

నాకు ఆ ఆట రాదు స్వాతీ '

పోనీ, క్యారమ్స్ ఆడదాం రామ్మా

స్నేహంగా పిలిచేవాడు ఆనంద్

సత్యా సాయంత్రం టిఫిన్‌కి పిండి తడిపి పెట్టావా?

సత్యా! బట్టలు ఆరతీశావా ?

సత్యా! అమ్మాయికీ, అల్లుడికీ రెండో సారి కాఫీ ఇచ్చావా ?"

'చేసేనత్తయా ఇచ్చేనత్తయ్యా " అనడం ఆలస్యం మరో పని పురమాయించేది జానకమ్మ

"వాళ్ళిద్దరి మధ్యా పానకంలో పుడకలా తగుదునమ్మా అంటూ నువ్వెందుకే ?' అంటూ పక్కకు పిలిచి చీవాట్లు పెట్టిందో సారి

సాకేత తల నేలకు ఒంగి పోయింది

అత్తగారి మాటలకు అభిమాన పడింది

మాటా మంతీ లేకుండా తన పనిలో తను మునిగిపోతే, వదిన సరిగా మాట్లాడదు కలిసి ఉండదు " అని స్వాతి ఎక్కడ అనుకుంటుందోనని తాను నడపా దడపా అటుకేసి వెడుతుందే తప్ప, వాళ్ళిద్దరి మధ్యా ఉండాలనా . ?

తప్పనిసరి అయితే తప్ప అటు కేసి తిరిగి చూడటం కూడా మానుకుంది సాకేత

ఆ మధ్యాహ్నం మూడు గంటల నుండీ సినిమా ముస్తాబు ప్రారంభించింది స్వాతి

'ఏమండీ ఈ రెడ్ షిఫాన్ శారీ కట్టుకోనా ?

ఆఁ "

"పోనీ, వైట్‌మీద బ్లాక్ ప్రింట్ శారీ బావుంటుందేమో

"ఓ యస్ బ్రహ్మాండంగా ఉంటుంది అదే కట్టుకో

"ఇంతక్రితం రెడ్ శారీ కట్టుకోమన్నారు ?"

"మై హనీ నువ్వు ఏ శారీలోనైనా అప్సరసలా ఉంటావు నా కళ్ళకు "

"పొండి మీ వన్నీ అబద్ధాలు పట్టు చీర అయితే ఎలా ఉంటుంది ?

"దివ్యంగా ఉంటుంది ! అసలా చీరకే అందం వస్తుంది
"అదిగో అలా వెక్కిరిస్తేనే నాకు కోపం "
"ఈ విషయం నీకు తెలుసా ?"
"ఏమిటి ?"
"కోపంలో నువ్వు చాలా అందంగా ఉంటావు"
"ఇదిగో మీరలా మాట్లాడారంటే " అంటూ చిన్న పిల్లలా దభీ దభీ నాలుగు గుద్దులు వేసింది స్వాతి గారాలు పోతూ
ఇద్దరి వాదులాటా గది దాటి వంటింటి వరకూ వినిపిస్తూనే ఉంది
ఆ సరసంలో రహస్యం లేదు
ఇద్దరి వాదులాటా వింటున్న సాకేత నవ్వుకుంది
"ఇంతకూ ఏ చీర కట్టుకోమంటారు అంటే చెప్పరేం ?"
"స్వీటీ చెప్పానుగా నువ్వు ఏ చీరలో నైనా స్వీట్‌గానే ఉంటావు
"అయితే ఈ తెల్ల చుక్కల చీర కట్టుకుంటాను"
'ఒ కె అన్నట్టు స్వీటీ ఈ విషయం నీకు తెలుసా ?
"మళ్ళా ఏమిటి ?"
"అసలు నువ్వు చీర కట్టుకోకపోతే మరీ – మరీ బాగుంటావు
"ఛీ ఛీ ఊఁ ఊఁ గారాం చేస్తూ మరో రెండు గుద్దులు కానుకగా ఇచ్చింది స్వాతి
సాకేత సిగ్గు పడింది
మనస్సుకు చక్కిలిగిలి పెట్టినట్టయింది ఆ వెంటనే మనస్సులో ఏదో వెలితి ప్రవేశించినట్టయింది
"స్వాతీ చెల్లాయిని కూడా రమ్మను అందరం కలిసి సరదగా వెళ్ళొద్దాం "
"ఆవిడ రాదండీ "
"పోనీ పిలిచి చూడు"
"సరే మీ ఇష్టం "
స్వాతి వెంటనే గదిలో నుండి బయటికి వచ్చి వంట గదిలో సాకేత దగ్గర కూర్చుంది సాకేతకు తెలుసు ఆమె ఎందుకు వచ్చిందీ !
ఆనంద్ మంచి తనానికి సంతోష పడింది వాళ్ళు బాధ పడకుండా రానని చెప్పడం ఎలాగా ? అని ఆమె ఆలోచిస్తుంది
"స్వాతీ, కాఫీ కలిపి ఇవ్వనా ? అడిగింది ఆప్యాయంగా
"వద్దు వదినా ఆయనా, నేనూ సినిమాకు వెడుతున్నాం నువ్వూ రాకూడదూ?"
ఏం చెప్పాలా అని సాకేత తటపటాయిస్తుండగానే, లోపలికి వస్తూ స్వాతి మాటలు విన్న జానకమ్మ అందుకుని, "స్వాతీ, రేపు పండుగ ఇంట్లో బోలెడు పని పెట్టుకుని అదెలా వస్తుందే సినిమాకు మీరు ఇద్దరు వెళ్ళి రండి. "
స్వాతి వెళ్ళిపోయింది
స్వాతి అన్నయ్యగారితో ఏం చెప్పి ఉంటుందో ? అనుకుంది సాకేత
"వదిన రానంటుంది అని చెప్పి ఉంటుంది అన్నయ్యగారు ఏమనుకుంటారు ? ఈ పిల్లకు ఎంత గర్వం అనుకున్నారేమో
రాత్రి వంట పూర్తయింది
మోహన్రావుగారు పెద్ద పాకెట్‌తో ఇంటికి వచ్చారు
వస్తూనే ఆయన భార్యనూ, కోడలినీ పిలిచి ఇంటిల్లిపాదికీ తెచ్చిన బట్టలు చూపించారు
"వీళ్ళేరీ – ?"
"సినిమాకు వెళ్ళారు ధారిలో మీకు కనిపించలా ?"
"లేదు . నేను పెద్ద బజారు నుండి వస్తున్నానులే
"ఇదిగో చూడూ ఇది నీకు అంటూ ఓ జరీ పట్టు చీర ఒకటి తీసి భార్య చేతిలో పెట్టారు
అర చేతి అంచు జరీతో కనకాంబరం రంగులో చీర చాలా అందంగా ఉంది జానకమ్మ చీరను చూసి చాలా సంతోషించింది
'ఎంతైందేమిటీ ?'
షావుకారు ఊరికనే ఇచ్చాడు వేళాకోళం చేశారు మోహన్రావుగారు
ధర చెబితే జానకమ్మ ఇంతంటుంది అంతంటుంది చివరకు నష్టం పెట్టేశారంటూ గొడవ పెట్టేస్తుంది
అందుకే మోహన్రావుగారు ధర చెప్పరు
ఇంతకూ అమ్మాయికీ అల్లుడికీ తెచ్చిన వేవీ –?
ఇదిగో ఇవి అల్లుడికీ మాధవ్‌కూ ఇవి నావి
ఆ బట్టలు చూసి సంతోషించింది జ్ఞానకమ్మ
ఇదిగో ఇవి అమ్మాయికీ కోడలికీ
ఒకే రకం, ఒకే రంగులో ఉన్న రెండు పారిన్ జార్జెట్ చీరలు తీసి భార్య చేతి కొకటీ, కోడలి చేతి కొకటీ అందించారు
సాకేత చీర అందుకుని చూసింది
లేత నీలం కలర్‌లో చిన్ని ప్రింట్ ఉన్న చీర చాలా అందంగా ఉంది
ఎర నీకు నచ్చిందామ్మా అన్నారు ప్రేమగా కోడలి వంక చూస్తూ
చాలా నచ్చిందండీ– నమ్రతగా జవాబు చెప్పింది సాకేత
ఆ గొంతు పలికించే మృదుత్వానికీ నమ్రతకూ, మధురిమకూ ఆశ్చర్య పోతుంటారు మోహన్రావుగారు ప్రతిసారీ
జానకమ్మ తన చేతిలోని చీరా సాకేత చేతిలోని చీరా మార్చి మార్చి చూసింది
ఎందుకో ఆమె ముఖంలో అసంతృప్తి చోటు చేసుకుంది
కోడలికీ, కూతురికీ ఒకే రకం చీరలు తేవడం ఆమెకు నచ్చలేదు
ఆ విషయం భర్తతో అనేవరకూ ప్రాణం ఆగలేదు కూడా
సత్యా వెళ్ళి మీ మామయ్యకు కాఫీ కలపుకురా అంది
ఇప్పుడు కాపీ ఎందుకు జానకీ భోంచేస్తాను '
అల్లుడు వచ్చే వేళయిందిగా అతగాడు రాకుండా మీ రొక్కరూ ముందు భోంచేస్తే ఎం బావుంటుందీ ?
సాకేత చీర మంచం మీద ఉంచి వంట గదిలోకి వెళ్ళింది కాఫీ తెచ్చేందుకు
అమ్మాయికీ కోడలికీ ఒక్క రకమే తేవాలా ?
ఏం ? ఏమైంది ?
ఏమీ కాలేదు ఇప్పుడు దానికి అంత ఖరీదు ఎందుకు ? అనవసరంగా డబ్బు దండగ కాకపోతే
ఇంత ఖర్చులో అదొక్కటే ఖర్చులా కనిపిస్తుందా ?
నాకు తెలీదూ మీదంతా వితండవాదం అయిన వారికి ఆకుల్లో కానివారికి కంచాల్లో ఇంతకూ అల్లుడికి పండక్కి బహుమతి ఏం కొన్నారు ?
కుండెడు పాలల్లో విషపు చుక్కలా ఎంత సంతోషాన్నైనా బార్య ఒక్క విషపు మాటతో విరిచెయ్యగలదు
మోహన్రావుగారికి ఉత్సాహం చచ్చిపోయింది
ఎంత అసహ్యమైన మనిషీ " అనుకున్నారు స్వగతంగా పదే పదే
"ఏం తెచ్చారు అంటే మాట్లాడరేం ? ఆ పాకెట్ ఏమిటీ ?
మోహన్రావుగారు మౌనంగా పాకెట్ అందించారు
విప్పి చూసిన జానకమ్మ మొహం సంతోషంతో చాటంత అయ్యింది
'టూ ఇన్ వన్ టేప్ రికార్డరు " ఫారిన్‌సెట్
ఖరీదు చాలా ఎక్కువే కానీ కూతురి సంతోషం ఆమెకు అంతకన్నా ఎక్కువ
చాలా బావుంది ' అంది మెచ్చుకుంటూ
ఊఁ " అనేశారు క్లుప్తంగా మోహన్రావుగారు
సాకేత ఇచ్చిన కాఫీ త్రాగి స్నానం చేసే లోగా స్వాతీ – ఆనందూ వచ్చేశారు గలగల లాడుతూ

(ఇంకా ఉంది)

వ్యక్తిగతం



బ్రిటీష్ పార్లమెంటు సభ్యుడు లార్డ్ షిన్‌వెల్ అక్టోబరు 25న తమ నూరవ జన్మదినం సందర్భంగా తీయించుకున్న ఫోటో ఇది. ఈయన 1903లో లేబర్ పార్టీ రాజకీయాలలో ప్రవేశించారు. ఈనాటికీ ఆయన రాజ ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూనే ఉన్నారు. 1946-47లో తీవ్రమైన బొగ్గు కొరత ఏర్పడినప్పుడు (ఆయన ఇంధనశాఖ మంత్రిగా ఉన్నప్పుడు) ఒక వ్యాఖ్యాత ఆయన్ని గురించి రాస్తూ షిన్‌వెల్‌ని ద్వేషించడం అసంభవం అన్నాడు. ఆ తర్వాత నాలుగేళ్లకి ఆయన తెర వెనుక ఉండి రక్షణ శాఖ నిర్వహించినప్పుడు చర్చిల్ కామన్స్ సభలో మాట్లాడుతూ ఆయన అచంచలమైన దేశభక్తిని కొనియాడారు. మొన్నీ మధ్య షిన్‌వెల్ కామన్స్ సభలో లేబర్ పార్టీ నాయకుడు నీల్‌కిన్నోల్‌తో పార్టీని సరైన మార్గంలో నడపటానికి క్రమశిక్షణ ముఖ్యం, అంటే ఐకమత్యం కావాలన్నారు. విధానాలని గురించి పట్టించుకోరాదని, ఐక్యతే అతి ముఖ్యమైన విషయమని ఆయన చెప్పారు.



కాంతి బానుషా(26) బొంబాయినించి ఢిల్లీ వరకు తన ప్రిమియర్ పద్మిని కారుని చేతులు ఉపయోగించకుండా కాళ్లతో నడిపి గిన్నిస్ బుక్‌లో పేర్కొనదగినంత సాహసం చేశారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఆయన కనీసం తన చేతి వేలిని కూడా స్టీరింగ్‌కి తగలనివ్వలేదట. గేర్లు మార్చటం, స్టీరింగ్‌ని తిప్పడం వంటి వాటికి కూడా కాళ్లనే ఉపయోగించారు. రహదారులగుండా 60-70 కిలోమీటర్ల వేగంతో, దారి సుగమంగా ఉన్నప్పుడు 80-90 కి.మీ వేగంతో కారు నడిపారు. చేతులు లేని వారికి ఉపయోగకరంగా ఉంటుందని తామీ పద్ధతిని అభ్యాసం చేసినట్లు ఆయన అన్నారు.

వారఫలం

23-11-1984 శుక్రవారం మొదలు 29-11-1984 గురువారం వరకు

★ **మేషం :** ఒకటి రెండు గ్రహాల మార్పుల వలన మీ వృత్తి ఉద్యోగాలందు కొంత అనుకూల మార్పు కనిపిస్తుంది. నూతన వ్యాపారమందలి అడ్డంకుల తొలగ్రతో సికోవాలి. ఆదాయం అందుకొనుటకు శ్రమించాలి. స్త్రీలకు ఉద్యోగ యత్నాలు ఫలదాయకాలు కావటం, పత్రికా ప్రటనానుకూల్యత సంభవం.

★ **వృషభం :** ధనాదాయానికి బాగా శ్రమిస్తారు. దొరికిన అవకాశాన్ని బాగా వినియోగించుకొంటారు. మేదస్సు బాగా పని చేస్తుంది. చిన్నవో పెద్దవో ప్రయాణాలు కూడా చేయవలసి ఉంటుంది. నూతన విషయాలు గ్రహించి, వానిని సద్వినియోగం చేసికొంటారు. ధనవంతుల సహాయమందుకొంటారు. స్త్రీలకు రచనా విధానాన ఆదాయమున్నది.

★ **మిధునం :** ఒకదాని వెంట ఒకటిగా చికాకులు ఎదురు కానున్నవి. వారం ప్రశాంతంగా జరిగిపోయే మార్గం లేదు. ఉపకారులే అపకారులుగా మారటం గమనింపగలరు. ఇతరుల చేత చిక్కిన ద్రవ్యం కొంచెం కొంచంగా అందుతుంది. స్త్రీలకు నూతన 'ఉద్యోగ యత్నాలు సఫలం. ఆదాయం కూడా కద్దు.

★ **కర్కాటకం :** వస్తు వాహనాలు కొనుగోలు చేయు ప్రయత్నాలందు నిమగ్నులు కాగలరు. బంధువులకో మిత్రులకో సహాయం చేయవలసిన కారణాలుంటాయి. కోరి తగాదాలు మాత్రం తెచ్చుకోకండి. అనానుకూల గ్రహస్థితి కద్దు. స్త్రీలకు దూర ప్రాంతాలకు పయనించుటమో దూరబంధువులను కలిసికోవటమో జరుగుతుంది.

★ **సింహం :** వ్యవహార రీత్యా మీకు అనుకూలవారం. వ్యాపార రీత్యా కలిసి రాగల సమయం. విద్యాభివృద్ధియందు అనుకూల కాలం. ఎన్నడో సహాయం చేసినవారు సాయపడుటయు గమనింపగలరు. స్త్రీలకు లాభం ఆనందం, ఉద్యోగాభివృద్ధి, ఉత్సాహంగల వారం.

★ **కన్య :** ఇటీవల ఒకానొక గృహ విషయంగానో సంబంధ రీత్యాగాని యిబ్బంది కలిగింది గదా! ఆ వ్యవహారం సుముఖంగా ఈ వారం నెరవేరటం గమనించగలరు. సాహితీ రంగాన, చలన చిత్ర రంగాన, దూరదర్శని ఆకాశవాణిలాంటి లాభదాయక సంస్థలందు కొందరకు సదవకాశం లభ్యం కాగలదు. స్త్రీలకు రచనా వ్యాసంగం సత్ఫలదాయకం కానున్నది.

★ **తుల :** అంతా మన పరాక్రమమే. మన మాటకు ఎదురు లేదుగదా! అని అనుకోరాదు. ప్రత్యర్థులతో అనవసరంగా పేచీలకు దిగరాదు. అవసరాలకు డబ్బు చిక్కటం కొంతలో మేలని గ్రహించాలి. స్త్రీలకు అధికారమందభివృద్ధి ఆదాయమందు వృద్ధిగల వారం.

★ **వృశ్చికం :** నూతనాంశాలు గ్రహిస్తారు. మిత్రుల మూలంగా మేలు సంభవం కావటం, తద్వారా అభివృద్ధి కనిపించటం గమనిస్తారు. వస్తు వస్త్ర సేకరణకు సదవకాశం ఏర్పడుతుంది. అప్పులు తీరే మార్గమున్నది. గ్రహించండి. శ్రమించండి. స్త్రీలకు ఉద్యోగమందో కళా రంగమందో ప్రగతి కనిపిస్తుంది.

★ **ధనుస్సు :** ఉద్యోగ వృత్తులందు ఆశించిన అభివృద్ధి నందుకోగలుగుతారు. గురు గ్రహానుకూల్యతగలవారం. 'శని' కూడ అనుకూలుడనే గ్రహించి, నల్లని వస్తు విక్రయమందు ముందు చూపుతో ప్రవర్తించండి. స్త్రీలకు ఆదాయం ఉద్యోగమందభివృద్ధి, స్థల మార్పు చెప్పదగిన ముఖ్యాంశాలు.

★ **మకరం :** ఏ లోపం లేదు. ధనానికి అసలే లోపం లేదు. వ్యాపారంలో సర్వానుకూలతకు అవకాశమున్నది. క్రయవిక్రయములందు అభివృద్ధి కనిపిస్తుంది. కళాత్మకంగా చాలమందికి ప్రగతి కనిపిస్తుంది. స్త్రీలకు ఆట పాటలందు, రాజకీయాలందు ప్రగతి చెప్పదగిన అంశాలు.

★ **కుంభం :** ఆదాయమున్నది. అప్పులు తీర్చికోగలుగుతారు. అవసరాలు తీరుతాయి. అయినవారి సంబంధాలకై ప్రాకులాడుతారు. ఆత్మీయులు దాపునకు రాగలరు. స్త్రీలకు అధిక వ్యయం, అవసరాలకు ధనమందకపోవటం గమనించనున్నారు.

★ **మీనం :** వైజ్ఞానిక రంగాన కొందరకు వ్యాపార రంగాన కొందరకు సాహిత్య పరంగా కొందరకు, గాన కళా ప్రావీణ్యత యందు కొందరకు, 'లాటరీ' వ్యవహారంలో అనుకూలత కొందరకు, ఉద్యోగ రీత్యా పెంపు కూడ చెప్పదగిన అంశాలు. స్త్రీలకు ఆశించి శ్రమించిన వ్యవహారాలందు అనుకూలం, అప్రయత్నదన లబ్ధి చేకూరుట నిశ్చయం.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

మౌనరాగం



మంతెన సూర్య నారాయణ రాజు

"హలో! రాంగ్ నెంబర్ ప్లీజ్ అంటూ ఫోన్ పెట్టేశాడు రాధాకృష్ణ అతని భార్య కిరణ్మయి భర్త దగ్గర కొస్తూ 'ఎవరండీ! మళ్ళీ భారతేనా ఫోన్ చేసింది" అంది

'ఆ ! భారతికి వేరే పనేం లేదనుకున్నావా నీలాగ" అన్నాడు చిరాగ్గా రాధాకృష్ణ

"గుమ్మడికాయల దొంగంటే భుజం తడుముకున్నట్టు ఆమె పేరెత్తితే అంత చిరాకెందుకో" అంది ఆమె మాట పూర్తి కావడం చెంప చెళ్ళుమనడం ఏక కాలంలో జరిగిపోయాయి

కిరణ్మయి కళ్ళంట నీరు గ్రుక్కుకుంటూ లోనికెళ్ళిపోతూ గడప దాటి వెనక్కి తిరిగి " మీ కిష్టం

లేనప్పుడు నన్నెందుకు కట్టుకున్నారు దాన్నే పెళ్ళి చేసుకుని ఊరేగలేకపోయారా కట్నం కోసం ఒకరు, ప్రేమ కోసం మరొకరు కాబోలు అంటూ చక్కా పోయింది

రాధాకృష్ణ కుర్చీలో కూర్చుని నొసటిని భారంగా రుద్దుకుంటూ సిగరెట్ వెలిగించాడు అసలు భారతి ఈ రోజు ఫోన్ చెయ్యనే లేదు తన భార్యకు భారతి తన మరుపురాని ప్రియురాలని తెలుసు అసలు ఆ విషయం తెలియడానికి తన చెల్లెలు నళిని కారకురాలు అప్పటిదాకా సాపీగా సాగిపోయే రాధాకృష్ణ కిరణ్మయిల సంసారం అతని పాత కధ వెలికి రావడంతో సంసారంలో చిచ్చు రేగింది

ఆ నాటినుంచీ ఇద్దరూ ఎడమొగం పెడ మొగం వేసుకు తిరుగుతున్నారు కిరణ్మయి తల్లీ తండ్రులు లేని పిల్ల ఆమె తాతగారింటిలోనే పెరిగింది బి ఎ పూర్తి చేసింది పెద్దాళ్ళు కుదిర్చిన పెళ్ళే చేసుకుంది పెళ్ళయిన కొన్నాళ్ళకు గాని భారతి అనే తన క్లాస్‌మేట్‌ను భర్త లోగడ గాఢంగా ప్రేమించాడని నళిని ద్వారా తెలుసుకుంది

కిరణ్మయికి అత్తింటి బంధువులను మర్యాద చేయడం తెలీదు ఫ్రీ బర్డ్‌గా బామ్మ చేతిలో పెరిగింది మాటల్లో మార్దవం లేదు పై పెచ్చు పెడసరంగామాట్లాడుతుంది రాధాకృష్ణ చెల్లెలు నళినికి కిరణ్మయి పద్ధతులేమీ నచ్చవు ప్రతీ చిన్న విషయానికీ భారతే మా వదినైతే అన్నయ్య ఎంత అదృష్టవంతుడయుండేవాడోనని అంటూండేది దానితో కిరణ్మయి భర్త మీద ద్వేషం పెంచుకుని సంసారం దుఃఖ సాగరం చేసుకో సాగింది

రాధాకృష్ణ భోజనం చేసి ఆఫీసు కెళ్ళిపోయాడు పోన్ రింగయితే ఎత్తింది కిరణ్మయి హల్లో! భారతి గారేనా అనేసింది అప్రయత్నంగా అవలి గొంతు సంతోషంగా అరె! నా గొంతెలా గుర్తు పట్టారు" అంది భారతి

ఏం తల్లీ! నీ పుణ్యమా అంటూ మా సంసారం యిప్పటికే సగం నాశన మయ్యింది ఇంకేం మిగిలిందని మళ్ళీ ఫోన్ చెసావు అంది కిరణ్మయి అవలి గొంతు ఏడుస్తున్నట్టు వినిపించి "ఏమిటి ఏడుస్తున్నట్టున్నారు సారీ! అయినా నే నన్నదాన్లో తప్పేముంది చెప్పండి మీమీద మనస్సుంటే ఆయన మిమ్మల్నే చేసుకొని ఉండాల్సింది మధ్యలో నా గొంతు కొయ్యడ మెందుకు అంది కిరణ్మయి

ఏమండీ! విషయం తెలీకుండా ఎందుకు మిమ్మల్ని మీరు కించపరుచుకుంటూ ఎదుటి వాళ్ళ హృదయం గాయ పరుస్తారు అసలు రాధాకృష్ణగారి గురించి మీకేమీ తెలిసినట్టు లేదు" అంది భారతి

షటప్! ఆయన గురించి నీ నోటి ద్వారా వినాల్సిన అవుసరం నాకు లేదు మీ యిద్దరిదీ ప్రేమ కథనో, అది చాలా పవిత్రమైందనో లేక ఆయన దేవుడనో నువ్వు చెప్పొచ్చు అది విని నమ్మేటంత మూర్ఖురాల్ని కాను రాధాకృష్ణతో కాపురం చేసే నాకన్నా నీకే

గార్ధభం :

ప్రేమించడం వీడివంతుట
పెండ్లి నిర్ణయం అమ్మ నాన్నలదట.
మీసం వుంటే మాత్రం ఏమిటి లాభం
స్వంత నిర్ణయం ఇసుమంతైనా లేని
గార్ధభం!

ఎన్. ఏ. ఆర్. సత్యనారాయణమూర్తి

ఎక్కువ తెలుసు నన్న మాట అంటూ ఫోన్ పెట్టేసింది

ఆఫీసు నుండి తిరిగి వస్తూనే రాధాకృష్ణ కిరణ్మయితో 'త్వరగా తెములు భారతి తన యింటికి మనల్ని టీకి రమ్మని పిలిచింది అన్నాడు

నేను రాను' అంది ఏమాత్రం తడుముకోకుండా

ఎందుకు రావు ఆమె నీ లాంటి మూర్ఖురాలు కాదులే! ఫోన్లో అన్ని మాటలన్నా విని తేలిగ్గా నవ్వేసే వ్యక్తి అన్నాడు రాధాకృష్ణ

ఓహో! అలాగయితే నామీద రిపోర్టు చేసిందన్న మాట తమరికి' అంది

నోరు మూసుకుని వెంటనే బయల్దేరు రానని గింజుకున్నా వదిలేది లేదు మీ తాతయ్య బామ్మ యిద్దరూ అక్కడికొచ్చారు అన్నాడు

తాతయ్య బామ్మ అనేటప్పటికి ఆమెకు ప్రాణం లేచి వచ్చినట్లై త్వరగా డ్రసు చేంజ్ చేసుకుని భర్తతో బాటు వెళ్ళడానికి రడీ అయ్యింది మోటర్ సైకిల్ స్టార్టు చేసాడు రాధాకృష్ణ బుద్ధిగా తనూ ఎక్కి బేక్‌న కూర్చుంది రాధాకృష్ణ నడుం గట్టిగా పట్టుకో బ్రేక్ వేస్తే పడతావు" అన్నాడు

మరేం ఫరవాలేదు మీరు పోనీయండి అంది

మోటర్ సైకిల్ ఆగిన శబ్దం విని భారతి వీధిలో కొచ్చి భార్యా భర్త లిద్దర్నీ సాదరంగా లోని కాహ్వానించింది లోపల తన తాతగారు, బామ్మ కూర్చుని వున్నారు వాళ్ళని చూడగానే కిరణ్మయికి కంట నీరు పెల్లుబికి వచ్చేసింది వెంటనే తమాయించుకుని దానిని పైకి రానీయకుండా చీర కొంగుతో ఒత్తుకుంది బామ్మ ప్రక్కగా కూర్చుంది ఎంత సేపైనా తాతగారు బామ్మా తనను పలకరించక పోవడంతో తాను భూమి లోనికి కృంగి పోతున్నట్టు అనిపించింది

భారతి టిఫిన్, టీ అందరికీ యిచ్చింది అందరూ వాటిని తీసుకున్నారు కొంత సేపు అందరిమధ్యా నిశ్శబ్దం రాజ్యమేలింది భారతి అన్నగారు డాక్టర్ రఘులోనికొస్తూ అందర్నీ విష్ చేసాడు భారతి అన్నగారికి టీ యిచ్చింది కిరణ్మయి అందరి ముందూ తనకేదో అవమానం జరుగుతున్నట్టు ఊహించింది లేచి వెళ్ళిపోవాలనుకుంది కాని అది సభ్యత కాదనుకుని భర్త వైపు చూసింది తన బాధ అతడైనా కనీసం అర్థం చేసుకుంటాడేమోనని రాదాకృష్ణ బారతి వైపే చూస్తూ వుండిపోయాడు


రఘు చెల్లెలు భారతిని సంభోధిస్తూ అమ్మా! రాధాకృష్ణ నిన్నూ, నీ రోగాన్ని చూడలేక లోలోన ఎంత కుమిలిపోతున్నాడో తెలుసా! అతను ఆఫీసు నుండి ఆస్పత్రికి ఫోన్ చెయ్యని రోజు లేదనుకో నువ్వు అన్నీ తెలిసినదానివి ఫిలాసఫీ పోస్టు గ్రాడ్యుయేట్‌వీ నీకు నేను ఏం చెప్పడానికీ సరిపోను జీవిత మనేది ఒక గేమ్ అంతే!' అంటుండగానే అతని గొంతు బొంగరుపోయింది భారతి కళ్ళంట నీరు సెలయేరుల్లా ప్రవహించ సాగింది కిరణ్మయికి అక్కడి పరిస్థితి అంతా అగమ్య గోచరంగా వుంది డాక్టర్ రఘు ఆమెకు ఇంజక్షన్ చేసి బోజనానికి పెందరాళే వచ్చేస్తానని చెప్పి వెళ్ళిపోయాడు రాధాకృష్ణ అతనిని సాగనంపి తిరిగొస్తూ భార్యతో "ఇంటి కెళ్ళిపోదామా అన్నాడు కిరణ్మయి

మరి మా తాతయ్య బామ్మా" అంది

'మేము రాము తల్లీ! మనవరాలు ఎంతో తెలివైందనుకునే వాళ్ళం నిన్నటిదాకా నువ్వు వడఘాళుపులా రోగ గ్రస్తురాలైన భారతిమీదా నీ భర్త మీదా లేని పోని అపోహలు పెంచుకుని జీవితాన్ని నరకప్రాయం చేసుకున్నావు భారతి నిజంగా నీ పాలిట దేవతే అన్నారు కిరణ్మయి ఆ మాటతో ఖంగు తింది వీళ్ళందరికీ పిచ్చి పట్టిందా! భారతిని ఎందుకు పొగడుతున్నారు ఆమెలో ఉన్న ప్రత్యేకత ఏమిటి? అందరూ ఆమె తరఫున వకాల్తా తీసుకున్నారా! అనే ప్రశ్నలు తనని వేధించగా లేచి నిలబడింది

బామ్మా తాతయ్య తనతో ఒకమాట కూడా మళ్ళీ మాట్లాడకుండా రాధాకృష్ణతో చెప్పి రిక్షా ఎక్కి వెళ్ళిపోయారు ఆమెకు తల కొట్టేసినట్లయింది వెళ్ళబోయే తనకు భారతి నొసట కుంకుమ దిద్దుతూ 'చెల్లీ! నీ సంసారంలో నేను చిచ్చు రగిలించాననుకుంటున్నావు కదూ! రాధాకృష్ణా నేనూ ప్రేమికులం మాత్రమే! పురాణాల్లో నువ్వు రాధాకృష్ణుల కథ వినే వుంటావు అందులో రాధకీ కృష్ణుడికీ పెళ్ళయినట్టు ఎక్కడన్నా విన్నావా? మా అనుబంధమూ అంతే" అంది

ఇంటికి రాగానే భర్తను "ఆమెకు వచ్చిన రోగమేమిటని" అడిగింది రాధాకృష్ణ అశ్రుపూరిత నయనాలతో "కేన్సర్ అన్నాడు ఆ తర్వాత గాని భారతి మంచితనం తన కోసం రాధాకృష్ణని సంసార విషయమ్మై మందలించడం లాంటి విషయాలు బయట పడలేదు తన తప్పు తాను తెలుసుకునేటప్పటికే భారతి ఈ అనంత వాయుల్లో తన ప్రాణ వాయువును లీనం చేసింది అప్పటికి కిరణ్మయికి జ్ఞానోదయ మయ్యింది తనకు వివాహ యోగ్యత లేదని రాధాకృష్ణకు చెప్పి కిరణ్మయితో పెళ్ళి జరిపించిందీ ఆమేనని తెలిసి కుమిలి పోయింది □



పుట్టబోయే బిడ్డ ఆడా? మగా?

పుట్టబోయే పిల్లల లింగాన్ని ఎన్నుకోవటం అంటే ఆడపిల్ల కావాలంటేగాని, మగపిల్లలు కావాలంటేగాని ముందుగా కొన్ని చర్యలు తీసు-కోవటం అనేది అనాదిగా మానవునికి అసాధ్యంగానే ఉంటూ వస్తున్నది ఈ విషయాలు మన చేతిలో లేవని అంతా భగవదేచ్ఛ అని మనం ఇప్పటికి కూడా అనుకొంటూనే ఉన్నాము ఎవరైనా ఈ విషయాలను పెద్దల దగ్గర ప్రస్తావిస్తే ఆలూ లేదు చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం అనే సామెతను వారు గుర్తు చేయటం జరుగుతుంది

ఈ విషయం సృష్టి రహస్యంగా ఉంటూ వస్తున్నా దీనిని ఛేధించటానికి ఎన్నో శతాబ్దాలుగా శాస్త్ర-జ్ఞులు కృషి చేస్తున్నారు

ఈ కృషి ఇదివరకు కొన్ని మూఢ చర్యలతో ప్రారంభమయింది

వైద్య శాస్త్రానికి తండ్రి అని పిలువబడే హిపోక్రేట్స్ ఒకవ్యక్తి తన కుడి వృషణం (టెస్టిస్) చుట్టూ చిన్ని దారం కట్టుకుంటే మగ పిల్లలు పుడతారని, ఎడమవైపు వృషణానికి కడితే ఆడపిల్ల పుడుతుం-దనీ అనేవారట

సంభోగానికి ముందుగా సింహం రక్తాన్ని తాగడం, నిండు వెన్నెలలో లైంగిక చర్య జరపడం అనేవి మగ పిల్లలు కావాలనుకునేవారు చేస్తూ వచ్చారు

1960 సం ప్రాంతాలలో న్యూయార్కు నగరంలో కొలంబియా ప్రెస్ బిటేరియన్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ లాన్‌డ్రం షెటిల్స్ కనబోయే పిల్లల లింగాన్ని ముందుగానే ఎన్నుకోవచ్చుని తెలియజేసి ఒక సంచలనాన్ని కలుగజేశాడు

పురుష వీర్యం, స్త్రీ బీజంతో కలిసే సమయాన్ని బట్టి లింగ నిర్ణయం జరుగుతుందనీ, స్త్రీల యోని గొట్టంలో ఉన్న ద్రవం ఆమ్లమా, క్షారమా అనేది కూడా ఈ విషయానికి తోడ్పడుతుందని అతను తెలియజేయటం జరిగింది

లైంగిక చర్యకు ముందుగా యోని గొట్టాన్ని వంటకు వాడే సోడా నీళ్ళతో కడిగితే మగపిల్లలు పుడతారని ఆయన తెలియజేశారు కాని ఆయన సిద్ధాంతాలు సరిగావని చాలా మంది త్రోసిపుచ్చుటం జరిగింది

మళ్ళీ కొత్తగా కాలిఫోర్నియాకి చెందిన రొనాల్డ్ ఎరిక్‌సన్ అనే ఆయన కనబోయే పిల్లల లింగ నిర్ణయానికి ఒక పద్ధతిని సూచించారు ఈ పద్ధతి అమెరికాలో క్రొత్త సంచలనం కలిగిస్తున్నది కాని ఈ పద్ధతి కూడా షెటిల్స్ పద్ధతి లాగానే త్రోసి-పుచ్చబడే వీలుంటుందని, ఇంకా చాలా ఆధారాలు కావాలని చాలా విమర్శలు వస్తున్నాయి

ఎరిక్‌సన్ సిద్ధాంతము:

మగ శిశువులను ఉత్పత్తి చేయటానికి 'వై' క్రోమోసోమ్ అవసరం అని అందరికీ తెలిసిందే! ఈ 'వై' క్రోమోసోమ్‌ను కలగి ఉన్న వీర్యకణం 'ఎక్స్' క్రోమోసోమ్‌ని కలిగి ఉన్న వీర్యకణం కన్నా ఎక్కువ వేగంతో ప్రయాణం చేస్తుందనేది ఈ సిద్ధాంతానికి మూలం

మగపిల్లలు కావాలనుకొన్నప్పుడు మగవారి వీర్యాన్ని ఆల్బుమిన్‌తో నింపబడిన ఒక గాజు గొట్టం పై భాగంలో ఉంచటం జరుగుతుంది ఒక గంట తర్వాత 'వై' క్రోమోసోమ్‌లను కలిగి ఉన్న వీర్య-కణాలు వేగంగా ఈది గొట్టానికి అడుగు భాగానికి చేరుకుంటాయి వీటిని మళ్ళీ మళ్ళీ ఇంకా చిక్కని ఆల్బుమిన్ ద్రవంలో ఈదేటట్లు చేయటం ద్వారా నిశ్చయంగా 'వై' క్రోమోసోమ్‌లను గల వీర్య కణాలను వేరు చేయటం జరుగుతుంది మగ పిల్లలను కావాలనుకునే స్త్రీల గర్భాశయంలోకి ఇలా వేరు చేయబడిన వై' క్రోమోసోమ్‌లను కృత్రిమ పద్ధతిలో పంపించటం జరుగుతుంది

ఎరికిసన్ కథనం ప్రకారం ఈ పద్ధతిని అమలు చేసిన 146 మంది స్త్రీలలో 112 మంది మగ పిల్లలను కన్నారు అంటే ఈ పద్ధతి 77 శాతం వారిలో విజయవంతం అయిందిట

అలాగే ఆడ పిల్లలు కావాలనుకొనే వారికి కూడా ఒక పద్ధతిని వారు ప్రవేశపెట్టారు సెఫాడెక్స్ అనే మందుతో నింపబడిన గాజు గొట్టాల పై భాగంలో వీర్యకణాలను ఉంచినప్పుడు 'ఎక్స్' క్రోమోసోమ్‌లు గల కణాలు బరువు ఎక్కువ అవటంచేత 'వై' క్రోమోసోమ్‌లు ఉన్న వీర్య కణాల కన్నా త్వరగా క్రిందికి దిగటం జరుగుతుంది ఈ పద్ధతిని 11 మంది స్త్రీలలో అమలు జరుపగా ఏడుగురిలో ఆడ పిల్లలు ఒకరికి ఒక ఆడపిల్ల ఉన్న కవలలు జన్మిం-చారట కానీ ఈ విధానం పెద్ద పెట్టున అమలులోకి తీసుకు వచ్చేముందు చాలామంది మీద ప్రయోగాలు చేయవలసి ఉంటుంది


గమెట్రిక్స్ అనే ఈ సంస్థ తన పేటెంట్ చేయబడిన పద్ధతిని 24 క్లినిక్‌లకు వాడటానికి లైసెన్స్ ఇవ్వటం జరిగింది ఈ క్లినిక్‌లు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నాయి ఇవి గమెట్రిక్స్ సంస్థకి లైసెన్స్‌కి గాను 15 వేల డాలర్లదాకా చెల్లిస్తాయి అలాగే వీర్య కణాలను వేరు చేసే మందులను కూడా వీరు ఈ క్లినిక్‌లకి అమ్ముతారు

ఈ పద్ధతికి ఒక్కసారికి 225 నుంచి 350 డాలర్లు ఖర్చవుతుంది ఒక స్త్రీ గర్భం ధరించాలంటే మూడు లేక నాలుగు సార్లు ప్రయత్నించవలసి ఉంటుంది

ఈ క్లినిక్‌లకి వచ్చేవారి సమస్యలు వేరుగా ఉంటూ ఉంటాయి చాలామందికి ఆడ పిల్లలే గాని మగ పిల్లలు ఉండరు అలాగే పుట్టిన వారందరూ మగ పిల్లలే అయి ఉంటారు

కొన్ని రోగాలు వంశపారంపర్యంగా ఆడవారికి

(54వ పేజీ చూడండి)





శరీర సౌష్ఠవం వికసిస్తుంది-అన్నీ సమకూర్చుకున్నట్లు.

ఒయాసిస్ సోప్.
ఇది మీ జీవితంలో విశ్వాసాన్ని నింపుతుంది. పాల తెలుపు, స్వచ్ఛమైన ఆకుపచ్చ, లైట్ పింక్ రంగుల్లో



భారతదేశపు
ఒకే ఒక ప్రసిద్ధి
చెందిన సోప్
పాల తెలుపు
రంగులో.

ఒయాసిస్*
టాయ్‌లెట్ సబ్బు.

ప్రతి క్షణంలో జీవితాన్ని అనుభవిస్తున్నట్లు,
మీలో విశ్వాసాన్ని రేకెత్తిస్తుంది.

ఓస్వాల్ అగ్రో మిల్స్ లిమిటెడ్,
న్యూ ఢిల్లీ వారి నాణ్యమైన ఉత్పాదన.

ULKA-D-OAM-955 TEL

సీరియల్

దేవీప్రియ

కంచుమర్తి వెంకటేశ్వర రావు

23

పందెం ప్రకారం సుస్మిత పిక్నిక్‌కు తీసుకు వెళ్ళాలి

శివుడూ రేపు నేను వెళ్ళిపోతాను కాబట్టి మీరంతా నాతో రావాలి అంది సుస్మిత

శివప్రసాదు ముందే టిక్కెట్లు రిజర్వేషన్ చేయించాడు

శివప్రసాద్ శిల్ప సరేనన్నారు

దేవీప్రియ మాట్లాడలేదు

ఏమిటి మీరు ఆలోచిస్తున్నారు మీరు పందెం నిలబెట్టుకుని పార్టీ ఇచ్చారు నేను నా పందెం నిలబెట్టుకోకపోతే మా శివుడు శిల్ప ఊరుకోరు మీరు తప్పకుండా రావలసిందే అంది సుస్మిత దేవీప్రియతో

చూడండి దేవీప్రియగారూ మీరు రాకపోతే మా అక్క వెళ్ళదు అక్క వెళ్ళకపోతే మా బావ నన్ను తంతాడు ఇన్ని రోజు లుంచుకుని భద్రంగా తీసుకు రావాలని లేదా అని ప్లీజ్ మీరు వచ్చి తీరాలి

శివప్రసాద్ ప్రాధేయపడ్డాడు

అందరి బలవంతం వలన వస్తానని చెప్పక తప్పలేదు

దేవీప్రియ ఇంటికి వచ్చింది

బలరాం పార్వతమ్మ దేవీప్రియ కోసం భోజనం చెయ్యకుండా ఎదురు చూస్తున్నారు అందరూ కలిసి భోజనం చెయ్యడం అలవాటు.

భోజనం దగ్గర కూర్చుని మెతుకులను కెలుకుతుంది.

"ఏంటమ్మా దేవీప్రియా.... ఆలోచిస్తున్నావు." అంది పార్వతమ్మ.

"అమ్మా, రేపు మా స్నేహితులతో కలిసి పిక్నిక్ వెళదామనుకుంటున్నాను. మీరు వెళ్ళమంటే వెళతాను" అంది దేవీప్రియ నెమ్మదిగా.

ఆమాత్రం దానికి అంతగా ఆలోచించాలా నీవు నవ్వుతూ తిరుగుతుంటే మాకు అంతకన్నా కావలసిందేముంది నీ మాటకు ఎప్పుడైనా కాదన్నామా అన్నాడు బలరాం

భోజనాలయింతర్వాత దేవీప్రియ గదిలోకి వచ్చింది బయట నుండి అమ్మా నాన్న మాటలు వినిపిస్తున్నాయి

ఏమండీ రెండ్రోజులనుండి అవంతి కలలోకి వస్తుంది పిచ్చి తల్లి ఇప్పుడు ఎక్కడుందో మన కంటికి మళ్ళీ కనిపిస్తుందా

తల్లి ఏడుపు సన్నగా వినబడింది

పార్వతి రత్నాల్లాంటి అమ్మాయి లున్నందుకు మురిసిపోయాం కానీ వారికి ఏ ముద్దు ముచ్చట తీర్చలేక పోయాం అవంతి మనకు అన్యాయం చేసి వెళ్ళి పోయిందని బాధ పడ్డాం కానీ మనమే దానికి అన్యాయం చేసాం ఆరోజు అవంతి మాటలకు మనం ఒప్పుకుంటే పిల్లా పాపలతో మన కళ్ళ ముందే ఉండేది నా వలనే దూరమైంది ఈ పాపం అంతా నాదే

ఉన్న ఒక్కగా నొక్క కూతురు పెళ్ళి వైభవంగా చెయ్యాలనుకున్న ఆశ కూడా దూరంగా ఉంది ఎప్పటికైనా రాజాలాంటి సంబంధం తీసుకొస్తాను వచ్చే సంవత్సరంతో రిటైరవుతాను వచ్చిన డబ్బు చాలకపోతే ఈ ఇల్లు అమ్మి అయినా పెళ్ళి చేస్తాను

బలరాం భార్యను ఓదార్చబోయి తనే బేలగా అయిపోయాడు

దేవీప్రియ ఏడుపు ఆగలేదు

అక్క కోసం ఎంత బాధ పడుతున్నారు?

వీళ్ళను ఎలా ఓదార్చాలి?

భగవాన్ అక్కను మా ఇంటికి రప్పించు '

అనుకుంది బాధగా

> **జరిగిన కథ-7 :** శిరీష తన అక్క కూతురా! కాదా! అనేది తెలుసుకొనే వరకు తన ఆలోచనలు మరో వైపుకు మళ్ళించకూడదని నిర్ణయించుకొంటుంది దేవీప్రియ. దేవీప్రియకు తనపై కోపం లేదని తెలుసుకొన్న శివప్రసాద్ మనస్సు పొంగిపోతుంది.

24

కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రద్దీగ ఉంది రిజర్వేషను నెంబర్లు చూసుకుని కంపార్టుమెంటులో కూర్చున్నారు

శివప్రసాద్, శిల్ప, సుస్మిత కబుర్లలోకి దిగారు

శిరీష దేవీప్రియ దగ్గర కూర్చుని కబుర్లు చెబుతుంది

అర్ధరాత్రి ప్రయాణమేమో, చాలామంది నిద్రలో ఉన్నారు సుస్మిత పిల్లలు, శిరీష బండి ఎక్కిన గంటకే నిద్రపోయారు

దేవీప్రియకంతా అయోమయంగా ఉంది

తను ఇలావీళ్ళతో వెళ్ళడం సమంజసమేనా

స్నేహితురాలిగా ఎలిస్తే వెళుతున్నాను

ఏ పని చేసినా ఆలోచనలు ఎక్కువ దేవీప్రియకి సమయానికి ఏమవుతుందోనని భయం

నిద్ర రావడం లేదు

అటూ ఇటూ చూసింది

కొంత దూరంలో కిటికి దగ్గర కూర్చున్న ఒక జంట మీద దేవీప్రియ దృష్టి పడింది

అతను ఆమె

చూడ్డానికి నూతన వధూ వరులుగా కనిపిస్తున్నారు

అతని భుజానికి తలానిచ్చి కూర్చుంది ఆమె

అతను జోక్ వేస్తున్నాడు

ఆమె నవ్వుతోంది

అతను ఒకసారి ఫ్లూట్ వాయిస్తున్నాడు

మరొకసారి పాటలు పాడుతున్నాడు

ఆమె పరవశించి పోతుంది

తాదాత్మ్యం చెందుతుంది

ఆమె కళ్ళలో వేయి దీపాల కాంతులు

పెదవులపై చిరహాస చంద్రికలు

ఏవేవో చెబుతున్నాడు అతను

ఆమె వింటుంది.

నవ్వుతుంది.

"జీవితంలో నిన్ను ఎప్పుడూ నవ్విస్తుంటాను."

అన్నట్లుగా అతను ఆమెను ఆనంద తీరాలకు తీసుకు వెళుతున్నాడు.

వాళ్ళ లోకమే వేరు.

అందరూ చూస్తున్నారని సంకోచం లేదు.

చెవిలో ఏవేవో గుసగుస లాడుతున్నాడతను.

ముసి ముసిగా ముద్దు ముద్దుగా ముద్ద మందారంలా నవ్వుతూ ఉండుండి ఆమె అతని తల

మీద మొట్టికాయలు వేస్తుంది. చిరు చెంప దెబ్బలు వేస్తుంది

ఆమె చిలిపి పనులకు, చిరు దెబ్బలకు, మూతి విరుపులకు, అందమైన బుల్లి బుల్లి అలకలకు అతను నవ్వుతున్నాడు   ఇంకా కవ్విస్తున్నాడు

"ఏమిటలా వింతగా చూస్తున్నారు

శివప్రసాద్ మాటతో ఉలిక్కిపడి దృష్టి మరల్చింది దేదీప్య

'కొత్త దంపతులు హనీమూన్‌కు వెళుతున్నట్లుంది ఈ సమయంలో వాళ్ళ చుట్టూ అందమైన ప్రపంచాన్ని నిర్మించుకున్నారు ఆ ప్రపంచంలోకి ఎవరూ చూడలేరు బయట ప్రపంచంలో ఏమి జరుగుతుందో వాళ్ళకి తెలియదు అప్పుడే కాదు కలకాలం ఆ దంపతులు ఇలాగే నవ్వుతూ జీవిస్తే ఆ బ్రతుకు బృందావనమవుతుంది ఏమంటారు

శివప్రసాద్ మాటలకు సిగ్గు పడింది దేదీప్య

ఏమంటుంది?

పెళ్ళికాని పిల్ల

అటువంటి దృశ్యాలు తేనె లొలికే మాటలు చూస్తే ఆ కన్నె హృదయంలో కదలాడే ఊహల ఉయ్యాలలు కమనీయమైన రంగు రంగుల కలలు కనులు బరువై సిగ్గుతో తలవంచుతుందే తప్ప

రాజమండ్రి వచ్చేసరికి తెల్లవారింది

అందరూ ముఖాలు కడుక్కున్నారు


శివప్రసాద్ బండి దిగి టిఫెన్లు తీసుకొచ్చాడు

బండి కదిలింది

గోదావరి స్టేషను దాటింతర్వాత బండి బ్రిడ్జి మీంచి వెళుతుంటే ఉప్పొంగుతున్న గోదావరి నదిని చూసింది దేదీప్య వింత దృశ్యాన్ని చూస్తున్నట్లనిపించింది కంపార్టుమెంటులోని కొందరు నదిలోకి చిల్లర పైసలు వేసి నమస్కరిస్తుంటే వారి నమ్మకానికి నవ్వుతుంది

బండి నడుస్తున్నంత సేపు కబుర్లు సినిమా-నుండి అంతర్జాతీయ సమస్యల వరకూ వెళ్ళాయి

కోణార్క కాజీపేట్ వెళ్ళేసరికి మధ్యాహ్నం ఒంటి గంటయింది టాక్సీలో హనుమకొండ బస్ కాంప్లెక్సుకు వెళ్ళారు హోటలులో భోజనంచేసి బయటకు వచ్చేసరికి మంగపేట్ వెళ్ళే బస్సు రడీగా ఉంది



ఇక్కడనుండి ఎన్ని గంటలు జర్నీ

సుస్మితను అడిగింది దేదీప్య

నాలుగు గంటలు" అంది సుస్మిత

బస్సు పసర ఊరు దాటింది

అక్కడనుండి అంతా అడవి రోడ్డు కిరు ప్రక్కల దట్టమైన చెట్లు అప్పుడప్పుడు నెమళ్ళు, జింకలు బయటకు వస్తున్నాయి చల్లగాలి వీస్తుంటే ఎంతో హాయిగా ఉంది దేదీప్యకు

కమలాపురం కంపెనీ గేటు దగ్గరకు వచ్చేసరికి సాయంత్ర మయింది

శివప్రసాద్ మెయిన్ గేటు దగ్గరకు వెళ్ళి బావ ఉండే డిపార్టుమెంటుకు ఫోను చేసాడు పావు గంట తర్వాత సుస్మిత భర్త మధుబాబు జీపులో బయటకు వచ్చాడు

హాయ్ శివుడూ అరె శిల్ప కూడా వచ్చిందే అని దేదీప్యను చూసి ఆగిపోయాడు

మా స్నేహితురాలు దేదీప్య సుస్మిత పరిచయం చేసింది

దేదీప్య అతనికి నమస్కరిచింది

వెరినైస్ మీ పేరు

అన్నాడు మదుబాబు నవ్వుతూ

జీపులో క్వార్టర్సుకు వచ్చారు

క్వార్టర్సు కంపెనీకి రెండు కి మీ దూరంలో ఉన్నాయి

ప్రతి కోర్టరు చుట్టూ పెద్ద పెద్ద చెట్లు .దూరం నుండి చూస్తే చెట్లు తప్ప క్వోర్టర్సు కనిపించవు దగ్గరకు వెళ్ళి చూస్తేనే తప్ప ఇక్కడ క్వార్టర్లు ఉన్నాయని ఎవరికి తెలియదు కొత్తగా వచ్చిన వాళ్ళకు అడవిలోకి వెళుతున్నట్లనిపిస్తుంది వాతావరణం అందంగా ఉండడానికి అలా కట్టించారు పాములు ఎక్కువ ప్రతి క్వార్టరులోకి రోజుకు ఒక పామయినా వస్తుంటుంది అయితే అవి విషపూరితమైనవి కావు విష సర్పాలున్నా అడవిలో ఉండే రక రకాల వన మూలికల వలన హుషారుగా ఉండవు అందుకే పాములంటే ఎవరూ భయపడరు

ఎండాకాలం రాత్రయ్యేసరికి జింకల్ను, కుందేళ్ళు అప్పుడప్పుడు ఎలుగుబంట్లు బయటకు వస్తుంటాయి

గమ్మత్తయిన వాతావరణం

ఎండలు ఎక్కువ, వర్షాలు ఎక్కువ, చలి ఎక్కువ

ఎండాకాలంలో పగలు విపరీతమైన వేడి గాలులు వీస్తుంటాయి రాత్రి పన్నెండు గంటలు దాటిన తర్వాత ఎండా కాలంలో కూడా చలి వేస్తుంటుంది

వర్షాకాలంలో అడవి మధ్యన క్వార్టర్సు ఉన్నాయి కాబట్టి ఆ ప్రాంతంలో వర్షం పడితే అదే సమయంలో వర్షం రోడ్డు మీద పడదు

ఇక చలి గజ గజ వణికిస్తుంది

వాతావరణం చాలా బాగుంది

అంది దేదీప్య బో జనాల ధగ్గర

దేదీప్యగారూ రెండు మూడు రోజులుండడానికి వాతావరణం చాలా బాగుంటుంది నాకు మాత్రం ఈ అడవిలో సంసారం చెయ్యాలంటే మహా బోరుగా ఉంది పిల్లలకు, ఆయనకు వండి పెడుతూ ఈ గదిలో బందీని నేను సాయంత్రం ఒక గంట లేడీస్ క్లబ్బులో కబుర్లు షటిల్ ఆడడం పుస్తకాలు మరో ప్రపంచం లేదు ఇక్కడ మా ఆడవాళ్ళకు ఈ అడవి సంసారం జైలు శిక్షతో సమానం ఊర్లో ఒక సినిమా హాలు ఉంది పాత సినిమాలు చూడడానికి బోరు మరో గత్యంతరంలేక చూస్తుంటాం షికారులు, సినిమాలమీద మోజు ఈయనకు భార్య య్యెన రోజునే చచ్చిపోయింది అంతా ఖర్మ అని పెరుగు కంచంలో పడి ఎగిరి మధుబాబు మీద పడేలా వేసింది సుస్మిత

"ఇదేమిటోయ్ వచ్చిన రోజునే విరుచుకు పడుతున్నావు

సుస్మిత, మధుబాబు మాటలకు అందరూ నవ్వుకున్నారు

దేదీప్య, శిల్ప పిల్లలతో ఒక గదిలో పడుకున్నారు ప్రయాణ బడలిక వలన దేదీప్యకు వెంటనే నిద్ర పట్టేసింది శిల్పకు నిద్ర పట్టడంలేదు వరండాలో కూర్చుని సుస్మిత, మధుబాబు, శివప్రసాద్ మాట్లాడుకుంటున్నారు

వారి మాటల్లో తన పేరు వినబడడంతొ తలుపు ధగ్గర వారికి కనబడకుండా నిలబడి శ్రద్ధగా వింటుంది

"శివుడూ శిల్పను నీ కిచ్చి పెళ్ళి చెయ్యాలని మామయ్యగారు కంగారు పడుతున్నారు వచ్చే నెలలో నీతో మాట్లాడ్డానికి వస్తానన్నారట అయితే అతనికంటె ముందు శిల్ప నీతో ఒక విషయం చెప్పాలని వచ్చింది నీతో ఒంటరిగా మాట్లాడాలని, తన మనసు విప్పి చెప్పాలని అనుకుంది నువ్వెప్పుడూ శిల్పకు ఆ అవకాశం ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నావు అదీగాక నీ ఉద్దేశ్యం ఏమిటో తెలియకుండా ఆ విషయం నీకు చెప్పడానికి బయపడి నాకు చెప్పింది నీకు చెప్పమని ప్రాదేయ పడింది

ఏంటక్కా

ముందు ఒక విషయం చెప్పు శిల్పంటే నీ కిష్టమేనా శిల్పను పెళ్ళి చేసుకునే ఉద్దేశ్యం నీకుందా

సూటిగా అడిగింది సుస్మిత

సంశయంలో పడ్డాడు శివప్రసాద్

చెప్పు శివుడూ అసలు పెళ్ళికి ఎందుకు వాయిదా వేస్తున్నావు' మధుబాబు అడిగాడు

అక్కా శిరీష గురించి తెలుసుండీ కూడా శిల్పను నా కిచ్చి పెళ్ళి చెయ్యాలనుకుంటున్న మామయ్య ఔదార్యం గొప్పది శిరీష బాధ్యతంతా నామీద ఉంది డాడీ అనగానే నేను హృదయానికి హత్తుకున్నట్లే తన సొంత కూతురులా వచ్చే బార్య అంగికరిస్తుందా అనేది నా అనుమానం శిల్ప శిరీషను ప్రేమించగలదు కానీ "

అని ఆగిపోయాడు శివప్రసాద్

చూడు శివుడూ శిరీష గురించి నువ్వు తీసుకుంటున్న శ్రద్ధ మా కెంతో ఆనందాన్నిస్తుంది అయితే ఎల్లకాలం శిరీష నీ దగ్గరే ఉంటుందా మహా ఉంటే రెండు నెలలు అంతగా మీ దాంపత్యానికి అడ్డుగా ఉంటుందంటే శిరీషను మా దగ్గర పెంచుతాం "

మధుబాబు మాటలకు మధ్యలోనే అడ్డు పడ్డాడు శివప్రసాద్

బావా నాకు శిరష అడ్డుగా ఉంటుందని నేను బాధ పడను అసలు శిరీష నా కంటికి కనిపించకపోతేనే బాదగ ఉంటుంది ఇప్పుడేకాదు ఎప్పుడూ కూడా శిరీష నా దగ్గరే ఉండాలి శిరీషకు డాడీని నేనే"

ఆ మాట అంటున్నప్పుడు శివప్రసాద్ కంఠం చిన్నగా వణికింది

మదుబాబు మాట్లాడలేదు

ఇటీవల నంద్యాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎన్నికైన శ్రీమతి కమలా సరోజినిని రోటరీ యిన్నర్ వీల్ అధ్యక్షురాలు డాక్టర్ కార్తీక్ సన్మానిస్తున్న దృశ్యం




ఆప్కో వస్త్రాల అలంకారం- మీ అందాలకు అహంకారం
అందం అందరికీ ఎలా సొంతమో అలాగే ఆప్కో
చీరలు కూడా అందాలకు సొంతమే మరి.
అందాలను స్వంతం చేసుకున్న ఆప్కో చీర
కట్టుకుంటే చాలు అదివరకు లేని అహంకారంతో
మీ అందం ద్విగుణీకృతమౌతుంది. ఆప్కో చీర
ధరించడానికి అన్ని సందర్భాలూ, అన్ని క్షణాలూ
అనువైనవే! బుట్ట బొమ్మలా చుట్టుకున్నా
అలంకారమే! కుందనపు బొమ్మలా కుచ్చెళ్లు
పోసి ముచ్చట పడ్డా అలంకారమే!
ఆప్కో అందాలకు స్వాగతం పలకండి!
ఆప్కో
చేనేతలు
APSHWCSL
ది ఆంధ్రప్రదేశ్
స్టేట్ హేండ్లూం వీవర్సు
కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
హైదరాబాద్-500029
kiron/apco/84 g5

శివుడూ శిరీషమీద నీ కున్న ప్రేమ ఎటు-వంటిదో నాకు తెలుసు శిరీష సంగతి అలా ఉంచు ముందు శిల్ప విషయం చెప్పు

అడిగింది సుస్మిత

అక్కా అందం, చదువు ఉన్న శిల్పను నేను పెళ్ళి చేసుకోనని చెప్పడానికి భయపడుతున్నాను శిల్పలో ఏ లోపం ఉందని నేను వేలెత్తి చూపాలి కానీ నా మనస్సెందుకో శిల్పను పెళ్ళి చేసుకోవాలనే తపన కలిగించడం లేదు కొన్ని రోజుల క్రితం ఒక అమ్మాయిని చూసాను ఆ అమ్మాయిని చూడగానే నాలో ఒక విధమైన స్పందన కలిగింది ఆ అమాయినే పెళ్ళి చేసుకోవాలనుకున్నాను

అయితే ఆ అమ్మాయితో ఇంతవరకూ ఆ విషయం చెప్పలేదు ఎందుకంటే ఆ అమ్మాయి మనస్తత్వం చాలా విచిత్రమైనది ఏ విషయాన్ని కూడా బయటకు చెప్పడానికి చాలాసేపు ఆలోచిస్తుంది అసలు నన్ను ఆమె కూడా ప్రేమిస్తుందా అనే విషయం కూడా నాకు తెలియదు నేను అడగలేను ఆమె చెప్పలేదు కానీ పెళ్ళి చేసుకుంటాను ఆమె ఎందుకు చెప్పలేక పోతుందా నేను ఎందుకు అడగ-లేకపోతున్నానో కూడా నాకు తెలుసు ఏమిటంటే ఆమె ఒక సమస్యల వలయంలో చిక్కుకుంది నేను ఒక వలయంలో చిక్కుకుని బయట రాలేక పోతున్నాను

శివప్రసాద్ మాటలు మధు బాబు, సుస్మితలకు అర్థంకాలేదు అయితే శిల్పను పెళ్ళి చేసుకోడానికి శివప్రసాద్ అంగీకరించడన్న విషయం మాత్రం సుస్మితకు అర్థమైంది అదే కావాలి ఇప్పుడు

శివుడూ శిల్ప నీకు చెప్పమన్న విషయం చాలా సులభం శిల్పను పెళ్ళి చేసుకోడానికి నువ్వు అంగీకరిస్తే అసలు సమస్య వచ్చేది ఇప్పుడా సమస్యలేదు శిల్పకు మనం సహాయం చేయడం ఏమంత కష్టంకాదు అంది సుస్మిత నవ్వుతూ

శిల్పకు సహాయమా ఆశ్చర్యంగా అడిగాడు శివప్రసాద్

శివుడూ శిల్ప మెడికల్ కాలేజీలో ఒక అబ్బాయిని ప్రేమిస్తుంది అతను పేరు నవీన్ ఈ సంవత్సరంతో ఇద్దరికి చదువు పూర్తవుతుంది ప్రాక్టీసు పెట్టగానే పెళ్ళి చేసుకోవాలనుకుంటు-న్నారు అయితే ఈ విషయం వాళ్ళ నాన్నగారికి చెప్పడానికి భయపడుతుంది మామయ్యతో ఇక్కడకు వచ్చేలోగా ఈ సంగతి నీకు చెప్పి నవీన్‌తో పెళ్ళి నాన్నగారికి చెప్పి అతన్ని ఒప్పించే బాధ్యత నీకు అప్పగించాలని వచ్చింది శిల్పను పెళ్ళి చేసుకునే ఉద్దేశ్యం నీకుగాని ఉంటే మాత్రం నవీన్‌తో పెళ్ళికి నువ్వు ఎక్కడ అంగీకరించావో అని భయపడింది

సుస్మిత చెప్పింది విని ఆశ్చర్యపోయాడు

శిల్పను ప్రేమించిన వ్యక్తితో పెళ్ళి జరిగేలా మామయ్యకు చెబుతానని మాటిచ్చాడు శివప్రసాద్ సుస్మితకు

దేదీప్య

వింటున్న శిల్ప మనసు తేలికపడింది

మనసులోనే శివప్రసాద్ సుస్మితలకు కృతజ్ఞతలు చెప్పింది

26

మర్నాడు ఉదయం పిల్లలను స్కూలుకు పంపి సుస్మిత, శిల్ప, దేదీప్య తయారయ్యారు మధుబాబు కంపెనీకు వెళ్ళి జీపును పంపిస్తానని చెప్పాడు

పది గంటలకు జీపు వచ్చింది

కంపెనీ గేటు దగ్గర మధుబాబు విజిటింగ్ పర్మిషను తీసుకుని నిలబడ్డాడు జీపు వర్క్ షాపు దగ్గర ఆపి దిగమన్నాడు

ముందు అందరూ చిప్పర్ హౌస్‌కు వెళ్ళారు అక్కడ పెద్ద పెద్ద కలప దుంగలు పేర్చబడి ఉన్నాయి కలప కన్వేయర్ బెల్టు మీదకు పంపించే ముందు నీటితో వాష్ చేస్తున్నారు

చిప్పర్ హౌస్‌కు మీదన నిలబడి చూసారు

అంత పెద్ద దుంగలు కూడా చిప్పర్‌లో తునాతునకలై చిన్న ముక్కలుగా తయారవు-తున్నాయి ఇంకా పెద్ద ముక్కలుంటే రీ చిప్పర్‌లో మరీ చిన్న చిప్సవుతున్నాయి

అంతంత పెద్ద దుంగలు కూడా చిప్సగ తయారవు-తుంటే చూడ్డానికి వింతగా ఉంది ఆ మాటే దేదీప్య అంటె శివప్రసాద్ నవ్వేడు

అక్కడనుండి రికవరీ ప్లాంట్‌కు వెళ్ళారు అక్కడంతా బ్లాక్ లిక్కర్ తయారవుతుంది బ్లాక్ లిక్కరు రక రకాలుగ రూపాంతరం చెందుతుంది

మధుబాబు వాటి గురించి వివరంగా చెబు-తున్నాడు

పల్ప్ మిల్‌నుండి వచ్చిన వీక్ బ్లాక్ లిక్కరు ఇవోపరేటయి నీటిలో కలిసి సెమీ బ్లాక్ లిక్కర్‌గ మారుతుంది ఈ లిక్కర్ స్టీమింగువలన దిక్ బ్లాక్ లిక్కరవుతుంది ఇది పర్నెసులా ఫైరవడం వలన ఆర్గానిక్ పదార్థాలు మండి ఇనార్గానిక్ పదార్థాలు ఉండిపోతాయి దీన్ని స్మెల్ట్ అంటారు గ్రీన్ లిక్కరు తయారవుతుంది

అక్కడనుండి కాస్టి డైజింగ్ ప్లాంట్ వైపుకు వెళ్ళారు

గ్రీన్ లిక్కరుకు కాల్షియం ఆక్సైడ్ (బర్నట్ లైమ్) కలిపితే వైట్ లిక్కరుగా మారుతుంది

వైట్ లిక్కరు ఏం చేస్తారు

అడిగింది దేదీప్య

వైట్ లిక్కరును డైజిష్టరులోకి పంపుతారు రండి డైజిష్టరు దగ్గరకు వెళదాం

నలభై టన్నుల కెపాసిటీగల పెద్ద డైజిష్టర్లు ఐదున్నాయి ఈ డైజిష్టరులోకి డైరక్టుగా చిప్పర్ హౌస్‌నుండి వచ్చిన చిప్స్ లోడవుతాయి

దారిలో బాయిలర్ హౌస్, కెమికల్ ప్లాంట్ చూసారు బాయిలర్ హౌస్ స్టీమ్‌ను సప్లయి చేస్తుంది కెమికల్ ప్లాంట్‌లో కెమికల్సు తయారు చేస్తారు అక్కడ కంపెనీకు కావలసిన కాస్టిక్‌లై, సల్ఫ్యూరిక్ ఆసిడ్ మొదలైన కెమికల్సు నిలువ చేస్తారు

ఐదు అంతస్థుల మీదన డైజిష్టర్ ఆఫీసు, బ్లీచింగ్ సెక్షనులు ఉన్నాయి

అంచలంచెలుగా కెమికల్స్ దోసు కలపడం వలన పల్ప్ తయారవుతుంది

అన్ని స్టేజులు దాటి పల్ప్ చెస్ట్‌లలోకి వెళ్ళి నిండుతుంది అక్కడనుండి డ్రైయర్స్ ద్వారా షీట్ తయారగుతుంది

షీటింగు దగ్గరకు వచ్చారు

డ్రైయర్స్ ద్వారా వచ్చిన షీటు కట్టర్‌నుండి ముక్కలుగా కట్ చేస్తారు కట్టర్ సైజును బట్టి పల్ప్ షీట్లు తీస్తారు

ఆ సమయంలో కట్టర్‌నుండి రేయాన్ షీట్లు వస్తున్నాయి

అవునూ రేయాన్ షీటుకు ఏ కలప వాడుతారు శివప్రసాద్ అడిగాడు

యూకలిప్టస్, హార్డ్ ఉడ్ వాడుతారు యూకలిప్టస్ షార్టేజ్ వచ్చినప్పుడు మూడు నెలల కొకసారి హార్డ్ ఉడ్‌తో పేపర్ గ్రేడ్‌షీటు తీస్తారు

రేయాన్ పల్ప్ షీటు, పేపర్ గ్రేడ్ పల్ప్ షీటు వలన ఉపయోగం ఏమిటి ?

రేయాన్ పల్ప్ షీటునుండి అన్ని రకాల ఫైబర్సు తీస్తారు టెక్స్‌టైల్స్ మిల్స్ వాళ్ళు ఈ రేయాన్ పల్ప్ షీటును కొంటారు అంతే కాకుండా ఈ పల్ప్‌నుండి ప్లాస్టిక్ గూడ్స్ తీస్తారు తర్వాత మనం తీసుకునే టాబ్లెట్ల మీద సెల్యూలాజ్ కవరింగ్ ఈ పల్ప్ వలన వేస్తారు ఎందుకంటే టాబ్లెట్లు చెడిపోకుండా ఉండడానికి ఇక పోతే పేపర్ గ్రేడ్ పల్ప్ షీటునుండి డైరక్టుగా పేపరును తీస్తారు కాగితం మిల్లుల్లో రా మెటీరియల్ షార్టేజి వచ్చినప్పుడు ఈ షీట్లను కొంటారు

వివరంగా చెప్పాడు మధుబాబు

మొత్తం కంపెనీ అంతా చూసేసరికి మధ్యాహ్నం ఒంటి గంటయింది జీపులో ఇంటికి వచ్చారు

అప్పటికే పిల్లలు స్కూలునుండి వచ్చేసారు

భోజనాల దగ్గర శిల్ప మౌనంగా ఉండడం గమనించిన దేదీప్య అడిగింది ఏమిటలా ఉన్నారని

"నాకు చాలా ఆనందంగా ఉంది ఇక్కడకు వచ్చిన తర్వాత నా మనసును కప్పిన మబ్బులన్నీ విడిపోయాయి

దేదీప్యకు అర్థం కాలేదు

సుస్మితకు నెమ్మదిగా అర్థమైంది

(ఇంకా ఉంది)

నూతన సంక్షేమ పథకాలు -
కరువు ప్రాంతాల్లో సహాయక చర్యలు

మన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుగారి స్ఫూర్తివంతమైన నాయకత్వంలో విస్తృతస్థాయిన ప్రస్తుతం అమలు చేస్తున్న వివిధ పథకాలతోబాటుగా దుర్భిక్షానికి గురైన ప్రాంతాల ప్రజలకు సాధ్యమైనంత గరిష్టస్థాయిలో సహాయాన్ని అందించేందుకుగాను అనేక సంక్షేమ చర్యలను చేపట్టింది.

నూ త న ప థ కా లు

* 60 సంవత్సరాలు పైబడ్డ వయోవృద్ధులైన 5 లక్షలమంది వ్యవసాయ కార్మికులకు ప్రతి మాసం వృద్ధాప్యపు పింఛన్ల పథకం క్రింద రూ. 30 చెల్లింపు.
* రాష్ట్రంలోని రిక్షా కార్మికులు తాము నడిపే రిక్షాలను స్వంతం చేసుకునేందుకు వీలు కల్పిస్తూ సబ్సిడీ రూపంలో కోటి రూపాయిలు మంజూరు; బ్యాంకులనుండి రుణ సౌకర్యం.
* ఆకుపచ్చ రేషను కార్డులుగల కుటుంబాలకు 1985 జనవరి 14 నుండి 50 శాతం సబ్సిడీ ధరకు ధోవతులు, నేతచీరల సరఫరా.
* వరి సేద్యం చేసే రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో వ్యవసాయధరల నిర్ణాయ సంఘం నిర్దేశించిన ధాన్యం సేకరణ ధరలకు అదనంగా సహకార సంఘాలద్వారా క్వింటాలు ఒక్కొంటికి రూ. 10 చెల్లింపు.
* అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ స్థాపన.
* హైదరాబాదు పాతబస్తీ అభివృద్ధికి రూ, 20 కోట్లు కల్పన.

దుర్భిక్ష ప్రాంతాల్లో సహాయక చర్యలు

* దుర్భిక్షానికి గురైన ప్రాంతాల్లో తక్షణ సహాయక పనులకుగాను రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్లు విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం మరొక రూ. 20 కోట్లు తాత్కాలిక గ్రాంటు మంజూరు చేసింది.
* సన్నకారు రైతులు తీసుకొన్న స్వల్పకాలిక రుణాల తిరిగి చెల్లింపును 1985 జూన్ నాటికి వాయిదా వేశారు.

ప్ర జా సం క్షే మ మే ప్ర భు త్వ ధ్యే యం

డై రెక్ట ర్, స మా చా ర పౌ ర సం బం ధ శా ఖ, హై ద రా బా దు.

DIPR No. 10/04/04

సినిమా విశేషాలు

— జి. వి. జి.

"కుటుంబ గౌరవం"లో కాసుకు గౌరవం

రామారావు (సత్యనారాయణ) ఏదో ఆలోచిస్తూ కూర్చొనుండగా విక్రమరావు (గొల్లపూడి) వచ్చాడు "రామారావ్! మీ ఇది చూస్తుంటే నాకు చాలా చాలా ఇదిగా ఉందయ్యా! ఎంతో కష్టపడి మీ తమ్ముడ్ని ఫారెన్ పంపించి చదివించావ్ ఇంజనీర్‌ని చేశావ్ హేట్సాఫ్ " అన్నాడు

సార్, ఇందులో నా గొప్పతనం కన్నా మా తమ్ముళ్ల దీక్ష, పట్టుదలే వాళ్లనింత వాళ్లని చేశాయి." అన్నాడు రామారావు

చూడు! రామారావ్! ఏ మనిషైనా పైకి రావాలంటే దీక్ష, పట్టుదల ఉంటే చాలదయ్యా అవకాశాలు కలిసి రావాలి ఫారెన్‌లో చదువుకొచ్చిన మీ ఇతనికి ఇంకా పైకొచ్చే ఆ ఇదిని నేను కల్పించాలనుకుంటు-న్నాను ఇది కాలేదా! అదేనయ్యా! మా పెద్దమ్మాయి దుర్గ మీ తమ్ముడు ఫారెన్‌లో ఉండగానే ప్రేమించు-కున్నారట మరి, పెద్దవాళ్లం వాళ్ల ఇదిని కాదనటం బావ్యం కాదు అందుకని వాళ్లిద్దరికీ పెళ్లి చేసి మా ఇంట్లోనే ఉంచేసుకుందామనుకుంటున్నాను "

"దీనికి నేను సమ్మతిస్తాననే అనుకొంటున్నారా?"

"ఎందుకు కాదయ్యా? నా అంతస్తు నీకు తెలుసు. నా ఇది నీకు తెలుసు చదువు చెప్పించటానికి నువ్వు ఎంతో 'ఖర్చు పెట్టి ఉంటావు ఆ డబ్బు అణా పైసలతో సహా ఇచ్చేయటానికి నాకేమి అభ్యంతరం లేదు పైగా ఇంకో కుర్రాడ్నయినా కట్నం ఇచ్చి కొనుక్కోవలసిందేగా? చెప్పవయ్యా! ఎంత కావాలి? ఒక లక్షా? రెండు లక్షలా? మూడు లక్షలా?"

రామారావు ముఖద్యుతులు తీక్షణంగా మారాయి "అంటే, నా తమ్ముడికి నన్నే వెల కట్టమంటున్నారా? నా తమ్ముళ్లిద్దరూ నాకు రెండు రెక్కలతో సమాన-మనుకున్నాను అలాగే పెంచుకున్నాను ఇప్పుడు నా కుడి రెక్కను ఐదు లక్షలకు అమ్మమంటున్నారు అలాగే, సార్! కాని, అదే అయిదులక్షలు తిరిగి మీకిస్తాను మీ కుడి రెక్కను నరికి నాకిస్తారా చెప్పండి సార్!"

విక్రమరావు నీళ్ళు నమిలాడు

మురళీమోహన్ ప్రధాన పాత్ర నిర్వహిస్తూ, సమర్పించే జయభేరీ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ "కుటుంబ గౌరవం చిత్రం నవంబర్ మొదటి వారంలో విడుద-లవుతుంది కిశోర్ నిర్వహణలో రాజాచంద్ర స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి మాగంటి వెంకటేశ్వరరావు నిర్మాత

కె. రాఘవేంద్రరావ్ దర్శకత్వంలో చిరంజీవి నటించే చలసాని.గోపి చిత్రం "అడవి దొంగ"

నా డైరెక్షన్‌లో చిరంజీవి నటించే ఫస్ట్ పిక్చర్ ఇది" అన్నారు కె రాఘవేంద్రరావు గోపి ఆర్ట్స్ పిక్చర్స్ బానర్‌లో చలసాని గోపి నిర్మించే అడవి దొంగ చిత్రానికి విజయదశమి నాడు పూజా కార్యక్రమం జరిగింది రాద నాయిక పరుచూరి సోదరుల రచన, వేటూరి గీతాలు చక్రవర్తి సంగీతం, భాస్కర రాజు శిల్పం, కె ఎస్ ప్రకాష్ ఛాయ సలీం నృత్యాలు, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు, ఆనంద్ సహకార దర్శకత్వం, శేఖర్ ప్రొడక్షన్‌తో డిసెంబర్ 6 న చిత్రీకరణ మొదలవుతుంది

సుమన్‌తో "పిడుగు"

"సుమన్ పక్కన భానుప్రియ హీరోయిన్." అన్నారు కోడి రామకృష్ణ ఈయన దర్శకత్వం వహించే వై కె ఆర్ట్స్ "పిడుగు" చిత్రానికి సత్యానంద్ సంభాషణలు రాస్తున్నారు "డిసెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు షెడ్యూల్స్ ప్లాన్ చేశాం." అన్నారు నిర్మాత ఎ మహేష్

"కుటుంబ గౌరవం లో మురళీ మోహన్, విజయశాంతి





"రుస్తుం"లో ఊర్వశి



' అరుణ, "అపనిందలు- ఆడవాళ్ళకేనా?"

జంధ్యాల దర్శకత్వంలో "బాబాయ్ – అబ్బాయ్"

"అర్థాంతరంగా ఎదురు చూడని విధంగా ఓ అనామి గడువులోగా ఖర్చు పెట్టాలని ఇచ్చిన పెద్ద మొత్తాన్ని ఎలా ఖర్చు పెట్టాలో తెలియక అయోమయావస్థలో పడిన అబ్బాయిగా బాలకృష్ణ, ఆ డబ్బు అసలు ఖర్చు కాకపోగా రెండింత లవడంతో తికమకావస్థలో పడిన బాబాయ్‌గా వీరభద్రరావు ఎదుర్కునే తమాషాల తథిగిణతోం ఈ చిత్ర కథ" అన్నారు జంధ్యాల ఈయన రచన దర్శకత్వంలో ఎస్ సుధాకరరెడ్డి నిర్మించే ఉషోదయా మూవీస్ "బాబాయ్ – అబ్బాయ్" చిత్రంలో అరకులోయ అందాలను ఎస్ గోపాలరెడ్డి నేత్ర పర్వంగా చిత్రీకరించారని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కె కృష్ణకుమార్ రెడ్డి తెలిపారు గాయని అనితా రెడ్డిని నాయికగా పరిచయం చేసే తొలి చిత్ర మిది వేలు, రాళ్ళపల్లి, కాకినాడ శ్యామల, నిర్మల, శ్రీలక్ష్మి, వైజాక్ శ్యామల, జిత్ మోహన్ మిత్రా, విజయరామ్, రావూజీ ఇతర పాత్రధారులు వేటూరి గీతాలకు చక్రవర్తి స్వర కర్త భాస్కర రాజు శిల్పం, గౌతమ్‌రాజు కూర్పు, యు ఎ పాషి సహ దర్శకత్వం, శాస్త్రి – రామకృష్ణ సహకార దర్శకత్వంతో వై ప్రకాష్, జయబాబు ప్రొడక్షన్ నిర్వహించారు

మోహన్ గాంధి దర్శకత్వంలో సి. హెచ్. నరసింహారావు నిర్మించే "టెర్రర్"

యాక్షన్‌తోపాటు సెంటిమెంట్ మిళితమైన ఇతివృత్తం అన్నారు ఎ మోహన్ గాంధి ఈయన దర్శకత్వంలో పద్మజ పిక్చర్స్ టెర్రర్ చిత్రం విజయదశమినాడు సెట్స్‌కు వెళ్ళింది సురేష్ – అనితారెడ్డి ఓ జంటగా రాజేష్ – మనోచిత్ర మరో జంటగా వేలు వీరభద్రరావు రాళ్ళపల్లి హాస్యత్రయంగా సిల్క్ స్మిత అనూరాధ శృంగార భామలుగా మరో కీలక పాత్రలో అర్జున్ నటిస్తున్నారు పరుచూరి సోదరుల మాటలు వేటూరి పాటలు డ ప్రసాద్ బాబు చాయ, తోట తరణి శిల్పం గౌతమ్‌రాజు కూర్పు నిర్వహిస్తున్నారు తోగడ ఇళయ రాజా వద్ద సహాయకుడుగా పని చేసి ఇటీవల కె బాలచందర్ చిత్రాలకు సంగీత మిస్తున్న నరసింహన్‌ను సంగీత దర్శకుడుగా పరిచయం చేస్తున్నాం రెగ్యులర్ షూటింగ్ నవంబర్ నెలాఖరు నుండి డిసెంబర్ నెలాఖరు వరకు ఈ షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తయి పోతుంది అని తెలిపారు నిర్మాత సి హెచ్ నరసింహారావు

బాలకృష్ణతో శ్రీ సత్యచిత్ర తాజా చిత్రం

సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్‌గా చంద్రమోహన్ కొత్త తరహా పాత్రలలో కనిపిస్తారు అన్నారు పరుచూరి సోదరులు వీరి రచన, దర్శకత్వంలో సత్యనారాయణ సూర్య నారాయణ నిర్మించే శ్రీ సత్య చిత్ర వారి తాజా చిత్రం షూటింగ్ విజయదశమి నాడు ప్రారంభమైంది తొలి షెడ్యూల్ అక్టోబర్ 15 వరకు జరిగింది రంగనాథ్ ప్రభాకరరెడ్డి, గొల్లపూడి మారుతీరావు రాంజీ నూతన్ ప్రసాద్ రాళ్ళపల్లి, సాక్షి రంగారావు ఊర్వశి జ్యోతి ప్రభ, అశ్విని వగైరా తారా సందోహం చక్రవర్తి సంగీతం పి దేవరాజ్ చాయ శంకర్ శిల్పం బాబూరావు కూర్పు, శివశంకర్ నృత్యాలు ఎం ఎస్ దాస్ సాహసాలు ఎన్ బాబయ్య నిర్మాణతలో నవంబర్ డిసెంబర్ నెలల్లో 1-15 తేదీల మధ్య జరిగే తదుపరి షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుందని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎన్ వెంకట్ తెలిపారు



'పల్నాటి పులి' జయమాలిని

"అభిసారిక"

దాంపత్య సుఖంలో ఎదురైన ఒక విచిత్ర సమస్య ఆధారంగా సంగీత ప్రధానంగా, శృంగార కళాత్మకంగా రూపొందిస్తున్నాం గీత గోవిందంలోని శృంగార ప్రధానమైన ఆరు గీతాలే ఈ చిత్రంలో ఉంటాయి వాటన్నిటినీ పి సుశీల గానం చేశారు


సినిమా


ఫిబ్రవరి 1 నుంచి మార్చి 15 వరకు ఒకే షెడ్యూల్‌లో షూటింగ్‌పూర్తి చేస్తాం ఆ తర్వాత ఈ చిత్రాన్ని హిందీలోకూడా తీస్తాం అన్నారు డాక్టర్ ఎ రఘురామిరెడ్డి ఈయన కథ సమకూర్చి బి కె ఈశ్వర్‌తో కలిసి స్క్రీన్‌ప్లే, సంభాషణలు, మధు అంబట్‌తో కలిసి శిల్ప దర్శకత్వం నిర్వహిస్తూ స్వయంగా నిర్మించి దర్శకత్వం వహించే శ్రీ సత్పురుషా ఫిలిమ్స్ అభిసారికలో దీప మోహన్ శర్మ నాయికా నాయకులు ఎల్ వైద్యనాదన్ సంగీత దర్శకుడు

మోహన్‌బాబు చిత్రం "రగిలే గుండెలు"

భార్యా బిడ్డలతో హాయిగా'కాలం గడుపుతున్న-ఒక ప్రతిష్ఠాత్మకమైన కుటుంబానికి చెందిన ఒక గృహస్థుని జీవితం- ఆ గ్రామంలోకి సామాన్యురాలిలా ప్రవేశించిన ఒక సంపన్నురాలివల్ల అల్లకల్లోలమై పోతుంది అనుక్షణం అనూహ్యమైన సన్నివేశాలతో విస్మయం కలిగించే ఇతివృత్తం అన్నారు మోహన్‌బాబు ఈయన నిర్మించే శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ రగిలే గుండెలు చిత్రంలో ఈయనతో పాటు ఈయన పుత్రుడు విష్ణువర్ధన్‌బాబు రాదిక, గిరిబాబు ప్రభ పండరీబాయి జయమాలిని అనూరాద బాలాజీ, జీవా, సాక్షి రంగారావు ప్రభృత తారాగణం ఎం డి సుందర్ కద కాశీ విశ్వనాధ్ మాటలు చక్రవర్తి సంగీతం డి డి ప్రసాద్ ఛాయ ఆత్రేయ-వేటూరి గీతాల‍ు ఆత్మారావు కూర్పు, సూర్యకుమార్ శిల్పం ఎం కృష్ణ-ఇ పురుషోత్తం నిర్వహణతో అక్టోబర్ మాసాంతానికి షూటింగ్ పూర్తయ్యే ఈ చిత్రానికి పి చంద్రశేఖరరెడ్డి దర్శకుడు

"కంచు కవచం" సుమన్, తులసి





యస్.వి.రెడ్డి సమర్పించు
శ్యామలా ఫిలింస్
సంగీత సామ్రాట్
నిర్మాత: శ్రీమతి డా॥ కె. శ్యామలమ్మ
ఎస్.కృష్ణమూర్తిరాజు
సింగీతం శ్రీనివాసరావు
రమేష్ నాయుడు
సెల్వరాజ్
అన్నపూర్ణ



"...చిరంజీవి



"ఆలయ దీపం" సుజాత, మురళీమోహన్

కృష్ణ, రాఘవేంద్రరావు కాంబినేషన్‌లో లక్ష్మి ఫిలిమ్స్ "వజ్రాయుధం"

పస్ట్ షెడ్యూల్ నవంబర్ 1 నుంచి 10 వరకు అన్నారు కె రాఘవేంద్రరావు ఈయన దర్శకత్వంలో ప్రముఖ పంపిణీ సంస్థ లక్ష్మి పిలిమ్స్ (డివిజన్) తొలి సారిగా నిర్మించే వజ్రాయుదం చిత్రానికి విజయదశమినాడు షాట రికార్డింగ్‌తో ప్రారంబోత్సవం జరిగింది కృష్ణ, శ్రీదేవి సత్య నారాయణ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, గిరిబాబు నూతన్ ప్రసాద్, సిల్క్ **స్మిత** వగైరా బారీ తారాగణం పరుచూరి సోదరుల రచన వేటూరి గీతాలు చక్రవర్తి సంగీతం, కె ఎస్ ప్రకాష్ చాయ బాస్కరరాజు శిల్పం సలీమ్ నృత్యాలు కోటగిరి వెంకటేశ్వర-రావు కూర్పు, ఇ సత్య నారాయణ రెడ్డి సహకార దర్శకత్వం రామారావు - శాయి ప్రసాద్ ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు డిసెంబర్ 11 నుంచి 31 జనవరి 16 నుంచి 20 వరకు జరిగే తదుపరి షెడ్యూల్స్‌తో షూటింగ్ ముగుస్తుంది అనంతరం 1985 లో శోభన్‌బాబు, చిరంజీవి సుమన్‌లతో లక్ష్మి ఫిలిమ్స్ డివిజన్ మూడు చిత్రాలను తయారు చేస్తుంది

బాల్గట్టి దీవిలో "కంచు కవచం"

"పూర్తిగా మార్షల్ ఆర్ట్స్ ప్రధానంగా నిర్మిత మవుతున్న ఈ చిత్రంలో ఫైట్స్ విషయంలో హీరో సుమన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు ఆయన ఇటీవల అమెరికానుంచి తీసుకొచ్చిన కరాటే, కుంగ్‌ఫ్యూ, జూడో వంటి మార్షల్ ఆర్ట్సుకి సంబంధించిన అనేక పరికరాల ప్రభావాన్ని ఈ చిత్రంలో ప్రేక్షకులు చూడ గల్గుతారు ఎర్నాకుళం సమీపాన బాల్గట్టి దీవిలో ఇటీవల చిత్రీకరింపబడిన భారీ ఫైట్స్‌లో రెండు వందల మంది కరాటే జుడో ఫైటర్స్ పాల్గొన్నారు కరాటే, జుడో మాస్టర్స్ రమేష్ రాజ్ ఆ ఫైట్స్‌ని నిర్వ-

సినిమా

హించడంతోపాటు రెండు ముఖ్య పాత్రలు ధరిం-చారు బాల్గట్టి దీవి చుట్టూ సముద్రంలో హైస్పీడ్ బోట్స్‌లో హీరో, విలన్‌ల మధ్య జరిగే బోట్ ఛేజ్‌లను నీళ్లల్లో బాంబులు ప్రేలుస్తూ ప్రత్యేక శ్రద్ధతో గగుర్పాటు కలిగించే విధంగా చిత్రీకరించడం జరిగింది తన స్మగ్లింగ్ లాంటి కార్య కలాపాలకు అడ్డువచ్చే వారిని తొలగించే విలన్‌గా జయప్రకాష్ నటిస్తున్నారు జర్నలిస్టుగా నటించే తులసి మీద ఏడు రంగుల్లో కురిసే వానపాటను నభూతో నభవిష్యతిగా చిత్రీకరించాం." అన్నారు దామరాజు హనుమంతరావు ఈయన పద్మప్రియ క్రియేషన్స్ బానర్‌లో నిర్మించే తొలిచిత్రం "కంచు కవచం లో సంయుక్త విజయలక్ష్మి నవనటి సెల్వి డాక్టర్ శివ-ప్రసాద్ శేషుబాబు, రాళ్లపల్లి, పిఎల్ నారాయణ ఆదిగాగలవారు కూడా నటిస్తున్నారు భరణి--కుమార్‌సమకూర్చిన కథకు భరణి మాటలు రాశారు వేటూరి గీతాలు, కృష్ణ- చక్ర సంగీతం, ప్రసాద్ ఛాయ, రంగారావు శిల్పం, కె సత్యం కూర్పు, డి కుమార్ నిర్మాణ పర్యవేక్షణతో రాజశేఖరరెడ్డి దర్శకుడు

తన చిత్రం మీద నిర్మాతకు ఎంత నమ్మకమో చూశావా? ఇది యింకా విడుదల కాలేదు !



గిరిబాబు సమర్పణలో రాశీ ఆర్ట్ మూవీస్ "అగ్ని పిడుగు"

"కన్నడంలో పాపులర్ యంగ్ హీరో అయిన రవిని మా చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయం చేస్తున్నాం గిరిబాబు ఒక విలక్షణమైన పాత్రను దరిస్తారు అన్నారు గిరిదర్ ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారయ్యే రాశీ ఆర్ట్ మూవీస్ అగ్ని పిడుగు చిత్రానికి పేరాల మాటలు, చక్రవర్తి సంగీతం, విజయ్ చాయ భాస్కరరాజు శిల్పం తెర వెనుక హంగులు అక్టోబర్‌లో పాటలు రికార్డ్ చేశాం నవంబర్ డిసెంబర్‌లలో ఈ చిత్రం షూటింగ్ అంతా ఔట్‌డోర్‌లోనే పూర్తి చేస్తాం ఎక్కువ బాగం బెంగుళూరుకు సమీపాన 'షోలే' చిత్రం షూటింగ్ జరిగిన చోటునే జరుగుతుంది గుఱ్ఱాలు వన్య మృగాలు కూడా పాల్గొంటాయి అని తెలియ జేశారు నిర్మాత వంతెన దేవేంద్రరాజు

కృష్ణ హీరోగా టి. కృష్ణ దర్శకత్వంలో "అందరి కంటి మొనగాడు"

అక్టోబర్ 1 నుంచి 12 వరకు మొదటి షెడ్యూలను పూర్తి చేశాం అన్నారు టి కృష్ణ ఈయన స్క్రీన్‌ప్లే కూర్పు, దర్శకత్వంలో ఎ శ్రీరామ్‌రెడ్డి నిర్మించే శ్రీ అజంతా సినీ ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో కృష్ణ, జయసుధ, రాజ్యలక్ష్మి, ప్రభాకరరెడ్డి, నూతన్ ప్రసాద్,

నరసింహరాజు ఈశ్వరరావు రాజా రాజేష్, రాజేంద్ర ప్రసాద్ సుబకర్ మిశ్రో మాడా రాంజీ జయమాలిని సుమంగళి శ్రీశైలజ నవదుర్గ శ్రీలక్ష్మి మహిజా, లక్ష్మికళ, విలన్‌గా నూతన నటుడు ఎ ఎస్ రెడ్డి పాల్గొంటున్నారు డిసెంబర్‌కు షూటింగ్ పూర్తవుతుంది డి ప్రభాకర్ సంభాషణల కర్త కె వి మహదేవన్ స్వర కల్పనలో సి నారాయణరెడ్డి రోహిణీ కుమార్ గీతాలు రాశారు పుష్పాల గోపీకృష్ణ ఛాయ తోట శిల్పం కత్తుల గోపాలకృష్ణ సహ దర్శకత్వం పి మధుసూదనరావు సహకార దర్శకత్వం సాంబశివరావు సాహసాలు – తెర వెనుక హంగులు

గిరిబాబు దర్శకత్వంలో జయభేరిచిత్రం

మా జయభేరి సంస్థాపకులలో గిరిబాబు కూడా ఒకరు ఆయన దర్శకత్వంలో మా సంస్థ త్వరలో ప్రారంభించే యాక్షన్ చిత్రంలో మా మిత్ర బృందం-లోని నలుగురు హీరోలు ఉంటారు, అని మురళీ-మోహన్ తెలియజేశారు నవంబర్ మొదటి వారంలో-కుటుంబ గౌరవం విడుదలయ్యాక డిసెంబర్ నెలలో జయభేరి సంస్థ ప్రారంభించే చిత్రంలో మురళీ-మోహన్ సరసన జయసుధ నాయిక అనంతరం జనవరి 14న శోభన్‌బాబు జన్మదినాన ప్రారంభించే ఈ సంస్థ తొలి భారీ చిత్రంలో శోభన్‌బాబు మురళీ-మోహన్, చంద్రమోహన్ సుహాసిని, సుమలత, తులసి, సత్యనారాయణ, గిరిబాబు ప్రభాకరరెడ్డి ప్రభృత హేమా హేమీలుంటారని నిర్మాణ సారధి కిశోర్ తెలిపారు

మోహన్‌బాబు చిత్రావళి

కంచర్ల పూర్ణ చంద్రరావు దర్శకత్వంలో యు సూర్యనారాయణబాబు నిర్మాతగా కె సి ఎన్ చంద్రశేఖర్ సమర్పించే పద్మావతి కంబైన్స్ సంచలనం చిత్రం తుది మెరుగులు దిద్దు-కుంటోంది


బి భాస్కరరావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో బి ఆర్ రెడ్డి నిర్మించిన శ్రీబి ఆర్ మూవీస్ గృహలక్ష్మి అతి త్వరలో విడుదలవుతోంది

పి చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో మోహన్‌బాబు నిర్మించే శ్రీలక్ష్మి ప్రసన్న పిక్చర్స్ రగిలేగుండెలు చిత్ర నిర్మాణం చురుకుగా సాగుతోంది

కె ఎస్ ఆర్ దాస్ దర్శకత్వంలో కే సుకుమార్ నిర్మించే సుకుమార్ ఆర్ట్స్ పిక్చర్స్ నేరస్థుడు బి భాస్కరరావు దర్శకత్వంలో జి రాజేశ్వరి నిర్మాతగా జి ఆర్ కె రాజు సమర్పించే శ్రీ లక్ష్మి పిక్చర్స్ తొలి చిత్రం ప్రారంభమైంది బి భాస్కరరావు, దర్శకత్వంలో ఆర్ సురేష్‌రెడ్డి నిర్మాతగా ఆర్ వి గురుపాదం సమర్పించే గోదాలయా ఆర్ట్స్ పిక్చర్స్ చిత్రం షూటింగ్ అక్టోబర్ 11 నుంచి నెలాఖరుకు పూర్తవుతుంది


ధవళ దర్శకత్వంలో మాదాల "ఎర్ర మట్టి"

మా నవతరం పిక్చర్స్ 'యువతరం కదిలింది, ఎర్ర మల్లెలు, విప్లవ శంఖం ప్రజా శక్తి స్వరాజ్యం జనం – మనం చిత్రాలు ప్రతిదీ విప్లవాత్మక మైనవే అయినా ప్రతి చిత్రమూ ఒకదాని కొకటి సంబంధం లేని ప్రత్యేక కథా చిత్రమన్న విషయం అందరూ ఎరిగినదే చైతన్యం అంతర్లీనంగా ఉంటూ మరింత జన రంజకంగా ఉంటుంది ఇకపోతే, మా మొదటి రెండు చిత్రాలకూ డెరెక్ట్ చేసిన దవళ సత్యం ఎర్ర మట్టి చిత్రానికి డైరెక్టరు అక్టోబర్‌లో పాటలు రికార్డ్ చేసి నవంబర్‌లో షూటింగ్ మొద-లెడుతున్నాం అన్నారు మాదాల రంగారావు డిసెంబర్‌లో చిత్రీకరణ ముగిసే ఎర్ర మట్టి చిత్రానికి ఎం జి రామారావు సంభాషణలు, పార్థ-సారది సంగీతం ఆర్ రామారావు ఛాయ తెర వెనుక హంగులు





"ఓటుకి సెలవివ్వండి" శరత్‌బాబు

స్వప్న, సరిత, చంద్రమోహన్, "కాంచనగంగ"



చిత్ర, నరేష్, అనితారెడ్డి, "శ్రీవారి శోభనం"





"మూడిళ్ల ముచ్చట"లో గొల్లపూడి, అశ్విని

"మూడిళ్ల ముచ్చట"

ఒక ఇంట్లో మూడు వాటాల్లో మూడు కుటుంబాలు ఉంటాయి నిజాయితీగా ఉండాలనుకునే ఒక ఉద్యోగిని అత్యాశాపరురాలైన బార్య అధికారం చెలాయిస్తుండడంవల్ల అతను లంచాలకు అలవాటు పడతాడు ఆ పాత్రలు నేను తులసి ధరించాం బాల్యం నుంచే బాద్యతలు మోస్తూ, నీతి నిజాయితీతో బ్రతుకుతూ తన చెల్లెలి పెళ్లికోసం యత్నిస్తూ పగటి కలలు కనే ఓ సామాన్య ఉద్యోగిగా చంద్రమోహన్, అతని బార్యగా అరుణ నటించారు జీవితంలో జరిగిన ఓ దారుణాన్ని మర్చిపోడానికి అహర్నిశలూ మద్యం సేవిస్తూ ఇంటి అద్దెను కూడా ఇవ్వలేకపోయిన మద్యతరగతి కుటుంబీకుడుగా హరనాధరావు, అతని బార్యగా జానకి నటించారు ఈ మూడు జంటలూ ఏ విధంగా జీవిస్తున్నా, చంద్రమోహన్ చెల్లెలి వివాహ

"కిలాడి దొంగలు" మురళీమోహన్, ప్రభ



సమస్యను పరిష్కరించడానికి మాత్రం కలిసి కట్టుగా నిలబడతారు మద్యతరగతి కటుంబాలలో పెళ్లి కొడుకువైపువారు పెట్టే యాతనలు ఇన్నీ అన్నీ కావు ధనంకన్నా మానవత్వం ప్రదాన పాత్ర వహించిననాడు అనేక సాంఘిక సమస్యలు సమసిపోతాయనే సందేశాన్ని పుష్కలంగా హాస్యాన్ని జోడించి రూపొందించాం, అన్నారు కోడి రామకృష్ణ ఈయన కద స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో వాకాటి సూర్యకాంతమ్మ, జాస్తి కవిత నిర్మించిన లలిత కళాంజలివారి మూడిళ్ల ముచ్చట చిత్రంలో అశ్విని, గొల్లపూడి, పి ఎల్ నారాయణ, పి ఆర్ వరలక్ష్మి, జయ, హనుమాన్‌రెడ్డి, చిడతల అప్పారావు, సాగర్ ఇతర పాత్రలు దరించారు హర్‌నాధరావు మాటలు సి నారాయణరెడ్డి పాటలు, జె వి రాఘవులు సంగీతం, పి లక్ష్మణ్ చాయ, కనకేశ్వరరావు సహదర్శకత్వం, తోట రామకృష్ణ సహకార దర్శకత్వం, శ్రీధర్ ప్రొడక్షన్‌తో ఎం శ్యామలారెడ్డి సమర్పిస్తున్నారీ చిత్రాన్ని □


శ్రీ విజయరామ కంబైన్స్
నిర్మాత
అట్లూరి తులసీదాస్
దర్శకత్వం
ఎ.మోహన గాంధి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్
ఎ.సారథి
చక్రవర్తి • పరుచూరి బ్రదర్స్ • ప్రసాద్‌బాబు • గౌతమ్‌రాజు • జూడోరత్నం

సీరియల్

కాగితప్పు పడవలు

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

ఇక్కడ ఒక వింత ఏమిటంటే ఆమె పుట్టింటివారు బహు బీదవారు ఆమె తండ్రి ఎలిమెంటరీ స్కూలు మాస్టరు పైసా ఆస్తిలేదు ఆమె రూపసి కాబట్టి పైసా కట్నం లేకుండా నరసింహం చేసుకున్నాడు నరసింహం తల్లి-దండ్రులు కాస్త ఉన్నవాళ్ళే ఇప్పుడు కామాక్షమ్మకున్న ఐశ్వర్యంమంత భర్తవల్ల సంప్రాప్తమయినదే కాని ఆమెకు భర్తంటే ఇసుమంతైనా గౌరవంలేదు ఇద్దరు కుమార్తెలకు గౌరవంగా డబ్బు ఖర్చుచేసి డాబుగా పెద్ద సంబందాలుచేసి పంపించింది కొడుకు లిద్దరు పెద్దవాడు మోహనరావు రెండవవాడు ఇంకా కాలేజిలో చదువుతున్నాడు ఆమె సాయిబాబా భక్తు-రాలు పదేళ్ళయి భర్తమీదగాని పిల్లలమీదగాని కోపంగాని లొసుగుగాని కల్గగానే పుట్టపర్తి వెళ్ళిపోయి అక్కడ ప్రశాంత నిలయంలో శాంతికోసం తాపత్రయ పడుతుంది అందుకే చాలమంది అతడ్ని పాపం నరసింహంగారు అంటారు

అమ్మగారు! నేను స్థోమత లేనివాణ్ని మీరు దయచేసి నేను ఇవ్వగల్గిన కట్నానికి ఒప్పుకోమని ప్రార్థిస్తున్నా, చాల వినయంగ జనార్ధనయ్య ప్రాదేయ పడ్డాడు

రామారావుకు మనస్సులో ఉక్రోషంగనున్న పరిస్థితిని విషమించనీయ-డానికి మనసొప్పక ఊరకుండిపోయేడు

అలా వీల్లేదండి పదిహేనువేలు, ఇరవైవేలు కట్నమిస్తామని మా చుట్టూ తిరుగుతుంటే ఏ ముఖం పెట్టుకుని అయిదువేలకి ఒప్పుకోమన్నారు - మీరే చెప్పండి

అమ్మగారు -- అలా అనేయకండి, మళ్ళీ బ్రతిమలాడేడు

జరిగిన కథ-3 : మోహనరావు రామారావు చెల్లెలు పార్వతిని పెళ్ళి చేసుకొంటానని జనార్ధనయ్య దంపతులకు చెప్తాడు

కామాక్షమ్మ భర్తగాని కొడుకుగాని జోక్యం కల్గించుకోలేదు రామారావు మోహనరావు వైపు చూచేడు రామారావుని తొందర పడొద్దని మోహనరావు సౌంజ్ఞ చేసేడు

సరే అబ్బాయి మీ అమ్మాయిని ఇష్టపడ్డాడు గనుక పదివేల కట్నంకు ఒప్పుకొంటున్నాను ఇంతకు నేను మా వారు అమ్మాయిని చూడాలి మేము అమ్మాయిని నచ్చిన తరువాతే ఈ పెండ్లి జరగవచ్చు కట్నం గురించి మరో మాట వినదల్చుకోలేదు అని కామాక్షమ్మ లోనికి వెళ్ళిపోయింది

ఏం మాట్లాడడానికి తోచక జనార్ధనయ్య తిరుగుముఖం పట్టాడు మోహనరావు తరువాత తల్లిదండ్రులకు నచ్చజెప్పి ఉత్తరం వ్రాయిస్తా-నన్నాడు

ఏం రామారావుగారు అలా ఉన్నారు?

జీవితం కొందరికి వడ్డించిన విస్తరి అయితే మరి కొందరికి పుల్లిస్తరాకె మీకు తెలుసునో లేదో గాని

ముఖ్యంగ నాకు తెలుసునండి మీరు ఒకసారి మా ఇంటికి వస్తే మీకే తెలుస్తుంది

నిజమే – అందుకే మనిద్దరం యిలా రోజు ఈ బండిలో కలుస్తున్నాం

అది సరే – మరి జరిగిందేమిటి?

ఏమున్నాయి సంసార గొడవ చెల్లెలుకి ఒక సంబంధం కుదిరింది అనుకున్నాంగాని ఆదిలోనే జారిపోయింది అబ్బాయి ఇష్టపడ్డాడు – బ్రతికి పోయేం అనుకున్నాం గాని అతడి తల్లికి పదివేల కట్నం కావాలి మా దగ్గర అయిదువేలకన్న ఎక్కువలేదు ఇదీ కథ!

పోనీ సంబంధం మంచిదయితే ఎక్కడైన అప్పుచేసి తెస్తే

బాగుంటుంది ఒక్కర్తే చెల్లెలయితే ఆపనే చేసుందుము గాని ఇంకా ఇద్దరున్నారు వాళ్ళగతేమిటి? అంతా ఊడ్చి ఒక్కదానికే పెండ్లిచేస్తే ఆ అప్పులు తీర్చేదెట్లా? మీకు మరోసారి తీరుబాటుగ మా ఇంటి చరిత్ర చెప్పాలి

జయలక్ష్మి విరక్తిగ నవ్వింది చెప్పి చెప్పి తనకే చెప్పాలి తనింటి చరిత్ర వింటే అతడి చరిత్రను చెప్పడానికి సాహసించడు అనుకుంది రామారావు ఆఫీసులో పని చేస్తున్నాడేగాని అతడి దృష్టంతా పార్వతి వివాహంపైనే ఏం చేయాలో తోచడంలేదు

పదిరోజుల తరువాత –

ఏం రామారావుగారు చాల ఉత్సాహంగా ఉన్నారు

జీవితం ఒకొక్కప్పుడు నందన వనంగ తోస్తుంది

అబ్బో! ఏ మానందన వనం – ఏమా కథ?

అవాళ బండీ కాస్త జన సమ్మర్దంగానే ఉంది

చాల విషయాలు మీకు నేను చెప్పాలి ఇవాళ మధ్యాహ్నం మీకు తలనొప్పి వస్తుందా?

అవసరముంటే వస్తుంది

గుడ్! నాకు సరిగ్గా రెండు గంటలకు తలనొప్పి వస్తుంది మీలా అప్పుడు హాఫ్‌డే లీవ్ తీసుకుందాం మీరు పోలీసు స్టేషను ఎదురుగా నున్న బస్సుస్టాపుకు వచ్చేయండి నేను అక్కడ మీకోసం వెయిట్ చేస్తా

జయలక్ష్మి కూతూహలంగ అతడి ముఖంలోకి ఓసారి చూసింది చిరు నవ్వుతో నున్న అతడి చూపును గమనించగానే కాదనలేకపోయింది

మద్యాహ్నం అనుకున్న ప్రకారం ఇద్దరు బస్సుస్టాండులో కలుసుకుని బస్సులో జగదాంబ జంక్షనుకు పోయేరు అక్కడ ఓ హోటలుకి టిపిను చేయడానికి వెళ్ళేరు చాల ఉషారుగ రామారావు స్వీట్సుకి ఆర్డరిచ్చేడు

వద్దండి – అనవసరంగ ముప్పావలా దండుగ నాకు స్వీట్సుంటే ఇష్టముండదు – ప్లీజు

సరే – రెండు మసాలా దోసె తీసుకునిరా అని ఆర్డరిచ్చేడు

టిఫిను కాఫీ అయ్యేక జగదాంబ సినిమా హాలుకి చేరేరు ఆనాడు వేర్ ఈగిల్స్ డేర్ అన్న సినిమా ఆడుతుంది ఇంకా ఇరవై నిముషాలుండనగ టిక్కెట్లు ఇచ్చేరు ఇద్దరు హాలులోకిపోయి ఓ మూల కూర్చున్నారు చుట్టు ఎవ్వరూ లేరు

ఈ మధ్యాహ్నం మనలాంటి వాళ్ళు మాట్లాడుకుందుకు ఇదే అనువైన స్థలం బీచికి ఈ ఎండలో పోలేము కదా

ఇంతకీ సంగతి చెప్పండి

ఆగండి జయలక్ష్మిగారు – వెంటనే చెప్పేస్తే సస్పెన్స్‌పోతుంది

సరే – సస్పెన్సుతోనే చెప్పండిగాని నాదో అభ్యంతరం

ఏమిటది? రామారావు ఆశ్చర్యపోయేడు

మీరు నేను కలిసి ఎన్నాళ్ళయింది?

అయిదు నెలలు అవుతుంది



చూడండి రామారావుగారు – నాకు ఇన్ని సంవత్సరాలైంది ఒక ఆడ స్నేహితురాలు గాని, మొగాడుగాని లేడు నేను చాల ఒంటరి దాన్ని దానికి కారణం బహుశా నా సిగ్గే కావచ్చు చొరవలేక పోవడమే కావచ్చు లేకపోతే నా మనస్తత్వమే అంతకావచ్చు ఏ మయితేనేం నేను ఒంటరిదాన్నే మీరు నేను పరిచయమైననాటినుండి మంచి స్నేహితులమైనాము మీతో నాకు ఎటువంటి జంకులేదు మీరు అంతేననుకుంటాను –

అవునండి – మనిద్దరం బర్డ్స్ ఆఫ్ ది సేమ్ ఫెదర్ నేను మీలా వంటరివాణ్నే నాకు సిగ్గులేదు గాని నాకెవరితోను చనువుగా ప్రవర్తించడానికి మనస్కరించదు నాకు ఆ తీరుబాటు ఉబ్బుల్లేవు మీరు పరిచయమైనప్పటినుండి మీరు నాకు ఎన్నో సంవత్సరాలనుంచ తెల్సినవాళ్లని మీతో నా నిబంధనలు కూడవని మీకు మరింత సన్నిహితవౌదామని మీకు నా కష్ట సుఖాలు చెప్పుకుని నా వంటరితనాన్ని పోగొట్టుకుందామనే భావన కల్గింది నేననుకున్నట్లుగానే మీరు నాకు మంచి స్నేహితులయ్యారు

కాగితపు పడవలు

సంతోషం - అట్లాంటప్పుడు మీరు నన్ను జయలక్ష్మిగారు అని మీరు అండి అని పిలవడం నాకు చాల ఎబ్బెట్టుగా ఉంది మనిద్దరి మధ్యన ఇంకా ఏదో అగాదం ఉన్నట్లు బావన కల్గుతుంది నేను మీతో సరిసమానురాలను అవునా కాదా?

అవును

అయితే నువ్వు అని నన్ను అనండి – మీరు 'అండి అనకండి '

సరే అలాగే – పేరు కూడ పొట్టిచేసి జయ అంటాను మీకేమి అబ్యంతరం లేదు కదా?

మీకెలాపిలుస్తే నేను అప్తురాలలా తడ్తానో అలాగే పిలవండి

ఓ కె – గాని నాకో అబ్యంతరముంది

ఏమిటి?

మీరు చెప్పిన అభ్యంతరాలన్ని నా విషయంలోను వర్తిస్తాయి అందుకే మీరు నన్ను నువ్వు అని రామం అని సంబోదించాలి అప్పుడు మీరు నన్ను అప్తుడిగ స్వీకరించినట్లు నేను బావిస్తా

ఆడదాన్ని కదా – నాకు ఇబ్బందిగా ఉంటుందండి పైగా ఏదో అసహజంగ కూడ ఉంటుంది

గోంగూర! – అట్లాంటిదేమిలేదు మీరు నేను సమానులమని మీరే ఒప్పుకున్నారు అలా నువ్వు – రామం, అని చూడండి నేను ఎంతో సన్నిహితుడిగ అప్పుడు మీకేతోస్తుంది

అలాగే కానీ ఓ చిన్న ఎమెండుమెంటు

చెప్పండి

రామం అని పిలవను – రామారావు అనే అంటాను

సరే – గాని ఇద్దరం ఇంకా అండీ అనే అంటున్నాము

వెంటనే స్విచ్చి వేసినట్లు మార్చేయలేం కదండి – క్రమేపి అలవాటు పడదాం నేను రేపటినుండి తప్పకుండ ఏకవచనంలోకి వస్తా మీరే ఆశ్చర్య-పోతారు బండా ఎక్కగానే హలో రామారావు – హౌడుయుడు, అంటా

వెరీగుడ్

మీరు ఏకవచన ప్రయోగం ఇవాళనుండే చేయండి

సరే జయా!

వెరీ వెరీ గుడ్!

ఇద్దరు హాయిగ నవ్వుకున్నారు

అసలు కద చెప్పెనేలేదు

మరచే పోయేను మా చెల్లెలుకు తప్పిపోయిందనుకున్న సంబంధం కుదిరింది నిన్ననే వాళ్ళ దగ్గర్నుండి ఉత్తరం వచ్చింది వాళ్ళమ్మ పదివేలు కట్నమిస్తేగాని పిల్లని చూడమని పట్టుపడ్తే ఆ పెండ్లి కొడుకు చేసుకుంటే మా చెల్లెల్నే చేసుకుంటా లేకుంటే ఎవర్నీ చేసుకోనని పంతం పట్టేడట ఆఖరికి వాళ్ళమ్మగారు గద్దెదిగి ఒప్పుకుని పిల్లని విశాఖపట్నం ఎల్లుండ తెచ్చి చూపమన్నారు వాళ్ళకు విశాఖపట్నంలో ఏదో పనుంది వాళ్ళ బంధువు లింటికి వస్తారట ద్వారకానగర్‌లో ఉన్న వాళ్ళ బంధువుల యడ్రసు ఇచ్చేరు చూసేవా లవ్ వన్ ఓవర్ ది మనీ

మీతోబాటు నాకు సంతోషంగ ఉందండ ఈ గడ్డు రోజుల్లో ఒకమ్మాయికి పెండ్లి కుదిరిందన్న వార్తకన్న శుభమైన, ఆనందదాయకమైన విషయం మరొకటి లేదు

ఇంతలో సినిమా మొదలైంది వాళ్ళు మాటలు మానేసి శ్రద్ధగా సినిమా చూడడం మొదలెట్టేరు మళ్ళీ ఇంటర్‌వెల్‌లో మాటలు మొదలెట్టేరు

జయా!

ఊఁ

జయా! ఈ ఆదివారం మా ఇంటికోసారి రా మా వాళ్ళందర్కి నిన్ను

పరిచయం చేస్తాను "

"ఏమని?" – జయలక్ష్మి గుండె వడ కాస్త వేగాన్ని పుంజుకుంది

"నా స్నేహితురాలని"

"ఈ ఆదివారం నా కింట్లో కాస్త పనుంది – మరుసటి ఆదివారం తప్పక వస్తాను "

"చాల థాంక్సు – నేను రెండు రోజులు ముందుగానే నీకు జ్ఞాపకం చేస్తావ్"

కాస్సేపు జయలక్ష్మి ఆలోచించింది

"రామారావుగారు! మీరో పని చెయ్యండి మరుసటి ఆదివారం మీరు పాసింజరులో కొత్తవలస రండి ప్రొద్దున్న మా ఇంటికి నేను స్టేషనుకు వచ్చి తీసుకుని వెళ్తాను మా ఇంట్లో మీరు భోజనం చేయాలి నేను స్వయంగా మీకు వండిపెడ్తాను భోజనం చేసేక ఇద్దరం బస్సులో మీ ఊరు వెళ్దాం "

జయలక్ష్మి చూపుతున్న ఆప్యాయతకి రామారావు చలించిపోయేడు జయలక్ష్మి చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు

"జయా! నేను మీ ఇంట్లో భోజనం చేస్తే నీకు సంతోషమా?"

"అవునండి – మీకు వండి, వడ్డించాలని నాకు కోరిక నా మాటను కాదనకండి మీరు తప్పక వస్తారు కదా," జయలక్ష్మి గొంతుకలోని అనురక్తిని రామారావు గ్రహించేడు

తప్పకుండా వస్తాను. భోజనం పెడ్తానంటే కాదంటానా అంతటి అదృష్టం నాకు కల్గుతోందిగాని ఇతరులకు కావాలనుకున్నా కులుగుతుందా "

జయలక్ష్మి హృదయం ఆనందంతో నిండిపోయింది రామారావులాంటి సహృదయుణ్ని స్నేహితుడిగా పొందినందుకు తనూ చాల అదృష్టవంతురాలనుకుంది ఈ స్నేహం ఇలాగే పెంపొంది మొగ్గ తొడిగి వికసించుతే బావుణ్ను ఇద్దరి హృదయాలు తేలికయేయి ఏదో అనిర్వచనీయమైన సంతృప్తి కల్గింది ఇద్దరికి ఒంటరితనంపోయి ఓ రక్షణ, ఓ ఆధారం కల్గినట్లు తోచింది ఒకరి చెయ్యి మరొకరి చేతిలో నుండడంతో ఒకరి బరువు బాధ్యతలు మరొకరు స్వీకరించి నట్లుంది అదే వాళ్లిరువురికి కొంత ధైర్యాన్నిచ్చింది

సినీమా అయిపోయిన తరువాత మరేమీ మాటలు లేక ఇద్దరు కలసి బస్సెక్కి స్టేషనుకు చేరుకున్నాను

మూడు రోజులు గడిచేయి. అనాడు ట్రియిన్‌లో మళ్లీ కలిసేరు

"హలో రామారావు! హౌడుయుడు?"అని వస్తున్న నవ్వును అదిమి పట్టి జయలక్ష్మి రామారావును పలకరించింది

"క్వయిట్ వెల్ – థ్యాంక్యు", చిరునవ్వుతో జవాబిచ్చేడు ఎదురుగ సీటు ఖాళీగా ఉంటే వచ్చి జయలక్ష్మి కూర్చుంది

"ఎనీ – న్యూస్," స్నేహంగ అడిగింది

"హేపీ న్యూస్

ఎలా?"

నేను మా నాన్నగారు, అమ్మ మా చెల్లెల్ని తీసుకుని ద్వారకానగర్‌కి వాళ్ల బందువులింటికి వెళ్ళేం అక్కడ అబ్బాయి తల్లిదండ్రులు, వాళ్ల బంధువులు చూచేరు పిల్లను ఓకె చేసేరు మేము ఇవ్వగల్గిన కట్నానికే ఒప్పుకున్నారు త్వరలో ముహూర్తం పెట్టి కబురంపమన్నారు అదీ విషయం నిన్ననే అబ్బాయి మోహనరావునుంచి ఉత్తరం వచ్చింది ఎంత త్వరలో ముహూర్తం కుదిరితే అంతమంచిదని లేకుంటే మరోమంచి అంటే పదివేలకుపైన కట్నమిస్తామన్న సంబంధం వస్తే వాళ్ల అమ్మగారు మనసు మార్చుకుని మళ్లీ గొడవచేస్తుందని

"అదేంకాదు – ఆ అబ్బాయికి తొందరగ ఉన్నట్లుంది. ఎంతవేగం కాపురం పెడ్దామా అని, ఆరిందాలా నవ్వుతూ అంది జయలక్ష్మి

తెలుగు సానెట్లు-2

ఫలసిద్ధి

ఎంత అబద్ధం చెప్పారు కవులు నాకు ?
సూర్యవసన చేలాంచలంతో
మృదు శీతాల హృదయిని పద్మిని ముడి వడిందన్నారు...
గచ్ఛత్ సౌందర్య భూమిక దేహయష్టిని
ఛాయానశ్వర స్వరూపమన్నారు ..
ఎన్నెన్ని అబద్ధాలు చెప్పారు కవులు నాకు?
మోహన వీణా నాదంతో జ్యోత్స్నా పీయూషం
కురుస్తుందన్నారు-
వాంఛామయ వన వాటికలో ఆశలు కుసుమిస్తాయన్నారు-
ఎంత అబద్ధం చెప్పారు కవులు నాకు?
నిరంతర పరిశ్రమాభిన్నత యే తప్ప
యత్న సాఫల్య సిద్ధి ఎక్కడ లభిస్తుంది బ్రతుకుల్లో?
క్షణాల మృషాకాల శకలాల అతుకుల్లో?

–సోమసుందర్

మాకే మంచిది – వచ్చేనెల పెండ్లి చేద్దామనుకుంటున్నాము జయలక్ష్మి! పెండ్లిలో సహాయం చేయాలి

"తప్పకుండ – నీకు తెలుసునో లేదోగాని నేను వడ్డనలో ఎక్సపర్ట్‌ని పదిమందికి వండినవంటను నేను నూరు మందికి వడ్డించగలను

అవును – తరువాత వాళ్లంత ఏ హోటలుకో వెళ్లి భోజనం చేయాలి ఇద్దరు హాయిగ నవ్వుకున్నారు

ఓ పది రోజుల తరువాత ఆదివారంనాడు ప్రొద్దున్న ట్రయినులో రామారావు కొత్తవలస వచ్చేడు బయలుదేరుతున్నప్పుడు ఇంట్లో తల్లికి చెప్పేడు –


అమ్మా నాకోసం వంటచేయకు నేను కొత్తవలస వెళ్తున్నాను అక్కడ నా స్నేహితు లింట్లో భోజనం చేసి వస్తాను "

రామారావు ఈ మాటలు చెప్తున్నప్పుడు పెద్ద చెల్లెళ్లిద్దరు అక్కడే ఉన్నారు రామారావు ఈమాటలు అంటున్నప్పుడు అతడు పడుతున్న సిగ్గును వాళ్ళు గమనించేరు ఇందులో ఏదో కుంభకోణం ఉందని వాళ్ళు గ్రహించేరు పార్వతి అడిగింది – అన్నయ్యా! స్నేహితు లింట్లో అంటే ఆడ స్నేహితులా, మగస్నేహితులా?

మా ప్రక్క ఆఫీసులో పని చేస్తున్న జయలక్ష్మి గారింట్లో భోజనంకు వెళ్తున్న అని ఒక్కసారి ధైర్యం తెచ్చుకుని చెప్పేసేడు

వాళ్లందరు ఆశ్చర్యంతో, అనుమానంతో రామారావుని చూచేరు ఇంకా అక్కడే ఉంటే ఏవేవో ప్రశ్నలువేసి తికమక పెడ్తారని రామారావు స్టేషనుకి వెళ్లిపోయేడు

కొత్తవలస చేరగానే ప్లాట్‌ఫారమ్ మీద వేచివున్న జయలక్ష్మిని చూచేడు జయలక్ష్మి ఓ చక్కని ఫుల్‌వాయిల్ చీరను కట్టుకుంది లేత గులాబి రంగు చీరపైన తెల్లటి చికెన్ వాయిల్ రవిక కట్టుకుంది తలలో గులాబి రంగులోనున్న వాడాంబరాల చండను పెట్టుకుంది ముస్తాబులో ప్రత్యేక శ్రద్ధను చూపింది సాధారణంగ ఆఫీసుకు పోతున్నప్పుడు పువ్వులు పెట్టుకోదు ఇంతగా ముస్తాబు అవదు నీటుగ తయారై మాత్రం పోతుంది ఈనాడు



ఎస్. ఆర్ – మద్రాస్

నావయస్సు 16 సంవత్సరములు నేను 2 సంవత్సరములనుండి ఎక్కువగా వక్కపొడి, బియ్యము తింటున్నాను దీనివలన ప్రాణాపాయమ్మైన వ్యాధి ఏదైనా వస్తుందా? వక్కపొడి 'ఎక్కువ తినటంవలన కాన్సర్ వస్తుందంటున్నారు నిజమేనా?

★ పైవన్నీ నిరూపింపబడని విషయాలు ఏదైనా అతిగా చేయటం ప్రమాదమే!

టి. ఐ. ఆర్. – సిహెచ్. పేట

నాకు, నీరసంగా వుండటం వలన డాక్టరు సలహాపై 'న్యూరో బియన్ ఫోర్ట్' మాత్రలు రోజుకు రెండు వేసుకుంటున్నాను అప్పటి నుండి నాకు మూత్రంలో న్యూరోబియాన్‌ఫోర్ట్ వాసన వస్తున్నది దీన్ని గురించి నేను ఒక కాంపౌండర్‌ని అడుగగా మన శరీరములో కావలసినన్ని విటమిన్లు సమకూర్చినాక మిగిలిన మందులు మూత్రం ద్వారా బయటకు వస్తాయని చెప్పారు ఇది ఎంత వరకు నిజం?

★ వారు చెప్పింది అక్షరాలా నిజమే!

ఐ.ఎస్.ఆర్. – కావూరివారిపాలెం

నాకు 5 సంవత్సరముల వయస్సు వున్నప్పుడు ఎడమకాలుకి గడ్డలు లేచినవట ఎడమ కాలు తొడ వెనుక భాగంలో ఆపరేషన్ చేసారు ఇప్పుడు నా వయస్సు 18 సంవత్సరములు 5, 6 నెలల నుండి ఎడమ కాలు కుడి కాలుకంటే సన్నముగా వుంటుంది పొడవులో తేడా కనిపిస్తున్నది కుడి కాలు తొడ కంటె ఎడమ కాలు తొడ 5 సెం.మీ చుట్టుకొలతలో తేడా వుంటుంది నేను రోజూ సుమారు 2 మైళ్ళు నడుస్తాను నడిచేటప్పుడు ఎడమకాలు, కుడి కాలు కంటే సత్తువ తక్కువగా వుండి, కుడ కాలు అడుగు పడేంత ముందుగా ఎడమకాలు అడుగు పడదు ఎడమకాలు లోపలి నరము కొంచెం నెప్పిగాను, మంటగానూ వుంటుంది రోజులు గడిచే కొలదీ ఎడమకాలు సత్తువ తక్కువగా వుండి సన్నగా వుంటుంది

★ మీరు ఆర్థోపెడిక్ డాక్టర్లని కలిసి వారి పరీక్షానంతరం ఫిజియోతేరపిస్టుల దగ్గర వ్యాయామ విధానాలను నేర్చుకొని వాటిని క్రమబద్ధంగా అమలు జరుపవలసి ఉంటుంది □

కాగితపు పడవలు

ప్రత్యేక దినం అని జయలక్ష్మికి తెల్సు

జయలక్ష్మి ఆ ముందటి రోజునే వాళ్ళక్క కమలమ్మకు చెప్పింది

"అక్కా! నువ్వు మరోలాగనుకోకపోతే నేను నీకో విషయం చెప్దామనుకుంటున్నాను కమలమ్మ కాస్త సందేహ దృక్కులతో చూచింది

చెప్పవే – ఏమిటి సంగతి? ఎందుకీ ఉపోద్ఘాతం?

"మరేంలేదు రేపు నా స్నేహితుడు రామారావుగార్ని భోజనానికి పిలచేను అతను వస్తారు అంతే, అని తేలికగ నవ్వేసింది

భోజనానికి ఏమేమి పిండివంటలు చెయ్యమన్నావు? నవ్వుతూ అంత తేలికగానే ప్రశ్నించింది

పిండివంటలేమి అక్కరలేదే మామూలు వంటలే కందిపప్పు పప్పు, వంకాయ ఎండుఖారం, కొబ్బరికాయ పచ్చడి, టమాటో పులుసు, కాస్త బంగాళ దుంప వేపుడు కూర – అంతే నేను నీకు వంటలో సహాయం చేస్తాలే

సరే – గాని ఏదో స్వీటు కూడలేకపోతే భోజనం బాగుండదు అందుకే సేమియా పాయసం కూడ చేస్తాను – ఏం?

అవును – బాగుంటుంది అలాగే చెయ్యి

అబ్బా! ఎంత సుళువుగ, ఏ అవాంతరం, ఏ అడ్డు ప్రశ్నలు లేకుండ ఈ ప్రస్తావన జరిగిపోయింది, అని తనకుతానే చెప్పుకుని సంతోషంగ లేవబోయింది కమలమ్మ చటక్కున జయలక్ష్మి చేతిని పట్టుకుని వంటింట్లో కూర్చోబెట్టింది

కూర్చో వెళ్ళువుగాని – ఎందుకా తొందర?"

చేసేదేమి లేక గునుస్తు జయలక్ష్మి కూర్చుంది

ఇప్పుడు చెప్పు – అసలు కథ "

కథ ఏమీలేదే అక్కా

"పోనీ కథానిక ఉంటే అదే చెప్పు ఎవరా అబ్బాయి?

ఎలా చెప్పడమా అని గాభరా పడుతున్న జయలక్ష్మికి ప్రశ్నలకు జవాబు చెప్పడం సుళువని తోచింది

మా ప్రక్క ఆఫీసులో అంటే టెలిఫోను ఆఫీసులో క్లర్కుగ పని చేస్తున్నాడు

"వాళ్ళదే ఊరు – మన వర్ణమేనా?"

వాళ్ళది కంటకాపల్లి – మనవాళ్ళే

ఎన్నాళ్ళయింది ఈ పరిచయం – ఎంతవరకు పోయింది ఈ నేస్తం?" జయలక్ష్మి ఇప్పుడు ఉత్సాహంగ, కొంత గర్వంగ చెప్పగల్గింది జవాబు

"రామారావుగారు చాల మంచి వారక్కా ఈనాటి వాళ్ళలా చొరవగ ఉండడు చాల సౌమ్యుడు మంచి స్నేహితుడు, అభిమాని కంటకాపల్లినుండి రోజూ నాతో ఈ పాసింజరు బండిలో విశాఖపట్నంకు వస్తుంటాడు ఆరునెలలైంది నాకీ మంచి స్నేహితుడు దొరకి నువ్వే చూస్తావుగ ఎంత మంచివాడో మా స్నేహంలో ఏ కల్మషంలేదు అక్కయ్య

కమలమ్మ, ఈ మాటలు చెపుతున్నప్పుడు జయలక్ష్మి కండ్లలోని ఆ మెరుపు ఆ మాటలలోని ఆ ఆవేశం, ఆ ముఖంలో ఆ ఆనందపు ఛాయలు చూసింది చాల సంతృప్తి చెందింది స్నేహానికి ఉన్న విలువ, ప్రేమకులేదు అట్లాంటి చక్కని స్నేహాన్ని జయలక్ష్మి పొందినందుకు కమలమ్మకు తృప్తిగానే ఉంది కమలమ్మకు తెల్సు జయలక్ష్మి ఈ సంసార భారాన్ని మోస్తూ వంటరిదైపోయిందని ఇప్పుడు ఆమె ముఖంలో ఓ కొత్త తేజస్సు, ఓ కొత్త అందం చూడగల్గింది

కమలమ్మ ఎంతో ప్రేమతో చెల్లెలి తల నిమిరి మనస్సులోనే ఆశీర్వదించింది జయలక్ష్మి సంతోషంతో అక్క చేతిని ముద్దులాడి చెంగున లేడిలా దుమికి బైటకు పోయింది

కమలమ్మ తరువాత తండ్రితో ఈ విషయాన్ని చెప్పి జయలక్ష్మి మార్గం సుగమనం చేసింది

(ఇంకా ఉంది)

బైద్యనాథ్

చ్యవన్‌ప్రాశ్ స్పెషల్




- శరీర కండరములను బలపరుచును. శక్తివంతముగా వేయును.
- శరీరమునకు శక్తిని ప్రసాదించి రోగ క్షమతను కలుగచేసి, పునరుజ్జీవనము కలుగ చేయును.
- దగ్గు, జలుబు మొదలగు శ్వాసకోశ వ్యాధులనుండి కాపాడును.
- పాండు, మరియు రాల్షియం తగ్గుదలలో అత్యంత ప్రయోజనకారిగా నుండును.
- సహజమైన వనమూలికలచే తయారు చేయబడి నందున సులభముగా జీర్ణమగును.

ఇప్పుడే
బాగా అందంగా పేక్
చేసినది
దొరుకుతుంది

కుటుంబాని కంతటికి
ఉత్తమమైన ఆయుర్వేద టానిక్

MAG/CHS 66T

పిల్లలు వారి మానసిక ప్రవృత్తులు



డాక్టర్ (శ్రీమతి) జయా నాగరాజు
మానసిక వేత్త

"అబ్బో మా పిల్లవాడు తెగ పెంకి.... భలే అల్లరి చేస్తాడు. వాళ్ళ బొమ్మ నసలు బ్రతకనీయడు.... వాళ్ళ అక్కను తన్నని రోజు లేదు...." అంటూ సగర్వంగా తమ పిల్లల గురించి చెప్పుకుపోతారు కొందరు తల్లులు. ఆ అల్లరిని అరికట్టకపోతే తొండ ముదిరి వూసరవెల్లి అవుతుందని అనుకోరు

మా పాప అస్సలు నిద్ర పోదండి ఒకటే గోల గుక్కపట్టి ఏడుస్తుంటుంది అని మరి కొంతమంది తల్లులు విసుగుకుంటారు పగలు పుట్టిన పిల్లలు రాత్రిళ్ళు పడుకోరని రాత్రి పుట్టిన పిల్లలు పగలు మారాం చేస్తారు మరేమి పరవాలేదు అని పుక్కిటి పురాణాలు చెప్తారు కొందరు అమ్మలక్కలు

అల్లరి పెంకితనం అనబడ యింకా ఎన్నో పేర్లతో వ్యవహరింపబడే ఈ పిల్లల మానసిక లక్షణం ఒక్కొక్కప్పుడు మెదడుకు పుట్టుకతో తగిలిన దెబ్బ మూలంగా సంక్రమించవచ్చును (మినిమల్ బ్రెయిన్ డామేజ్) కాని ఎక్కువ మంది పిల్లలలో పెంపక దోషం మూలంగా కలుగుతుంది ఈ పెంకి-తనం కారణం ఏమైనా ఈ పిల్లలు పట్టరాని

తల్లిదండ్రులు కంగారు పడి ఆ బిడ్డ ఎక్కువగా ఏడ్వకుండా చూచుకోవడమే కాకుండా వాడికి కావల-సినవన్నీ నిమిషాలమీద సమకూర్చుతూ ఏనాడూ కూడా, దేనికోసం కూడా, వాడు మారాం చెయ్య-కుండా వుండేటట్లు చూస్తారు దీనితో కోరింది కొండ-మీది కోతైనా, ఆకాశంలోని చందమామైనా తెచ్చి యిచ్చేవరకు మారం చేయడానికి అలవాటు పడతాడు లేదా గుక్కపట్టి వూపిరి ఆపడానికైనా అలవాటు పడి తనవారినంతా తన చుట్టూ ఆడిస్తాడు ఈ అలవాటు చిన్నతనం నుంచి అలవడి పెద్దవాడైన పిదప కూడా మరీ విపరీతంగా పరిణ-మిస్తుంది ఏకు మేకైనట్లు చిన్నప్పుడు శ్రీరామచంద్రుడు కూడా అల్లరి చేసి చందమామ కావాలన్నాడట మరి

పిల్లలు-అల్లరి

అల్లరి చేస్తుంటారు. (హైపర్ కినెసిస్) ఒకసారి చేసిన పని మరోసారి చేయక నిలకడగా వుండక, యిల్లంతా కలయ తిరుగుతూ ఎవ్వరూ కూడా వూహించని పనులు చేస్తూ చేతికందినవన్నీ పగుల-గొట్టుతూ నానా రభసా చేస్తారు వీరిని పట్టి-వుంచలేక తల్లి దండ్రులు నానా యాతనా పడ-తారు వాడు ఏ క్షణాన ఏం చేస్తాడో తెలియదు అని అంటూ వుంటారు

అకారణంగా పెద్ద పెట్టున ఏడ్వడం అడిగింది యివ్వకపోతే మారాం చేయడం చేతిలో వున్న-దేమైనా తీసుకుంటే గుక్క పెట్టి ఏడ్చి గుక్క తిప్పుకోకుండా వూపిరి పల్చడం ఆపి నీలంగా మారి-పోయి యింటిల్లపాటి కంగారు పడేలా చేస్తారు కొందరు పిల్లలు (బ్రీత్ హోల్డింగ్ స్పాసమ్స్) ఇది ఆరు నెలలనుంచి సుమారు రెండేండ్ల వరకూ జరగవచ్చు ఇట్లాంటి పరిస్థితులు వచ్చినప్పుడు



క్రిందపడి ద్రొల్లుతూ, నానా గోల చేస్తూ, కాళ్ళు చేతులు దబదబా కొట్టుకుంటారు మరికొందరు వద్దు నాయనా ఆపరా తండ్రీ దెబ్బ తగులు-తుంది అయ్యో పాపం అని సానుభూతి చూపితే ఈ నాటకం మరీ ఎక్కువై రక్తి కట్టుతుంది తారస్థాయి అందుకుంటుంది తాము చెప్పింది జరిగి పోవాలని, తాము అడిగింది కావాలని, తమదే పై చెయ్యిగా వుండాలని వేసే ఎత్తులివి (టెంపర్‌టాన్ ట్రమ్స్) తమ పని సాదించుకోడానికొక పథకం

అతి ముద్దు, గారాబం చేస్తూ, చిన్నతనంలో కాలు క్రింద పెట్టనివ్వకుండా చూచుకుంటూ, యింకా బిడ్డ నోటినుంచి మాట బయట పడకుండానే అన్నీ సమకూరుస్తూ, మరీ అపురూపంగా చూచు-కుంటే గుర్రాన్ని చెయబోతె గాడిదైనట్లు తయారవు-తుందీ వ్యవహారం ఇది ముఖ్యంగా నలుగురాడ పిల్లల తరువాత ఒక్కగా నొక్క మగ నలుసు కలగడం పున్నామ నరకం నుంచి వుద్ధరించే పుత్రుడు కదా అని వాడి నతిగారాబంగా పెంచు-కోవడం, వాడడిగిందంతా యిస్తూ వుండడం, చేయటంతో, నా అంతటివాడు లేడు అనే భావన వాడిలో కలిగి తానే చిన్న చక్రవర్తిలాగా దబా-

యింపుగా పెరుగుతాడు అందరినీ బెదరించి బ్రతుకుతాడు వేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుంటుంది ఈ తల్లి దండ్రుల పరిస్థితి

ఒక్కగా నొక్క నలుసు వాడినేమి అనకండి అని కొడుకును వెనక వేసుకు వచ్చే తల్లులు అయినా వాడిప్పుడేమి చేశాడని వాడిని దండిస్తారు అంటూ క్రమశిక్షణ యివ్వబోతున్న తండ్రి కడుపడి పిల్లవాడిని కట్టుదిట్టం చెయ్యనివ్వకపోవడం బడికి వెళ్ళనని మారం చేసే కొడుకును అక్కున చేర్చుకొని పోనీలే నాయన రేపెళ్ళుదువులే అంటూ పిల్లవాడిని సమర్ధించే వారు కొల్లలుగా వున్నప్పుడు మరి పిల్లలు అల్లరివారుగా రూపొందక మరేమవుతారు ?

గురి చూచి రాయితో కుక్కపిల్లను కొట్టి అది కుయ్యో మొర్రో అంటున్నా ఆ ఆగడాన్ని ఆపరు కొందరు ఏదో చంటాడు ఆడుకుంటున్నాడని సరిపెట్టుకుంటారు చూచీ చూడకుండా బొమ్మను కొట్టి పారిపోతే వాడివెంట సవాలక్ష తిట్లతో పరుగెత లేక ఆయాసంతో సతమతై పోతున్న ముసలావిడను చూచి పిల్లవాడి ఆకతాయితనానికి కోప్పడటం మానేసి చూచావా బామ్మా నీ మనమడు ఎంత పెంకివాడో నిన్ను ఆట పట్టిస్తున్నాడు అంటూ నవ్వుతారు మరికొక కోవకు చెందిన తల్లులు మిగతా పిల్లలతో ఉత్త పుణ్యానికి దెబ్బలాడ కొట్టి ఈ దెబ్బలాటను ఇంటి మీదకు తెస్తే తమ పిల్లల తప్పులు ఎంచక వాడిని సమర్థిస్తారు కొందరు తమ పిల్లవాడు చాలా మంచివాడు అమాయకుడు ప్రక్క యింటి బాబిగాడే అల్లరి వెదవ అని అంటూ వుంటే తమ బాబు చేసిన ప్రతీ పనిని పనిగట్టుకొని మంచి పనిగా వర్ణిస్తారు దీనితో తాను చేస్తున్న పనులు మంచివనుకొని దానిని పదే పదే చేయడం నేర్చుకుంటాడు అల్లరి చేయడమే తన జీవితలక్ష్యం క్రింద ఎంచుతాడు బడిలో మాస్టర్లను ఏడిపించి పలక లాగి పొడుం డబ్బా దాచేసి పేక బెత్తం విరిచి కాగితంబాణాలు విసిరి వారిని నానా అగచాట్లు పెట్టే తమ పిల్లల పనులకు ముసి ముసిగా నవ్వుతూ మా వాడు తెలివైన వాడండి మీ కసలు వాడిని శిక్షణతో వుంచడం చేతకావడం లేదని పంతులుకే పంగనామాలు దిద్దుతారు తాము తమ బిడ్డలకు క్రమశిక్షణ యివ్వలేక అది మరియొకరి పొరపాటుగా ఎంచుతారు

ఏ వస్తువైనా నాలుగు నిమిషాలపాటు వుంచక దానిని ఎక్కడికి చూచి మళ్ళా పెట్టలేక అటు యిటూ చూచి మూల పారేసిపోయే బాబును ఆ పనులు చేయకుండా ఆపు చేయడం బదులు మా 'వాడిది మెకెనిక్ బుర్రండి ప్రతీది ఎలా తయారు చేసిందీ చూడందే వదలడు అంటారేగాని పనికట్టుకొని వాడు సామానులు పాడు చేస్తున్నాడని అనరు ఇది చాలా మందికి తోచదు కూడా ఇలానే రేడియోలు వాచీలు టెలిఫోనులు ఈ అల్లరి పిల్లల చేతులలో గోవిందా పైపెచ్చు ఎవ్వరయినా అడుగుతే చిన్నాడి చేతికందేలా ఎందుకు పెడతారివన్నీ వాడికి అన్నీ చూడాలని తెలుసుకోవాలని ఆశ అంటారు

దీనికంతా క్రమశిక్షణా లోపం తల్లి దండ్రుల అదుపు తప్పిన గారాబం ఆప్యాయత కారణం □



శ్రీదేవీ శరన్నవ రాత్రోత్సవ సందర్భంగా శ్రీ అద్దంకి సుబ్రహ్మణ్యం (నెల్లూరు) తాడిపత్రిలో ఆర్యవైశ్య యువజన సంఘం వారు ఏర్పాటు చేసిన 'మిమిక్రీ కార్యక్రమమును నిర్వహిస్తున్న దృశ్యం

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

రచయితలకు గమనికలు

ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ, యితర రచనలు పంపదలచుకున్నవారు

సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-520 003.

అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షికపేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ, చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి — హామీపత్రం జతచెయ్యాలి

★ గేయాలు తిప్పి పంపబడవు వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని తిప్పి పంపబడాలని కోరుకునేవారు — వారి స్వంత చిరునామాగల తగినన్ని తపాలాబిళ్ల లంటించిన కవరు పెట్టడం అవసరం

★ రచనల గురించి పంపిన వెంటనేగాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయంకోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు. కాని— తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయవలసివస్తే రచయితలు — రచన పేరు — అది పంపినతేదీ, వాటి గురించి **వివరంగా తెల్పనిదే** పరిశీలించడం కష్టం.

★ ...

పై నిబంధనలన్నీ పాటించాలి వారికి కూడా స్వంత చిరునామాగల తగినన్ని తపాలాబిళ్లలంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది

★ కార్టూన్లు పంపేవారుకూడా ఎనిమిది వారాలలోగా మా మీద ఉత్తరాలదాడి చెయ్యకూడదు ప్రతీ కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్లపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది

★ రచనల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలువెంబడి జరుగుతుంది

★ రచయితలకు, కార్టూనిస్టులకు [ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలలో 'పడ్డ' వారికి తప్ప తతిమ్మా అందరికి] అవి పడ్డ ''ప్రతు''లను — కాలక్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలో పోయే

భలేమంచి చౌకబేరము...

ప్రతాప రవిశంకర్



విజయవాడలో బయల్దేరిన ఎక్స్ ప్రెస్ బస్సు గుంటూరు డిపోకి వచ్చి ఆగింది డ్రయివరూ, కండక్టరూ ఇద్దరూదిగిపోవటంతోకొంత మంది ప్రయాణీకులు కూడా కిందికి దిగారు

రమణారావ్ మాత్రం దిగలేదు అతనికో అలవాటు వుంది పక్కనే ఏదయినా లగేజి వుంటే అతను బస్సాగినప్పుడల్లా కిందకి దిగడు ఎందు-కంటే ఇందుకో కద వుంది ఓసారి ఇలాగే భీమ-

వరంనించి బస్సులో వస్తూ విజయవాడలో బస్సు ఆగగానే దిగివెళ్ళి ఒక స్టాల్‌లో ఓ సినిమా బొమ్మల పత్రిక కొనుక్కొని వచ్చేశాడు వచ్చి చూస్తే ఏముంది? అతడి గుండె జారిపోయింది అతని బ్యాగ్ పెట్టించోట లేదు ఆ బస్సంతా వెతికినా ఎక్కడా దొరకలేదు ఎవడో తీసుకుని దిగిపోయేడు

అప్పటి నుంచీ రమణారావ్ బస్సాగినప్పుడల్లా కిందికి దిగి షికార్లు కొట్టకూడదని గట్టి నిర్ణయాన్ని తీసుకున్నాడు అప్పుడు కూడా అతని దగ్గర ఓ ఎయిర్ బ్యాగ్ వుంది అందుకే అతను కిటికీ వారగా కూర్చుని బయటకు చూస్తున్నాడు

అలా చూస్తున్నప్పుడే ఓ ముప్పయ్యేళ్ల మనిషొకడు చిన్నగా రమణరావ్ దగ్గరకు వచ్చి ఆగిపోయాడు అతడికేసి చూశాడు రమణరావ్

కొంచెం సన్నగా వున్నాడు సన్నని మీసం- పైకి దువ్విన క్రాపు- మామూలు బట్టలు వేసుకున్నాడు అతడి చేతిలో ఓ కవరు వుంది అందులో బట్టలు వున్నాయి

"సార్ ఫారెన్ పీసులు వున్నాయి ఓసారి చూస్తారా?" అన్నాడతను చిన్నగా- రమణారావుకే వినిపించేలా-

ఫారెన్ పీసులనగానే రమణారావుకు చూడాలనే కోరిక కలిగింది అప్పుడప్పుడు బస్ డిపోల్లో, రైలు స్టేషన్లలో స్మగుల్డ్ వస్తువులను అమ్ముతూ వుంటారనే సంగతి అతడికి తెలుసు

"చూపించు" అన్నాడు

అతడు ఆ కవర్లోనించి రెండు ప్యాంటు పీసులు- ఓసారి కొంచెంగా బయటకు తీసి "ఈ ప్యాంటు పీసులు ఇంగ్లండ్‌వి ఈ శారీ చైనాశిల్కు అన్నాడు

"ఇలా ఇవ్వు చూద్దాం ." అన్నాడు రమణారావ్ మెరిసే కళ్లతో

"అలా ఇవ్వకూడదు సార్ మేము వీటిని ఇక్కడ పబ్లిక్‌గా అమ్మకూడదు ఎవరయినా పట్టుకుంటే ప్రమాదం నేనో మనిషి దగ్గర పని చేస్తున్నాను ఆ మనిషి నాకు డబ్బులు ఇవ్వకుండా ఈ బట్టలు ఇచ్చి అమ్ముకోమన్నాడు అందుకే ఇక్కడకు తీసుకు వచ్చాను ప్రస్తుతం నాకు డబ్బులు అవసరం మీ దగ్గర డబ్బులు వుంటేనే వీటిని చూడండి లేకపోతేవద్దుసార్ అన్నాడు

స్వర్లేవోయ్ డబ్బుల్లేకుండా నేనెందుకు చూస్తాను ?? నువ్వంత గట్టిగా మాట్లాడితే నేను చూడనులే వెళ్ళు" అన్నాడు రమణారావ్ అతనికి కోపం వచ్చింది

ఈ విషయాన్ని అతను గ్రహించి "కోప్పడకండి-సార్ నా భయం నాది ఇదిగోండి ఈ పీసు చూడండి " అంటూ ఆ కవర్లోనించి నీలి రంగులో వున్న ప్యాంటు పీసు తీసి ఇచ్చాడు

రమణారావ్ దాన్ని తీసుకుని చూశాడు బాగానే వుంది అతనలా చూస్తున్నప్పుడు ఆ పక్క సీట్లోనే కూర్చున్న ఒకాయన వొరిగి దాన్ని చూసి ప్యాంటు పీసు మంచిదేనండి ఇందులో మోసం ఏదీ లేదు ఓ పది రోజుల క్రితమే మా అల్లుడికి తీసుకున్నాం పీసు నూట ముప్పయికి ఇచ్చారు మరి ఇతనెంత చెబుతాడో" అన్నాడు

ఇంతకీ రేటెంత? అడిగాడు రమణరావ్

"ప్యాంటు పీసు వంద రూపాయలు శారీ నూట అరవై నిజానికి మీరు బయట వీధిని కొనాలంటే మూడొందల యాభై పైనే అవుతాయి ఇవి ఖరీదైనవి నా అవసరం కొద్దీ తక్కువ ధర చెబుతున్నాను అన్నాడతను

రమణారావ్ కొంచెం ఆలోచనలో పడి పోయాడు అతనికి ఆ రెండు ప్యాంటు పీసులను తీసు కోవాలని వుంది కాని తను తీసుకుని భార్య రాజేశ్వరికి తీసుకోకపోతే ఆమెక్కోపం వస్తుంది అంతే కాకుండా ఎన్నాళ్లనించో రాజేశ్వరి రోజ్ కలర్ చైనాసిల్కు చీర కొనమని అడుగుతోంది తను కూడా కొనాలనే అనుకున్నాడు అందుకని ఒక ప్యాంటు పీసు ఆ శారీ తీసుకుంటే బావుంటుందనుకున్నాడు కాని అతనికి మరో ఇబ్బంది కూడా వచ్చింది అతని పర్సులో రెండొందల రూపాయలకు మించి రెండు రూపాయలే వున్నాయి మరి అతను ప్యాంటునూ శారీనిరెండొందలకు ఇస్తాడా?

బస్సు దిగిన మనుషులు ఒక్కొక్కరే ఎక్కడానికి వస్తున్నారు మళ్ళీ ఎవరయినా అతనడిగినంత డబ్బులిచ్చి వాటిని తీసుకుంటారేమోనని నువ్వు చెప్పినంత ధర అవి చెయ్యొచ్చు నాకో ప్యాంటు పీసు- ఆ శారీ కావాలి నా దగ్గర రెండొందల రూపాయలకు మించి లేవు నీకు ఇష్టమైతే ఇవ్వు' అన్నాడు

అందుకు అతను "భలేవారు సార్ మీరు అవసరంలో వున్నానుకదాని మరీ తక్కువగా అడుగుతున్నారు ఆ ప్యాంటు పీసు ఇలా ఇవ్వండి అన్నాడు

"తక్కువ అడగడం కాదు నా దగ్గర అంతకు మించి డబ్బులేదు ఆ పైన నీ ఇష్టం అన్నాడు రమణరావ్

అప్పటికే డ్రయివర్ కూడావచ్చి చిన్నగా నడిచి వస్తున్న కండక్టర్ కోసం హారన్ కొడుతున్నాడు స్టార్ట్ చేస్తూ

"సరే కానివ్వండి ఏం చేస్తాం? నా అవసరం నాది" అన్నాడతను

వెంటనే రమణారావు పర్సు తీసి అందులో నించి రెండొందలు తీశాడు

అతను ఆ నీలి రంగు ప్యాంటు పీసును-చైనా సిల్కు శారీని కవర్లో వుంచి రమణరావ్‌కు ఇచ్చేశాడు రమణరావ్అతనికి డబ్బు లిచ్చేశాడు

అప్పటికి కండక్టర్ ఎక్కాడు

బస్సు కదిలింది

ఆ బట్టల కవర్ని గబగబా బ్యాగ్‌లో పెట్టేశాడు రమణరావ్ నలుగురూ వాటిని చూట్టానికి అడుగుతారేమోనని-

లక్కీగానే కొట్టేశారు దాదాపు నూటయాభై రూపాయల వరకు మీకు లాభం వచ్చినట్టే " అన్నాడు పక్క సీట్లో మనిషి

బస్సు వెళుతోంది

ఇంతకీ అతనికి ఈ బట్టలు ఎలా వచ్చాయంటారు? అతను చెప్పిన విషయం నిజమే నంటారా?" అని అడిగాడు రమణారావ్ ఆయన్ని

ఏమో నిజమో కాదో మనకు తెలీదు ఏ షాపులో నో కొట్టేసుకొచ్చాడేమో అన్నాడు

వాడెలా తీసుకొస్తే తన కెందుకు? తనకు ఆ బట్టలు చౌకగా వచ్చాయనుకున్నాడు అతను

నర్సరావుపేటలో బస్సు ఆగగానే దిగి రిక్షా ఎక్కి హుషారుగా ఇంటికి వెళ్లాడు అతను వెళ్లేసరికి రాజేశ్వరి అతడికోసమే ఎదురు చూస్తోంది

డియర్ రాజీ ఎన్నాళ్లనించో నువ్వు కోరుకుంటున్న దాన్ని తీసుకొచ్చాను-,ఏమిటో తెలుసుకో" అన్నాడు అతను కొంటెగా చూస్తూ-

ఏమిటి? అన్నదిఆలోచిస్తూ

కనుక్కో నీకేతెలుస్తుంది

ఆ గుర్తొచ్చింది చైనా సిల్కు శారీ అవునా?" అన్నది

అవును అంతే కాదు నేనో పారెన్ ప్యాంటు పీసుకూడా తీసుకున్నాను అంటూ ముందుగా తన నీలి రంగు ప్యాంటును కవర్లో నించి బయటకు తీశాడు

బావుందండీ కలరు మీకు బాగా సరిపోతుంది ముందు శారీ బయటకు తీయండి అన్నదిఆత్రంగా

తీస్తాను ముందుగానువ్వు నాకో ముద్దివ్వాలి" అన్నాడు చిలిపిగా-

ఒకటి కాదు రెండిస్తాను అంటూ అప్పటి కప్పుడు రెండు ముద్దులు ఇచ్చేసి అతడి చేతిలో-నించికవరు లాక్కొని అందులో నించి చైనా సిల్కు శారీని బయటకు తీసి అబ్బ రోజ్ కలర్‌శారీ అద్భుతంగావుంది అంటూ ఆత్రంగా మడతలు విప్పదీసింది పూర్తిగా చూట్టానికి

అలా విప్పదీసి కెవ్వుమన్నది రాజేశ్వరి

లోపలి మడతల్లోచీరంతా నజ్జు నజ్జుగా చినిగి పోయి వుంది అన్నీ చిల్లులే అదీపూర్తిగాలేదు నాలుగు ముక్కలు వున్నాయి

రమణారావ్ బిగుసుకు పోయాడు దాన్ని చూసి

గబ గబా తన చేతిలో వున్న ప్యాంటు పీసు మడతలు కూడా వూడ దీశాడు దానికీ మధ్యలో పెద్ద చిల్లు వుంది దాని పక్కనే ఏవో నల్లటి మరకలు కూడా వున్నాయి అప్పుడు అతనూ కెవ్వుమన్నాడు

బార్యా భర్తలిద్దరూ ఆ షాక్ నించి తేరుకోటానికి చాలా టైము తీసుకుంది ఆ తర్వాత రాజేశ్వరి ఆ చైనా సిల్కు శారీని రమణారావ్ మొహాన విసిరి-కొట్టి, అక్కడ నించి వెళ్ళి పోయింది జరిగిన కథ తెలిక- □

సీరియల్

ఒకమ్మ కథ : అన్నపూర్ణ

(గత సంచిక తరువాయి)

32

'చారెడేసి కళ్ళు' సినిమా రిలీజ్ ఐన రోజు సాయంత్రానికల్లా విడుదలైన అన్ని కేంద్రాల నుంచీ సమాచారం వచ్చేసింది అనుకున్న విధంగానే ప్రేక్షకుల్లో మంచి టాక్- ముఖ్యంగా స్త్రీలకు పిక్చర్ బాగా నచ్చినట్లు తెలిసింది దాంతో డైరెక్టర్ భీమసేనరావు ఛాతీ నిండా ఊపిరి పీల్చాడు హీరోయిన్ చంద్రవంకకు ఒకటే ఫోన్‌కాల్స్- కుప్ప- తెప్పలుగా అభినందనలు వచ్చి పడుతున్నయ్

ఆ మర్నాటి నుంచీ పత్రికా ప్రతినిధుల దాడి ప్రేక్షకుల నుండీ ఉత్తరాల తుఫాను!

తొలి చిత్రంతోనే తారాపథం అందుకున్న నటిగా అన్ని పత్రికల్లోనూ ఫోటోలు పరిచయాలు మొద- లైనయ్ చంద్రవంకగానే ఆమె ప్రపంచానికి పరిచయమైంది తన అసలు పేరు జీవిత విశేషాలు బయట పెట్టటానికి అంగీకరించలేదు అమృత

ఇక ప్రేక్షకుల ఉత్తరాలు కొన్ని అభినందనల- తోనూ, మరి కొన్ని అసభ్య పదజాలంతోనూ ఉంటు- న్నయ్

'మీరు మహా నటి అని ఒకరు వ్రాస్తే మీ అందం నాకు పిచ్చెక్కిస్తోంది' అని ఒకరు వ్రాస్తున్నారు మీ సినిమా చూసి వచ్చి పడుకుంటే- నా కలల నిండా మీరే మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను అంగీకరిస్తారా?', ఒక రాత్రికి మిమ్మల్ని నా సొంతం చేసుకోవాలనుకుంటున్నాను రేట్ ప్లీజ్ - ఇలా కుర్రకారు యువకులు వ్రాస్తే అక్కయ్యా, ఒక్క సినిమాతోటే మీరు నా అభిమాన నటియైపోయారు నిజంగా మీరు మామూలు నటి కాదు మహా నటి! చంద్రవంక గారూ! నేను అందమైన దాన్ననీ నాలో మంచి నటి ఉన్నదనీ కాకపోతే సినీ మూర్ఖులైన పెద్దలు నాలాంటి దానికి అవకాశం ఇవ్వటం లేదనీ బాధపడేదాన్ని గర్వపడేదాని కానీ మీ చారెడేసి కళ్ళు చిత్రం చూశాక నా అభిప్రాయాలు మార్చుకొని- గతంలో నా ఆలోచనలకు సిగ్గు పడుతున్నాను నటి' అనేదానికి అసలు పర్యాయ పదం మీరేనేమో అనిపిస్తోంది నామట్టుకు నాకు' ప్రఖ్యాత దర్శకులు భీమసేనరావుగారి-లాంటి చిన్నాన నాకూ ఉంటే బాగుండేది అప్పుడు నేనూ మీలా నటిని అయ్యేదాన్ని కాదా? అక్కయ్యా! కొత్తగా సిని- మాల్లో చేరాలని వచ్చే యువతులు మోసాలకు గురి ఔతూంటారనీ బ్రహ్మత్వం పట్టిపోతూంటారని విన్నాను అదృష్టం బావుంటే సినిమా ఛాన్సు తగలటం, లేకపోతే ఏ బ్రోతల్ హవుస్‌లోనో చేరి- పోవటం జరుగుతూటుందటగా! ఈ దీన గాథలను గురించి మద్రాసులో ఉన్న మా బంధువు ఒకతను చెప్పాడు ఇదంతా నిజమేనా?' మీ నిలువెత్తు ఫోటో ఒకటి పంపితే మా డ్రాయింగ్ రూమ్‌లో పెట్టు- కొని- రోజూ మిమ్మల్ని చూసుకొంటుండాలని ఉంది పంపుతారా?'- ఇలా కొంతమంది యువతులు వ్రాస్తున్నారు

వచ్చిన ఉత్తరాలను ఒకసారి అలా చూసి పక్కకు పెట్టేస్తోంది అమృత

ఏమిటి అమృతా! నీపై అభిమానంకొద్దీ అంత మంది పొగుడుతో రాస్తుంటే నిర్లిప్తంగా వాట్ని వదిలేస్తావేం? అడిగింది హైమ

పొగుడుతూనే కాదు తెగుడుతూ కూడా రాస్తారు హైమా! ఐనా, నటిగా ఈ ఫీల్డులో స్థిరపడాలనుకునే వాళ్ళకు అభిమాన ప్రేక్షకులు వాళ్ళ ఆదరాభి- మానాలు కావాలిగాని- అలాంటి ఉద్దేశ్యం ఏ కోశానా లేని నాకు ఈ ఉత్తరాలతో పనేమిటి? అని చెప్పే- సింది అమృత

సరే నీకు బదులు నేను సమాధానాలు వ్రాసి పంపుతాను

నా పేరు మీద అలా చేయవద్దు హైమా ప్రేక్షకుల్లో నా మీద దురభిప్రాయం ఏర్పడటమే నాకు ముఖ్యం

అబ్బ! ఏం మనిషివి అమృతా? నాకే ఇలాంటి ఉత్తరాలు వస్తేనా?

తొందరపడకు నీవూ ఇలాంటి అభిమానుల ఉత్తరాలు అందుకొనే రోజు ఆట్టే దూరంలో లేదులే నువ్వు మాత్రం నాలా కాకుండా ప్రేక్షకులు వ్యక్తం చేసే ఆదరాభిమానాలకు విలువ ఇవ్వు అప్పుడు నువ్వు నటిగా తప్పక స్థిరపడతావ్ నీ బ్రతుకు సార్థకత చెందాలంటే నువ్వు ఒక ఉత్తమ నటివి కావాలి నా ఆకాంక్షా అదే హైమా!

అమృత ఆకాంక్షకు తగ్గట్టే హైమకు రెండు పిక్చర్లలో సహాయ నటిగా నటించే అవకాశం వచ్చింది పరిచయానికి వచ్చిన పత్రికా ప్రతి- నిధులతో' వినయంగా గౌరవగా ప్రవర్తించి ఘనంగా పత్రికల్లో వ్రాయించుకుంది ఆమె రూపు రేఖలు, వినయ విధేయతలు గురించి, నటిగా శ్రీ కుమారి (హైమ)కి ఉజ్వల భవిష్యత్తు ఉండగలదన్న ఆశాభావాన్నే వ్యక్తం చేశారంతా అంతే కాదు అమృతలా అనాసక్తంగా వ్యవహరించకుండా, తోటి నటీ నటులందరితోనూ పరిచయం పెంచుకొని 'అల్లరి పిల్ల స్వీట్ గర్ల్ అన్న బిరుదులు పొందింది స్టూడియోల్లో నిర్మాతలు దర్శకులు ముఖ్య నటులను వదిలి పెట్టకుండా వాళ్ళ చెప్పు చేతల్లో మెలుగుతోంది రేపు తను పేరులోకి వచ్చాక వీళ్ళందర్నీ కూడా ఇలా తన చుట్టూ తిప్పుకొని ఏడ్పించాలన్నది ఆమె మనసులో కసి

చేస్తున్న రెండు సినిమాలు పూర్తి కాకుండానే మరో రెండు ఆఫర్లు వచ్చాయి హైమకు భీమసేన- రావుకు తెలియకుండానే అడ్వాన్సులు పుచ్చేసు- కుని- తన పేరే బ్యాంకులో జమ చేసుకొంది

అమృత వ్యక్తిగత అభర్థన మీద వీరేన్ కూడా హైమ ఒక నటిగా గుర్తింపులోకి రావటానికి గట్టిగా తోడ్పడుతానన్నాడు ఇప్పుడు అమృత అంటే ఆతడికి ఎంతో విలువ, గౌరవం కూడా చారెడేసి కళ్ళు పిక్చర్ సక్సెస్ ఐందని తెలిసిన రోజున అతడు స్వయంగా అమృత దగ్గరికి వచ్చి వ్యక్తిగతంగా తన అభి- నందనలు తెలిపాడు ఆ సందర్భంలోనే అమృత హైమను తన చెల్లెలు శ్రీకుమారిగా పరిచయం చేసింది

భీమసేనరావు డైరెక్ట్ చేస్తూ అమృత నటిస్తున్న మరో రెండు చిత్రాల షూటింగ్ జరుగుతూనే ఉంది ఒక దాంట్లో వీరేన్ హీరో ఐతే, మరో దాంట్లో వరుణ్ నటిస్తున్నాడు

జరిగిన కథ-12 : అమృత వీరేన్‌లకు ఒకరిపై ఒకరికి సదభిప్రాయం ఏర్పడటంతో భీమసేనరావు ఉక్కిరి బిక్కిరి పడతాడు. హైమను చేరదీస్తుంది అమృత

ఎంతైనా తృప్తి అనిపించటం లేదు అమృతకు

తను సినిమాలలోనే కాదు జీవితంలోనూ నటించవలసి వస్తోంది ఈ మద్రాసులో

అసలు పేరు అమృత ఐతే చంద్రవంకగానే చలామణీ కావలసి వస్తోంది భీమసేనరావు బాబాయి అని లేని చుట్టరికం కలుపుకోవలసి వచ్చింది సినిమా వ్యామోహంలో పడి తన జీవిత సర్వస్వాన్ని పోగొట్టుకొని ఎందుకూ కొరగాకుండా తయారైందన్న జాలితో షైమను తన చెల్లెలనీ, పేరు శ్రీకూరి అని అబద్ధమాడవలసి వచ్చింది వంచనలతో కూడుకున్న ఈ సినిమా ప్రపంచంలో యదార్థం పని చేయదు కాబట్టి షైమను గురించి నలుగురికీ ఎలా చెప్పినా తప్పులేదేమో కానీ, తను ఈ వీళ్ళకు దూరంగా వెళ్ళిపోవాలనుకొనీ ఎందుకు ఈ అబద్ధపు బ్రతుకు బ్రతకటం?- ఇలా తర్క వితర్కాలతో సతమతమైపోతూంటుంది అమృత ఖాళీగా కూర్చున్నప్పుడల్లా

చారెడేసి కళ్ళు చాలా కేంద్రాలలో నూరు రోజులు నడిచింది శత దినోత్సవ వేడుకలు మాత్రం మద్రాసులోనే ఒక పెద్ద హొటల్లో ఏర్పాటు చేశారు ఆ ఉత్సవాలకు ఎంతో మంది నటీనటులు సినీ రంగ ప్రముఖులు వచ్చారు ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన ఒక మంత్రిగారు ముఖ్య అతిదిగా విచ్చేసి అద్యక్షస్థానాన్ని అలంకరించారు

ఆ వేడుకలకు నేను రాను అది అమృత

నువ్వు రాకపోతే ఆ ఉత్సవాలకే అర్థం ఉండదు అసలు హీరోయిన్‌వి నువ్వు కనిపించకపోతే ఆడియన్స్ గగ్గోలు పెట్టేస్తారు అంత పెద్ద ఎత్తున చేసిన ఏర్పాట్లన్నీ అబాసుపాలైపోతాయి హీరో వీరేన్ చిన్నబుచ్చుకుంటాడు అంటూ శత విదాలా నచ్చ చెప్పి పట్టుబట్టి బలవంతానా ఆమెను సభాస్థలికి తీసుకు వచ్చాడు భీమసేనరావు

ప్రముఖులంతా చారెడేసి కళ్ళు' చిత్రంలో నటించిన చంద్రవంకను ఎంతో ఘనంగా పొగిడారు ఆఖరికి ఆ సినిమా చూడని మంత్రిగారు కూడా ఆమెను ఎంతో గొప్పగా ప్రశంసించారు

అందరికీ సమాధానంగా `నేను సినిమాలలో నటించటానికి తగనని ఎంత చెప్పినా వినకుండా నన్ను ఈ చారెడేసి కళ్ళు చిత్రంలో నాయికి పాత్రకు ఎన్నుకున్నారు మా బాబాయి భీమసేనరావుగారు నేను ఈ చిత్రంలో బాగా నటించానన్న భావం ప్రేక్షకులకు కలిగినా, ఒక వేళ నేను ఉత్తమంగానే నటించినా- అది కేవలం వారి గొప్పతనమే నేను మాత్రం నిమిత్త మాత్రురాలిని ఇక ఈ చిత్రం అఖండ విజయం సాదించటానికి మరో మూల స్థంబం శ్రీ



ఒక అమ్మ కథ

వీరేన్‌గారు! పెద్దలంతా కూడబలుక్కున్నట్లు నన్ను అంత ఘనంగా ప్రశంసించారు కానీ వారి పొగడ్తలు అందుకో గలిగేంతటి మహా నటి నాలో ఎదగలేదు ఇది నా స్వాభిప్రాయం - అంటూ ఏదో తనకు తోచిన నాలుగు మాటలు అయిష్టంగానే అనేసి వెళ్ళి తన స్థానంలో కూర్చొంది అమృత వేదిక మీదే

తర్వాత వీరేన్ కూడా మాట్లాడాడు

చిత్రాలు ప్రదర్శించేది భూలోకం అనుకొంటే, ఆ చిత్రాలను తయారు చేసే ఈ సినీ పీల్డు వినీల ఆకాశం అవుతుంది ఆ ఆకాశంలో చంద్రవంక నిజంగానే చంద్రవంకై వెలుగొందుతూ చిరస్థాయిగా ఉండి-పోవాలన్నది నా ఆకాంక్ష నిజ జీవితంలో కూడా ఆమెది విశిష్ట వ్యక్తిత్వం ఈ చారెడేసి కళ్ళు విజయవంతమైందంటే- దీనికి నూటికి నూరుపాళ్ళు చంద్రవంకగారి నటనా ప్రతిభే కారణం అన్నది నా విశ్వాసం అలా సాగింది అతడి ధోరణి

చివరికి మంత్రిగారు చారెడేసి కళ్ళు చిత్రంలో నటించిన నటీనటులందరికీ మెమొంటోలు ప్రదానం చేయటంతో కార్యక్రమం ముగిసింది ఆ వెంట పార్టీ జరిగింది

అందరి దగ్గర శలవు పుచ్చుకుని ఫైమతో కలిసి తన బసకు బయలుదేంది అమృత తను కొంచెం ఆలస్యంగా వస్తానని చెప్పి వాళ్ళిద్దర్ని కారులో పంపాడు భీమసేనరావు

కారు దిగి లోపలికి వచ్చిన అమృత షాక్ తిన్నట్లు ఫీలై ఒక చోట ఆగిపోయింది

హాలులో ఒక సోఫా మీద సాలోచనగా కూర్చొని ఉన్న ఆనంద్ కనిపించాడు!

అమృతను ఆ స్థితిలో చూసిన ఫైమకు అను-మానం కలిగింది

ఈలోగా ఇటు తల తిప్పిన ఆనంద్‌కు అమృత కనిపించటంతో- అతడు ఒక విధమైన ఆనంద పారవశ్యంలో మునిగిపోయాడు . ఏదో మాట్లాడ-టానికి ప్రయత్నిస్తున్నాడు కానీ, గొంతు పెగిలి రావటం లేదు పెదవులు మాత్రం కదులుతున్నాయ్ అమృత స్థితీ దాదాపు అంతే

ఎంత కాలానికి నిన్ను చూడగలిగాను పిన్నీ! అన్నాడు- ఎలాగోలా గొంతు పెగుల్చగలిగిన ఆనంద్

నేను అనవలసిన మాట నువ్వే అనేశావ్, ఆనంద్! ఇలా నాకు సంతోషం కలగటం జీవితంలో ఇదే మొదటిసారేమో నీవు ఇంత కాలానికి కనిపించావు నాకు ఇప్పటి నా అనుభూతిని వర్ణించటానికి భాష చాలదు తెలుసా? అంటూ ఉత్సాహంగా వెళ్ళి ఆనంద్‌కు ఎదురుగా మరొక సోఫాలో కూర్చొంది అమృత

వాళ్ల అనుబంధం గురించి ఆలోచిస్తున్న ఫైమ కూడా వెళ్లి యధాలాపంగా అమృత ప్రక్కనే కూర్చొంది

వీరు నిజంగా మీ బంధువేనన్న మాట! ఇందాక ఆయన అలా అని చెబితే నమ్మలేకపోయాను ఎందు-కంటే సిటీలో రకరకాల మోసాలు జరుగుతున్నయ్ మరి - అప్పుడే లోపలి నుంచీ వచ్చిన మంగ తాయారు వ్యాఖ్యానం చేసి, కాఫీ తెస్తాను ఉండండి అని తిరిగి వెళ్లింది

పిన్నీ! చారెడేసి కళ్ళు సినిమా చూసినప్పుడే నాకు పెద్ద అనుమానం వచ్చింది తర్వాత నువ్వేమిటి, సినిమాల్లో నటించటమేమిటి! నా ఆలోచన వట్టి భ్రమ అనుకున్నాను అదీగాక ఆ సినిమాలో హీరో-యిన్ పేరు చంద్రవంక- నీవేమో అమృత! ఇక అన్ని పత్రికల్లోనూ నీ ఫోటోలు, పరిచయం చదివాక నా సందేహాలు చాలా వరకు తీరిపోయాయి గత్యంతరం లేని పరిస్థితుల్లో నువ్వే అసలు పేరును మరుగు పరచి చంద్రవంక అనే మారు పేరుతో సినీ రంగంలో ప్రవేశించి ఉంటావని గ్రహించగలిగాను ఏం, పిన్నీ! సినీ నటి కావటం నీ జీవితాశయమా? - సూటిగా చూస్తూ అడిగాడు ఆనంద్

చిన్నతనం నుంచీ నా ఆశయాలకు అను-గుణంగా సాగిందంటావా ఆనంద్ ఈ జీవితం? ఏమిటో అనుకుంటాంగానీ ఏదీ మన చేతల్లో లేదు ఈ జీవన్నాటకంలో నిర్దేశకుడైన భగవంతుడు నడిపించి నట్లు నడవక తప్పదు నేను చంద్రవంక అన్న పేరుతో ఈ సినీ రంగ ప్రవేశం చేయటం- అంతా యాదృచ్ఛికం! సినీ నటి కావాలని నేను కలలో కూడా కోరుకోలేదు నటిగా ఫేరు పొందగలిగినా ప్రస్తుతం నేను మానసికంగా అనుభవిస్తున్నది భయంకర అశాంతి మాత్రమే నువ్వు పత్రికల్లో చూసే వుంటావ్ ఈ రోజు నేను నటించిన చారెడేసి కళ్ళు చిత్రం శత దినోత్సవ వేడుకలు సభా-ముఖంగా పెద్దలంతా నా నటనను ఎంతో శ్లాఘిం-చారు నటిగా మరింత ఎదుగుతావని ఆశీర్వదిం-చారు వాళ్ల పొగడ్తలు ఆకాంక్షలు నన్ను ఏ విధంగానూ ఉత్తేజ పరచలేదు పైగా కృంగ-దీశాయి ఇప్పుడు మేం వస్తున్నది ఆ వేడుకల దగ్గరి నుంచీ అసలు ఆనాడు ఇంటి దగ్గరి నుంచీ బయలుదేరి నప్పుడు మధుబాబు మాట ప్రకారం నీ దగ్గరికే వస్తే నా జీవితం మరో మలుపు తిరిగేది ఆనంద్ కానీ నీ దగ్గరికి వచ్చి మీ పెద్దలను ఇరకాటాన పెట్టి, నిన్ను అశాంతిపాలు చేయటం నాకు ఇష్టం లేక పోయింది అందుకే వేరే మార్గం తొక్కాను దాని పర్యవసానంగానే ఈనాడు నేను సినీ నటి చంద్రవంకగా నిలబడవలసి వచ్చింది ఏమైనా ఇక బహుకాలం ఈ అశాంతిని భరించలేను త్వరలోనే నేను ఇక్కణ్ణుంచీ బయటపడాలని కోరు-కుంటున్నాను అంటూ తన మనోగత అభిప్రాయం వెల్లడించింది అమృత

మంగ తాయారు కాఫీలు తెచ్చి ముగ్గురికీ ఇచ్చింది

అన్నట్లు ఆనంద్ నీకు చెప్పటం మరిచి-

మాత్రమే గాని, మగ వారికి మాత్రమే వచ్చే అవకాశం ఉంటుంది ఈ రోగాలు రాకుండా చూసుకోవటానికి ముందుగానే లింగ నిర్ణయం చేసుకోవటం, వంశో-ద్ధారకులైన మగ పిల్లలు, పని చేసే వారు కావాలను-కోవటం మొదలైన కారణాలు స్త్రీలను ఈ క్లినిక్‌లకు వెళ్ళేటట్లు చేస్తున్నాయి

ఈ పద్ధతిని చాలామంది ఇప్పటికే విమర్శిస్తూ వస్తున్నారు సాండ్రా కార్సన్ అనే సైంటిస్ట్ గమెట్రిక్ సంస్థ లైసెన్స్ ఇచ్చిన క్లినిక్‌లో ఈ పద్ధతిని అమలు జరిపి ఇది అంత లాభదాయకం కాదని ఆమె వ్యాఖ్యానించటం జరిగింది ఈ పద్ధతి ప్రకారం 'వై' క్రోమోసోమ్‌లు గల వీర్య కణాలు సంఖ్య ఆశించినంతగా పెరగలేదు అని వారి అభిప్రాయం

ఈ వ్యాఖ్యానాన్ని విన్న ఎరిక్‌సన్ షికాగో ఆస్పత్రిలో సాండ్రా చేసిన వై పునః పరిశీలన కార్యక్రమం సక్రమంగా లేదని వాపోవటం జరిగింది

పుట్టబోయే బిడ్డ
(26 వ పేజీ తరువాయి)

ఈ పునఃపరిశీలన శాస్త్రీయంగా జరుగలేదని షికాగో ఆస్పత్రిని వదలిన డాక్టర్ మోస్కో అనే ఆయన వంత పలికారు. ఈయన ప్రస్తుతం షికాగో-లోని సెయింట్ ల్యూక్ మెడికల్ సెంటర్‌లో పని చేస్తూ ఎరిక్‌సన్ పద్ధతి 75 శాతం విజయవంతం అని తెలియజేస్తున్నారు

జనన సంబంధ పునః పరిశీలనా కార్యక్రమాలలో పాల్గొంటున్న చాలా మంది శాస్త్రజ్ఞులు ఈ పద్ధతి విజయవంతం అని నిర్దుష్టంగా తెలియటానికి ఇంకా చాలా కాలం పడుతుందనీ, ఎరిక్‌సన్ పద్ధతి కొన్ని వేల మంది స్త్రీలలో అమలు జరిపితేనే కాని విజయవంతమా కాదా అనేది తేల్చకూడదని అభి-ప్రాయపడుతున్నారు

శాస్త్రీయంగా, వైజ్ఞానికంగా మనం ఎంత ముందడుగు వేసినా, లింగ నిర్ణయం అనేది సృష్టి రహస్యంగానే ఉంటూ వస్తున్నది ఎరిక్‌సన్ తన పద్ధతిని ఇంకా బాగా నిరూపించవలసి ఉంది అని అమెరికన్ కౌన్సిల్ ఆన్ సైన్స్ అండ్ హెల్త్ డైరెక్టర్ ఎలిజబెత్ వ్హేలన్ తెలియజేస్తున్నారు

పై విషయాలను పరిశీలిస్తూ ఉంటే, అమెరికా దేశం ఎంత అభివృద్ధి చెందిందీ తెలుస్తూ ఉన్నా, అక్కడి ప్రజలు, శాస్త్రజ్ఞులు దీన్ని తేలికగా తీసు-కోరని కూడా తెలియ వస్తుంది

పుట్టబోయే శిశువుల లింగ నిర్ణయం అనేది మన దేశంలో అములులోకి రావటానికి చాలా ఏళ్ళు పడుతుంది అంతలోపల అభివృద్ధి చెందిన దేశాలలో ఈ పద్ధతి మెరుగు పడటమో కాల గతిలో కలిసి పోవటమో తేలిపోతుంది (టైమ్ ఆధారంగా)

—డాక్టర్. కె. వెంకటేశ్వరరావు

పోయాను ఈమె పేరు షైమ నా తోటి నటి కూడా ప్రస్తుతానికి ఇక్కడే ఉంటోంది షైమా! ఇతడి పేరు ఆనంద్ నాకు ఆత్మబంధువులాంటి వాడు అంటూ ఆనంద్, షైమలను ఒకరిని ఒకరికి పరిచయం చేసింది

ఆనంద్‌గారూ! నా అసలు పేరు షైమ సినీ ప్రపంచంలో మాత్రం శ్రీకుమారిగా పిలువబడుతున్నాను మరో గమ్మత్తు- అమృతకు నేను స్వంత చెల్లెలిని, మా ఇద్దరికి డైరెక్టర్ భీమసేనరావుగారు బాబాయ్! సినీ నటిని కావటం నా జీవితాశయం ప్రస్తుతం నేను కొన్ని చిత్రాల్లో నటించగలుగుతున్నానంటే అది అక్కయ్య పెట్టిన భిక్షే అంది షైమ అమృత వైపు కృతజ్ఞతగా చూస్తూ

ఆనంద్ ఖాళీ కప్పును క్రింద పెట్టి, నేనూ పత్రికల్లో చూశాను ఇవన్నీ మా పిన్ని బీమసేనరావుగారి అన్న కూతురని ప్రచారం జరగటం చూసి నవ్వుకున్నాను కూడా సినిమా ప్రపంచం నిజంగానే 'చిత్ర జగత్తు' అనిపించింది ఇక మా పిన్నికి మీరు స్వంత చెల్లెలిగా ప్రేక్షకులకు తెలియజెప్పటంలో ఆశ్చర్యమేముందిలెండి అన్నాడు

ఆనంద్! నిజానికి షైమ సినిమాల్లో నటించటానికి తపస్సు చేసిందంటే నమ్ము! ఆమె మీద చాలా ఆలస్యంగా అనుగ్రహం కలిగింది భగవంతుడికి అవకాశాన్నిబట్టి నేను సహకరించాను ఉన్న విషయ చెప్పింది అమృత

అలాగా! అని ఊరుకున్నాడు ఆనంద్

సరేగాని, ఆనంద్! మన మదుబాబుకు సంబంధించిన విశేషాలు మాట మాత్రం కూడా చెప్పలేదు ఇంత వరకు?

"నాకు తెలిస్తే కద పిన్నీ నీకు చెప్పటానికి? నువ్వు ఇల్లు వదిలిన తర్వాత వాడు నాకు ఒక ఉత్తరం రాశాడు, 'మా నాన్నగారు పోయారు పిన్ని ఇక్కడ ఉండటంతో నాకు అడుగడుగునా సమస్యలు ఎదురౌతున్నయ్ అందుకే ఆలోచించి ఆమెను నీ దగ్గరికి పంపుతున్నాను కొంత కాలం' అని కానీ నువ్వు రాలేదు మధు సమస్యల్లా వాడి బార్య పద్మ పెళ్ళాన్ని అదుపు చేయలేని అసమర్ధతతో అకారణంగా నీ ఇంటి నుంచి నిన్ను దూరగా పంపివేసినవాడు నిజంగా ఎంత స్వార్ధపరుడో అర్ధం చేసుకున్నాను నాకు పట్టరాని కోపం వచ్చి మదుకు తిరిగి ఉత్తరం కూడా రాయలేదు తర్వాత మా కుటుంబ పరిస్థితులు మారిపోయాయి తాము చూపించిన పిల్లను చేసుకుంటే ఘనంగా కట్నం వస్తుందని వత్తిడి చేయటం మొదలు పెట్టారు మా పెద్దలు కానీ, నేనందుకు ఇష్టపడలేదు ఆ కారణంగానే అమ్మ, నాన్నలతో ఘర్షణ పడి ఇల్లు వదిలి హైద్రాబాద్ చేరాను అదృష్టం బావుండి ఉద్యోగం కూడా దొరికింది ఇప్పుడు

నాకు తెలుసు ఆనంద్ నీది దృఢ మనస్కత అని మదు ప్రధమావేశపరుడు పరిస్థితులకు తట్టుకొని మాట మీద నిలబడలేడు నీవు మాత్రం ఒకే మాటకు కట్టుబడి ఉంటున్నావ్ ఐతే నేను నీ దగ్గరే ఉన్నట్టు మధుబాబు అబిప్రాయపడుతూండవచ్చు ఇప్పటి వరకు

ఏమో పిన్నీ, వాడి గురించి నాకేం తెలియదు

మరి ఆనంద్, ఎక్కువ కాలం అవివాహితుడిగా ఉండటం నీకూ మంచిది కాదని నేను అనుకుంటున్నాను మరి నీ మనసుకు నచ్చిన అమ్మాయి ఎవరైనా దొరికిందా ఇప్పటికైనా?

నా భావాలకు, ఆశలకు అనుగుణమైన అమ్మాయి కనిపించింది పిన్నీ! మొన్న ఈ మధ్యే మా ఆపీసులో కొత్తగా ఉద్యోగానికి చేరింది నాతో ఎంతో చక్కగా మాట్లాడుతుంది రెండు సార్లు వాళ్ల ఇంటికి తీసుకువెళ్ళి కాపీ కూడా ఇచ్చింది ప్రస్తుతం ఆమె వాళ్ల అక్క బావల దగ్గర ఉంటోంది వాళ్ళు కూడా నేనంటే సుముఖంగా ఉన్నట్లే కనిపిస్తున్నారు

శుభస్య శీఘ్రం! నేను ఎక్కడ ఉన్నా నీ పెళ్ళికి తప్పకుండా వస్తాను ఆనంద్

అంటే? నువ్వు ఇక్కడ ఉండవా పిన్నీ?

చెప్పానుగా ఆనంద్ నా పరిస్థితి నేను మొదట్నుంచీ కోరుకొనేది మానసికపరమైన శాంతిని అది ఏమాత్రం లభించని ఈ సినీ ఫీల్డులో ఎక్కువ రోజులు ఉండను ప్రస్తుతం చేస్తున్న రెండు పిక్చర్లు పూర్తి కాగానే నేను ఎటో వెళ్ళిపోతాను తప్పదు

అలా నిర్ణయానికి వస్తే నువ్వు ఎటో వెళ్లటం దేనికి? నా దగ్గరికే వచ్చెయ్ నీ రాక వల్ల నేనేదో అశాంతిపాలౌతానని మాత్రం ఫీలవకు ఎవరేమన్నా నాకు కావలసినంత గుండె నిబ్బరాన్ని ఇచ్చాడు భగవంతుడు ఏమంటావ్ పిన్నీ? నువ్వు నోటితో చెప్పటమే కాదు చేతిలో చెయ్యి వేసి మాట ఇవ్వు "

అందుకు అంగీకరించిన అమృత అలాగే వాగ్దానం చేసింది ఆనంద్‌కు

అమ్మా, భోజనాలు వడ్డించమంటారా? - తన ధర్మం కోసం అడిగింది మంగతాయారు వచ్చి

అమృత, షైమ ఆకలిగా లేదు తినమన్నారు ఆనంద్ బలవంతానా వెళ్ళి నాలుగు మెతుకులు తిన్నాడు

తర్వాత తీరుబడిగా కూర్చున్న ఆనంద్‌కు, తను ఇంటి దగ్గర బయలుదేరటం మొదలు పెట్టి ఈనాడు ఒక సినీ నటి కావటం వరకు- అన్నీ పూస గుచ్చినట్లు వివరించింది అమృత

ఆ సమయంలో 'వావి వరుసలకు అర్ధం లేకుండా చేసి, వ్యసనాలకు దాసుడై డబ్బు కోసం ఎంతటి అకృత్యానికైనా సిద్ధ పడే జగన్, ఘరానాగా లోకాన్ని మోసం చేస్తూ సేవా సదనం పేరిట బహిరంగ వ్యభిచార గృహాన్ని అమోఘంగా నడుపుతూ లక్షలు ఆర్జిస్తున్న లలితాబాయి, తన స్వార్ధాన్ని దృష్టిలో పెట్టుకొని ఎదుటి వాళ్లకు ఎంతో కొంత మేలు చేయగలిగే భీమసేనరావు'- ఆనంద్ కళ్ల ముందు నిలిచారు నిజంగా అమృత పడ్డ అవస్థలను తలుచుకొని గట్టినా నిట్టూర్పు విడిచాడు

మర్నాడు ఉదయమే వెళ్తానని బయలుదేరాడు ఆనంద్ కానీ, ఈ రోజు ఉండు ఆనంద్" అని అమృత అభ్యర్ధించటంతో కాదనలేకపోయాడు

ఆవేళ పగలు ఆనంద్‌ను తనతో పాటు స్టూడియోకి తీసుకువెళ్ళింది అమృత ఇంటి దగ్గరే

బీమసేనరావును చూశాడు స్టూడియోలో తోటి నటీ నటులను పరిచయం చేసింది ప్రత్యేకించి వీరేన్‌కు ఆనంద్‌ను గురించి చెప్పింది స్టూడియో వాతా- వరణం, సినిమా షూటింగ్ జరిగే విధానం ప్రత్యక్షంగా చూసిన ఆనంద్‌కు ఆ కాసేపూ మరో ప్రపంచంలో ఉన్న అనుభూతి కలిగించింది

"నేను సాధ్యమైనంత తొందరలో వస్తాను వచ్చే ముందు నీకు టెలిగ్రామ్ ఇస్తాను ఆనంద్ నన్ను రిసీవ్ చేసుకోవటానికి నువ్వు రైల్వే స్టేషన్‌కుగాని, ఏర్‌పోర్ట్‌కుగాని రావల్సి ఉంటుంది అని చెప్పి అతడి దగ్గర పూర్తి చిరునామా తీసుకొంది అమృత ఆ రాత్రే ఆనంద్ ఎక్స్ ప్రెస్ ట్రెయిన్‌లో బయలు- దేరాడు మద్రాసు నుంచీ

34

తెలుగులో ఘన విజయం సాధించిన 'చారెడేసి- కళ్ళు' చిత్రాన్ని తమిళ హిందీ బాషల్లో తీయటానికి హక్కులు తీసుకున్నాడు ఒక ప్రసిద్ధ నిర్మాత తెను- గేతర భాషల్లో తీసే చిత్రాలకూ డైరెక్టర్‌గా భీమసేన- రావే నియమింపబడ్డాడు తెలుగులో అమోఘంగా నటించిన చంద్రవంకే మిగతా బాషా చిత్రాల్లో కూడా నటిస్తే బావుంటుందన్నది నిర్మాత ఆకాంక్ష

చంద్రవంకకు తాను చెప్పి ఒప్పించగలనన్న నమ్మకం లేని బీమసేనరావు సరాసరి ఆ నిర్మాతనే ఇంటికి తీసుకు వచ్చాడు

"నేనిప్పుడు రెండు పిక్చర్లలో చేస్తున్నాను ఇవి ఎలాగో పూర్తి చేసి ఈ సినీ ఫీల్డు నుంచీ తప్పుకోవా- లనుకుంటున్నాను ఎందుకంటే నాకు ఆరోగ్యం సరిగా ఉండటం లేదు మా చిన్నాన్నగారికి తెలుసు నా విషయం అనారోగ్యంతో బాధపడుతున్న నాతో పిక్చర్ తీయాలనుకొంటే మీరు చాలా ఇబ్బంది ఫడవలసి వస్తుందండీ అంది అమృత 'అబద్ధం ఆడక తప్పలేదు లేకపోతే ఈ అశాంతి ప్రపంచం నుంచీ తనకు విముక్తి లభించేటట్లు లేదు

మీకు అనారోగ్యమా! పైకి ఎంతో ఆరోగ్యంగా, నవనవలాడుతూ కనిపించే మీరు వ్యాది గ్రస్తులంటే ఎవరూ నమ్మరు చంద్రవంకగారూ! పోనీ, మీకు అంతగా అనుమానంగా ఉంటే- నాకు తెలిసిన ఫా రిన్ రిటర్న్‌డ్ డాక్టర్ ఉన్నాడు అతడి దగ్గర చెకప్ చేయించుకోండి కొంచెం ఆలస్యంగానైనా మీతోనే పిక్చర్స్ తీయాలనుకుంటున్నాను పా రితోషికం ఎక్కువ కావాలంటే డిమాండ్ చేయండి ఇస్తాను అన్నాడు నిర్మాత జిడ్డులా పట్టుకొని

పారితోషికం తక్కువ అని నేను బెట్టు చేయటం లేదు ఐనా వెతుక్కుంటూ వచ్చే అవకాశాలను ఎవరు కాలదన్నుకుంటారు చెప్పండి? సమస్యల్లా నా ఆనారోగ్యమే ఏ స్పెషలిస్ట్ డాక్టర్ దగ్గరికి వెళ్ళి చెకప్ చేయించినా అతను చెప్పగలిగేది ఒకటే మాట- నాకు క్యాన్సర్ అనే! నా స్వార్థం చూసుకొని మిమ్మల్ని ఆర్థికంగా నష్ట పెట్టటం నాకు ఇష్టం లేదు అందుకే ఈ గోల్డెన్ ఆపర్ట్యూనిటీలను స్వచ్ఛందంగా వదులుకుంటున్నాను'- అని మరో గట్టి అబద్ధం చెప్పింది దాంతో కొంచెం వెనక్కు తగ్గాడు ఆ నిర్మాత

మీదెంతో మంచి మనసు చంద్రవంకగారూ! తమకు ఏవైనా లో వ్యాధులున్నా సర్వ సాధారణంగా బయట పెట్టరు నటీనటులు మీరు అందుకు భిన్నంగా నిర్మాత నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని ఉన్న విషయం చెప్పేశారు కృతజ్ఞుణ్ని భీమసేనరావు- గారూ! తప్పేదేముంది మరో నటి కోసం ప్రయ- త్నిద్దాం అని లేచాడు, ఆ నిర్మాత బారంగా

అంతసేపూ అమృత ఆ నిర్మాతతో మాట్లాడుతుంటే పచ్చి వెలక్కాయ గొంతుకు అడ్డు పడ్డట్లు ఊరు- కుండిపోయాడు భీమసేనరావు ఏమీ మాట్లాడ- కుండా ఎందుకంటే అతడికి అమృత మనస్థితి పూర్తిగా అర్థమైపోయింది ఆమె ఐహిక బోగాలకు, సుఖాలకు అతీతురాలైన- విచిత్ర వ్యక్తిగా తోచింది సినిమాల్లోనటించాలని అమృతకు ఏ కోశానా లేదు ఒక వేళ మొండితనానికి పేరాశకు పోయి తను వత్తిడి చేస్తే మొదటికే మోసం రావచ్చు ఆమె మనసు విరిగిపోతే ఇప్పుడు షూటింగ్ జరుగుతున్న రెండు పిక్చర్లూ గాలికి వదిలేసి ఏ అర్ధరాత్రో చెప్ప పెట్టకుండా ఎటో ఉడాయించేస్తే? అప్పుడు తన పరిస్థితి ఏమిటి?- అలా ఆలోచించే అమృత తనకు క్యాన్సర్ అని ఆ నిర్మాతకు చెబుతున్న అబద్ధపు వార్తను ఖండించనేలేదు పైగా నిజమేనన్నట్టు తల ఊపి ఊరుకున్నాడు

మా చంద్ర ఏదో అనారోగ్యంతో బాదపడు- తున్నట్లు తెలుసు తప్పితే ఆమెకు క్యాన్సరని ఈరోజు వరకూ నాకు తెలియదు ఇంత కాలం నేను బాదపడిపోతానని ఆ రహస్యం బయట పెట్టి ఉండదు ఈ రోజు తప్పని పరిస్థితుల్లో చెప్పేసింది అసలు విషయం ఆమె అసలు అనారోగ్యం గురించి మీతో పాటే నాకూ- ఇప్పుడే తెలిసిందండీ! - అంటూ తన తప్పు లేకుండా ఆ నిర్మాతకు సర్ది చెప్పి అతడితో పాటు కారులో బయటికివెళ్ళాడు భీమసేన- రావు

అఖిల భారత స్థాయిలో నటిగా గుర్తింపు పొందే అవకాశాన్ని పోగొట్టుకున్నావు కద అమృతా! అలా అని నిన్ను తప్పు పట్టటం లేదులే ఎందుకంటే మొదట్నుంచీ ఈ ఫీల్డు అంటే నీకు ఇష్టం లేదు అదే నీకు వచ్చిన ఈ చక్కటి అవకాశం నాకే వచ్చి ఉంటే అంది హైమ

ఇటువంటి అవకాశమే కాదు ఇంతకు మించిన సువర్ణావకాశాలు నీకు వస్తాయ్- అలా రావాలని నేను కోరుకుంటున్నాను హైమా! అంది అమృత

నీ నోటి చలవ అక్కా ఆరిపోయే దీపాన్ని వెలిగించావ్ అన్ని విధాలా నా శ్రేయస్సు కోరే నువ్వు నిజంగా నా అక్కవే మనది గత జన్మాను- బంధం అనిపిస్తోంది అక్కా! అంటూ తన కృత- జ్ఞతలు మరొకసారి తెలుపుకొంది హైమ


(ఇంకా ఉంది.)

ఇటీవల 'చేతన' సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో విడవలూరు (నెల్లూరు జిల్లా) ప్రభుత్వ కళాశాల ఆంధ్రోపన్యాసకులు డా టి గోపాలకృష్ణారావు రచించిన 'తెలుగు - కన్నడ జానపద రామాయణాలు' అంగ్ల గ్రంథాన్ని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు డా జి ఎన్ రెడ్డి ఆవిష్కరిస్తున్న దృశ్యం



చిలక

వి.వి.బి.
రామారావు



వయసు ఇరవై రెండు ఎత్తు ఐదు నాలుగు చురుకుగా నాజూకుగా అందంగా బొమ్మలా ఉంటుంది అంత సన్నమూకాదు అలాగని ఒత్తరీ-కాదు కళ్ళు మిలమిలాడుతూ ఏవేవో చిలిపి ఊహలు ప్రతిబింబిస్తూ ఉంటాయి ఉత్సాహం చిందులేస మతాబులాంటి పిల్ల అన్నపూర్ణ

అన్నపూర్ణని పూర్ణిమ అని కొందరూ, అనూ అని కొందరూ పూర్ణమ్మ అని కొందరూ పిలుస్తుం-టారు పూర్తిపేరు ఎమ్ అన్నపూర్ణ మన్నపూర్ణా అని పిలిచినా అన్నపూర్ణ బాధపడదు అదో తత్వం

"జడివాన పడుతూ ఉంటే, రివ్వున రొజ్జగాలి వీస్తూ ఉంటే, కిటికీలు మూసేసి, ఫ్యాన్ ఒకటిలో పెట్టుకొని డన్‌లప్ బెడ్‌మీద రగ్గుకప్పుకొని ' పడుకుని ప్రక్కన ప్లేట్లో వేడి వేడి పకోడీలు నములుతూ, వెచ్చగా ఛేజ్ నవల చదువుకుంటూ ఉంటే చెప్పలేని ఆ హాయి ఎంతో వెచ్చగ ఉంటుందోయీ అంది అన్నపూర్ణ ఓ రోజున

హోరున వాన కురుస్తూంటే వానలోకి చూస్తూ

లంచ్ రిసెస్ పిల్లకాయలు క్యారియర్లూ బాక్సులూ దబదబ శబ్దం చేస్తూన్నారు

" ఈ రెండో క్లాస్ బోర్! నైన్సు అయితే బాగుణ్ణు హాయ్! నీరజా! నువ్ ఈ రోజు ఏం తెచ్చుకున్నావ్?

అన్నపూర్ణ మాటలు నీరజ వింటూనే ఉంది

పులిహోర!

అబ్బ! నాకెంత ఇష్టమో! రెండు చెంచాలు నీరజ చెంచాతో నే తీసి నోట్లో వేసుకుంది

నువ్వంటే నాకు బోల్డు అసూయ రోజూ ఏదో ఒక స్పెషల్! నిన్న పూరీ మొన్న సొజ్జప్పాలు– నేను సాంబారన్నం లేకపోతే పెరుగన్నం అంతే! గులాబ్-జామ్ చేద్దామనుకొన్నా కాని గోపాల్ లేకపోతే ఏమిటో నోయ్ స్వీట్ తినబుద్ధి కాలేదు

"నీరజకి అన్నపూర్ణ స్వగతాలు వినడం ఎంతో హాయి మరో ఫ్లాష్ బ్యాక్ వినడానికి సిద్ధపడింది

క్వాలిటీలో ఏం తీసుకుంటావ్? అన్నాడు గోపాల్ గోపాల్ గురించి నీరజకి ఆమె కలిసిన గంటలోనే చెప్పేసింది అన్నపూర్ణ గోపాల్ ఇప్పుడు జిప్‌మర్‌లో ఉంటున్నాడు పెళ్లయి ఏడాది దాటినా కాపురం పెట్టడం కుదరడంలేదు జిప్‌మర్ అంటే తెలుసా?

తెలీదు'

జవహర్లాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ అండ్ రిసెర్చ్! జె ఐ పి ఎమ్ ఏ ఆర్ వివరాలు పూసగుచ్చింది

గోపాల్‌తో నీ పెళ్లి అయిందా? మరి ఇంత-దూరం నీరజ మనసులో ప్రశ్న మెదలినా బయటికి రానివ్వకుండా పెదవులు బిగపట్టింది

ఇంతలో అక్కడికి మూర్తి రానే వచ్చాడు

హలో అన్నపూర్ణగారూ! ఏమిటో మినీ లెక్చర్! నేనూ వినవచ్చా!

"వెల్‌కమ్ అండ్ వెల్‌కమ్! జిప్‌మర్ గురించి చెబుతున్నా గోపాల్

"గోపాల్?

"మై హస్బెండ్!

"ఐసీ!" మూర్తి బోల్డు డీలా పడిపోయాడు

కపిల్‌దేవ్ గవాస్కర్ కంటి ఎబెటర్ ప్లేయర్ తర్డ్ టెస్ట్‌లో అన్నపూర్ణ గోపాల్‌ని మరిచి-పోయిందనిపించింది నీరజకి మూర్తి వెళ్లిపోగానే అంది అన్నపూర్ణ గోపాల్ కేవలం భర్త మాత్రమే-కాదు ప్రియుడు, సఖుడు బాంధవుడు! తియ్యనిది తిననక్కరలేదు చూస్తే చాలు మెత్తనిది ముట్టు-కుంటే, అందమైన రంగులు కనబడితే సువాసన సోకితే నాకు గోపాల్ జ్ఞాపకం వస్తాడు సెంటిమెంట్ అని కొట్టి పారేస్తే నేనేం చెయ్యలేను వలపు అంత తియ్యటిదాన్ని కేవలం సెంటిమెంట్ అనేయడం నేరం" గుండె చేత్తో రాసుకుంటూ అంటోంది అన్నపూర్ణ

పెళ్లయి ముగ్గురు పిల్లల్ని కన్న ఓ ఆవిడ ఆమె వంక వింతగా చూస్తోంది

ఏనికిడి ప్రాంతంలో ఉన్న జంట్స్ ఆమెనుంచి చూపు మరల్చుకోలేక, అలాగని కళ్లప్పగించి చూస్తూ ఉండనూ లేక తబ్బిబ్బు పడుతూంటే ఏమిటేమిటో ఆలోచనలు – కలగా పులగంగా

నీరజకి అన్నపూర్ణ మాటలు వింటూంటే అంద-మైన కలకంటున్నట్టుంది

క్లాసులు అయిపోయాయి పిల్లలు రిక్షా లెక్కుతూ ఉంటే పర్యవేక్షిస్తున్నారు ప్రైవేట్ కాన్వెంటు టీచర్లు

– మా అత్తగారు నన్ను తిట్టుకుంటూ ఉంటారు ఈ ఉద్యోగం చెయ్యడం దండగని ఆవిడ అభి-ప్రాయం నాలుగు వందలని కాదు ఐలవ్ లిబర్టీ దిస్ ఈజ్‌ది లైఫ్ ఐ లవ్!

అన్నపూర్ణ చాలా రోజులనుంచి అడుగుదా-మనుకొంటున్నాను మా ఇంటికి రాకూడదూ! ప్లీజ్! ఈ రోజే!

నో నో! రూమ్‌కి పోవాలి ఈ రోజు గోపాల్ దగ్గరనుంచి లెటర్ డ్యూ! మరేం అనుకోకు! థాంక్స్‌ఫర్ ఆస్కింగ్ మీ! అన్నపూర్ణ వడివడిగా వెళ్లిపోయింది

సుమతి నీరజ దగ్గర కొచ్చింది

– ఈవిడ విషయం కొంచెం చూసుకోవాల్సిందే! అత్తగారు వద్దంటూ ఉంటే భర్త డాక్టరయితే మామగారూ డాక్టరే అయితే అరవై మైళ్ల దూరం వచ్చి ఇక్కడ ఈ ఉద్యోగం ఎందుకు చెయ్యాలి? అసలు కొంత మందిని మనం అర్థం చేసుకోలేం

"అర్థం చేసుకోవాలనుకోడమూ ప్రయత్నం చెయ్యడమూ రెండు అవివేకమే! కాని ఈవిడంతా డాబు, బడాయి, పోజు ఆమె మాటలకీ, చేతలకీ, ఆమె బ్రతుక్కీ పొంతన కుదరడంలేదు మూడో క్లాస్ పిల్లలకి వర్క్ ఇచ్చేసి టేబుల్‌మీద కాళ్లు పడేసి నవల చదువుకుంటోంది నిజంగా పెళ్లయితే ఈ వన్నెలాడిని ఆ భర్త అయినా మనకి ఇతరుల విషయాలు అనవసరం! సీనియర్ టీచర్ తెంచేసింది ఆమె భర్త ఒక స్కూలుకి హెడ్-మాస్టరు ఈవిడకి టీచర్ కావల్సిన అర్హతలు లేవు కాబట్టి ఒకరిని విమర్శించ కూడదను-కుంటుంది తెంచేసి రక్కువ ప్రక్కకు తిరిగి చీర కుచ్చెళ్లు సర్దుకుంటోంది

– నీరజా, నాకో రెండు వందలు కావాలి ఇవ్వ-గలవా?

రెండు వందలే మీ సదభిప్రాయానికి సంతోషం కాని అన్నపూర్ణగారూ నేను దనవంతురాలిలా కనపడుతున్నానా?

గారు అనకు లెద్దూ! ఏదో అడిగా జస్ట్ పర్ గెట్ ఇట్ కలుసుకున్న మూడు రోజుల్లోనే వాళ్ల పరిచయం ఏకవచనంలోకి మొగ్గ తొడిగేసింది

అన్నపూర్ణలో ఏదో ఆకర్షణ ఏదో క్రొత్తదనం – ఏదో వింతదనం ప్రత్యేకత కొట్టవచ్చినట్టు భళ్ళున ఎండ వచ్చినట్టు కనపడతాయి నీరజకి ఆమెని ఎన్నో ఎన్నెన్నో అడగాలని ఉంటుంది కాని బిడియం - గుడ్ మ్యానర్స్ అడ్డువస్తాయి

– నీకు జ్వరమా? స్కూలుకి రాకపోతే ఎందుకో అనుకొన్నాను చెప్పకేం చూపులకి పెళ్లివాళ్లొచ్చా-రేమో ననుకున్నాను సుమా! మందు వేసుకున్నావా?

ఆ! తలనొప్పి ఒళ్ళు నొప్పి కాళ్లు పీకులు!


కాళ్లు పట్టనా?

ఆ చనువు ఆ ఆత్మీయతకి నీరజ నీరైపోయింది -

ఆ అన్నపూర్ణలో ఏదో ఆకర్షణ ఉంది సుమా! అటు మూర్తి, ఇటు డాన్సన్ సుబ్బారావు రమణయ్య ఏ ఒక్కరూ ఆమెను ఒంటరిగా ఉండనివ్వరు గలగలా ఆవిడ మాటాడేస్తూ ఉంటే నోళ్ళు వెళ్ళబెట్టి వింటూ మైమరచి పోతారు

–సునీలతన ఆసూయ, బాద వెళ్ళగక్కింది

వంద నోటు చిల్లర ఉందా? మధుమతి వచ్చింది



"సారీ! నిన్న మధ్యాహ్నమే అన్నపూర్ణకిచ్చేశా"

అన్నపూర్ణకా?

ఏదో అర్జంటుగా కావాలంది. ఒక్క పది నా దగ్గర ఉంచుకొని ఉన్న నూరూ ఇచ్చేశా

నిన్న సాయంకాలం స్మగుల్డ్‌లో దొరుకుతోందని ఎలక్ట్రానిక్ వాచ్ ఉన్న బాల్ పెన్ కొంది నూరు రూపాయలిచ్చి వాళ్ళాయన బర్త్ డే గిఫ్ట్‌ట

ఈ మాటలు విన్న తర్వాత నీరజ క్లాసుకి వెళ్ళిపోయింది - హాయ్! నీరజా! క్లాస్‌లో నే అలా గొంతు చించుకుంటూ కూర్చోపోతే అప్పుడప్పుడు బయటికి వస్తూ ఉండకూడదూ!

క్లాస్ గుమ్మం దగ్గిర నుంచుని అడిగింది

పాఠం చెబుతున్నా!

జస్ట్ ఎ మినిట్! చిన్న మాట, ఇలారా!" నీరజ బయటకు వచ్చింది

"ఏం లేదు ఓ ఇరవై ఇస్తావా? అర్జంటుగా కావాలి పోస్టాఫీస్‌కి పంపుతున్నా నారాయణని దీన్ని పోస్ట్ చేయించాలి పార్శిల్ చూపించింది

ఇరవై నా దగ్గర లేవే!?

పోనీ ఓ పది ఇయ్యి గోపాల్‌కి పెన్, వాచ్ కొన్నా పంపాలి

నీరజ పర్స్ తీసి నోట్లు, చిల్లరా లెక్కపెట్టింది

తొమ్మిదే ఉన్నాయ్!

చాల్లే, ఇలా ఇయ్!"

అన్నపూర్ణ గబగబా స్టాఫ్ రూమ్ వంక వెళ్ళిపోయింది - సాయంకాలం ఇంటికి వెళుతూ అడిగింది నీరజ

ఈరోజు రాకూడదూ!"

"ఓ మీ ఇంటికా? మరో రోజు వస్తా నీరజా, ఏమనుకోకు! పిలిచే వాళ్ళుంటే వెళ్ళడానికి నాకేం అభ్యంతరం లేదు కాని ఇవాళ సాయంకాలం బట్టల రేవు మూడు నాలుగు రోజుల నుంచి అనుకుంటున్నా! ఈ చీర రెండో రోజు కట్టాలంటే భలే చిరాకు ఉతికి ఇస్త్రీ చేసుకోవాలి ఏదో ఒక రోజు వస్తాగా పోనీ నువ్వే నా రూమ్‌కి రాకూడదు, ఆన్ ఎనీ డే యు ఆర్ వెల్‌కమ్! నేను ఈ ఊళ్ళో రమ్మని ఆహ్వానించినది నిన్నొక్కర్తినే ఐ లైక్ యూ కొత్త కోవెల వీధిలో డాక్టర్‌గారి పెద్దింటికి ఎదురుగా ఎత్తు అరుగుల ఇల్లుకు కుడి వైపు భాగం ప్లీజ్ కమ్!"

- గబ గబా వెళ్ళిపోయింది అన్నపూర్ణ బట్టల రేవు మధ్య నీరజకి ఆమెను డిస్టర్బ్ చెయ్యడానికి మనస్కరించలేదు

మరి నాలుగు రోజులు పోయాక అటుగా వెళ్ళాల్సి వచ్చి తలుపు కొట్టింది

"వచ్చే! ఎవరదీ?" లోపలనుంచి అడిగింది అన్నపూర్ణ

నీరజ!"

"హాయ్! రా! " నీరజ లోపలికి వెళ్ళగానే తలుపు గడియ వేసింది

లక్షణం !

పెళ్ళిపీటలమీద
మూడు ముళ్ళు పడి
దంపతులొకటయ్యేక
' కోడలు కొంగు
కొడుకు వదలడన్న
కన్న తల్లి శంక
గురువింద గింజ తంతు

—మాధవరపు కృష్ణ

చిలక

నీరజ అన్నపూర్ణ అవతారం చూసి అలా నుంచుండి పోయింది బ్రా లంగా ఓణీ లాంటిది వేసుకునుంది

"ఇవన్నీ గోపాల్ గిఫ్ట్స్!

నీరజకి నోరు పెగలలేదు

అన్నపూర్ణ మనసులో ఎత్తులకి నిజ జీవితంలో గతుకులకి , గుంటలకి పొంతన లేదు డబ్బు అనేది దేవుడు సృష్టించకపోతే - లేకపోతే మనిషి తయారు చేసుకోకపోతే - దానికీ సుఖానికీ సంబంధం లేకపోతే ఎంత బాగుణ్ను

ఆశ్చర్యపోకు ఈ గదిలో ఫ్యాన్ లేదు నా కేమో ఉక్క బాధ ఉక్కా, దోమలూ రెంటినీ తప్పించుకోడానికి సుమారు రోజూ సెకండ్‌షో సినిమాకు పోతాను అట్నుంచి వచ్చాక ఎక్కడ పడుకున్నా ఇట్టే నిద్ర పట్టేస్తుంది

నీరజ తేరుకొని గది చుట్టూ కలియ చూసింది ఓ ప్రక్క చాప, ఒక మూల ఒత్తుల స్టవ్ దండెంలా కట్టిన తాడు మీద అంచ లంచలుగా మాసిన చీరలు - లోపల బట్టలు

అరె నువ్ నుంచునే ఉన్నావ్!

చాప మీద చతికిలపడింది నీరజ అక్కడి ఉన్న పుస్తకం తీసి చూసింది - బ్రాందీ పర్ బ్రేక్‌ఫాస్ట్!"

"ఇదేమిటి?

గోపాల్ ఎక్కడో రైల్వే స్టేషన్లో కొన్నాడట మేరీ యే కార్లీ గ్రూప్' నిన్ననే అయిపోయింది మరేదిలేక ఇది చదువుతున్నా, ఛేజ్ క్రిస్టీ చదివి చదివి విసుగొచ్చింది మిల్స్ అండ్ బూన్ వయసు దాటిపోయాం నా సొదలో నే ఉన్నా సారీ! టీ తాగుతావా?

వద్దులే ప్లీజ్! కాసేపు కబుర్లు చెప్పుకుందాం ఇప్పుడేం చెయ్యకు

- తలుపు ఎవరో కొడుతున్నట్టుంది! మెల్లగా వినపడుతున్న శబ్దం విని నీరజ అంది కాసేపు మౌనం తర్వాత

కాస్త నువ్ తియ్! ఎవరో నువ్ చూసి లేనని చెప్పి పంపేయ్!" అన్నపూర్ణ లేచి నుంచుంది

ఎవరండీ? తలుపు ఓరగా తెరిచి నీరజ అడిగింది

నువ్వేనా అమ్మా అన్నపూర్ణ అంటే?

కాదండి మీరు?

విశాఖపట్నం నుంచి వచ్చా! లోపలకు రావచ్చా నేను అన్నపూర్ణను ఎప్పుడు చూడలేదు ఆ అమ్మాయి లోపల ఉందా?

లోపలికి రండి! అన్నపూర్ణ పిలిచింది అన్నపూర్ణ అంత తొందరగా చీర ఎలాగు కట్టేసుకోగలిగిందో నీరజకు అంతు పట్టలేదు

క్షమించాలి మిమ్మల్ని నే నెప్పుడూ చూడలేదు డాక్టర్ రవీంద్రగారి ప్రయివేట్ క్లినిక్‌లో కంపౌండర్ని ఆయన కొడుకు గోపాల్ పెద్ద డాక్టర్‌గారు నన్ను ఇక్కడకు పంపించారు వారబ్బాయిగారిని మీరు ప్రేమిస్తున్నారటగా అబ్బాయి గారికి పెళ్ళి కుదిరింది

- తెల్లబోయింది నీరజ

అలా కూచోండి గోపాల్ నేను క్రిందటి సంవత్సరం పెళ్ళి చేసుకొన్నాం మీ పెద్ద డాక్టర్ గారికి ఆ విషయం తెలుసును అని నాకు తెలుసు

నాకు తెలియదమ్మా! మీరంటే పెద్ద డాక్టరు గారికి జాలి, ఆపేక్షా రెండూ ఉన్నాయనే నా నమ్మకం మీకు కొంత డబ్బు ఇవ్వాలని అనుకుంటున్నారు మిమ్మల్ని వచ్చి తీసుకోమన్నారు ఆయన డబ్బు విషయంలో నన్ను కూడా నమ్మరు నాతో కూడా తీసుకు రమ్మని చెప్పి నన్ను పంపించారు గోపాల్‌గారు ఢిల్లీలో పెళ్ళి చేసుకొని అక్కడినుంచి ఈనెలాఖరుకి లిబియా వెళ్ళిపోతున్నారు ఆయన మిమ్మల్ని ఆస్పత్రిలో పరిచయం చేసుకున్నట్టు నాకు తెలుసు మీకు బొత్తిగా అన్యాయం జరగకూడదు సామాన్యుడిని నేను వాళ్ళ దగ్గర బ్రతుకుతున్నవాడిని ఇంతకంటె నేనేం చెయ్యలేను ఒక అనాధకు అన్యాయం జరుగుతోందని మాత్రం నాకు తెలుసు మీకు డబ్బు కావాలనుకుంటే నాతో రండి! 'న్యాయం 'మంచి' పీటమీద నేనేం చెప్పే స్థితిలో లేను నన్ను మీరు అపార్థం చేసుకోరనే నా విశ్వాసం

ఆయన లేచాడు

అన్నపూర్ణ మాటాడలేదు ఆయన వెళ్ళిపోతుంటే నీరజకి మతిపోయినట్టయింది

"నీరజా! ప్లీజ్! ఏం? అలా ఉండిపోయావేం? మాట్లాడు నీరజా మాటాడు సే సమ్ థింగ్! ఎనీ థింగ్ యూ లైక్! నాలో విచారం ఏమాత్రం లేదు ఇది ఇలా జరుగుతుందని నా కెప్పుడో తెలుసు నాలో ఆవేశం లేదు ఆలోచన లేదు ఆలోచించే మనుషులకు విషాదం తప్ప మరేం మిగలదు తెలుసుకోవాల్సింది సంపూర్ణంగా తెలుసుకున్న వాళ్ళకి విషాదం ఉండదు నిర్లిప్తతే ఉంటుంది నీరజా, మాటాడు నీరజా, ఏదైనా సరే!

నీరజ సమాదానం చెప్పలేకపోయింది చెప్పడానికి ఏమీ లేక, చేష్టలుడిగి అలా ఆమె వంకే చూస్తూ ఉండి పోయింది

"నీరజా నువ్ నా గురించి ఏమనుకొంటున్నావ్? ఉరికే ఎకడమిక్ ఇంటరెస్ట్‌తో అడిగా అంతే సమాధానం ఆశించి కాదు ఆస్పత్రి బెడ్ నుంచి, స్విమ్మింగ్-పూల్ స్కేటింగ్ రింక్ కులాసాగా చిలకల్లా ఆనందంగా, నిర్విచారంగా తిరిగాం అనాధయిన నన్ను చేరతీసి పెంచిన బంధువులతో నాకు పొసగలేదు వాళ్ళకు దూరమ్మెయ్యాను మామూలుగా జీవించడం కంటె చిలకలా ఎగరడం నా కిష్టం నాకు పెళ్ళయింది నిజంగా గోపాల్‌తో ఎవరు నమ్మకపోయినా నువ్ నమ్ము నమ్ముతావనే నా ఆశ గోపాల్‌కి నేనంటే ప్రేమ అంతకంటె ఎక్కువ తండ్రంటే భయం కాని నేను ఎప్పటికయినా ఆ భయాన్ని నా ప్రేమతో జయిస్తానని ఆశించాను కాని నేను ఓడిపోతున్నానని నాకు తెలుసు గోపాల్ రెండు నెలలుగా నాకు ఉత్తరం వ్రాయలేదు కాబట్టే ఈ ఊరు వచ్చి ఈ ఉద్యోగంలో చేరాను విశాఖలో ఒంటరిగా ఉండలేక పోయాను గోపాల్ కోసం ఆనందంగా, విలాసంగా, ఆరోగ్యంగా కనపడాలని అనుకున్నాను ఇక నాకు ఆపేక్షలేం లేవు ఐ యామ్ సారీ ఫర్ దిస్ బ్యాడ్ ఎంటర్‌టయిన్‌మెంట్! కొన్ని జీవిలంటేనే ఎందుకు పుట్టామో, ఏం సాధిస్తామో తెలియదు వేదాంతిలా నవ్వింది అన్నపూర్ణ

నువ్వేం చేస్తావ్? అని అడగాలనుకుందే గాని అడగలేక పోయింది నీరజ అన్నపూర్ణకి తక్షణం కావల్సింది ఏకాంతం వెంటనే నీరజ ఇంటి కొచ్చేసింది

– మరుసటిరోజు స్కూల్లో ఒక దారుణమ్మైన వార్త అన్నపూర్ణని ఉద్యోగంలోంచి తీసేసారు పాఠాలు బాగా చెప్పడం లేదని కాదు బి ఈడి ట్రెయినింగ్ లేదు కాబట్టి అన్నపూర్ణ స్కూలుకి రాలేదు శలవు చీటీ పంపించింది

సాయంకాలానికి అన్నపూర్ణ శవాన్ని పోలీసులు కనుక్కున్నారు ఆమె స్వదస్తూరీతో నీరజకి రాసిన ఉత్తరం వాళ్ళుంచేసుకొని ఫోటోస్టాట్ కాపీ నీరజకిచ్చేశారు

నీరజా,

నే నెవరో నీకు తెలియదు నేనంటే నీకు అబిమానం అని నా మనసు చెబుతోంది నామీద ఎవరయినా అభిమానం చూపిస్తే నాకు ఆశ్చర్యమే కలుగుతుంది ముందు పక్షిలా గాలిలో ఎగరాలనుకున్నా, చిలకలా ఉన్నా చిలకలా ఉందామనుకున్నా

కాని చిలకకి ఒక పంజరమయినా కావాలి ఒక గూడయినా కావాల పంజరం బ్రతుకు అందంగా ఉండక పోయిన కొంతవరకు రక్షణ అయినా ఉంటుంది గూడు నాలాటి అభాగినులకు ఎలా చెప్పు?

చిన్నతనంలోనే అన్ని పోగొట్టుకొన్నాను నాకు గూడు లేదు పంజరం దొరుకుతుందని పెళ్ళి చేసుకున్నాను కాని పంజరం దొరకడం కూడ చిలకకి అదృష్టమేనేమో!

నా కోసం విచారించకు ఏనాటికయినా గోపాల్‌కి ఈ ఉత్తరం జత చేసి ఓ చీటి వ్రాయి నేను ఈ ఉత్తరం ఆయనకు పంపమన్నానని ఒక్క ముక్క చాలు లెట్ హిమ్ లివ్ హేపీలి!

నాకు డబ్బెందుకు! ఆ కాంపౌండరు కంటె ఆ తండ్రి కంటే ముందు గోపాల్‌కి ఆ ఆలోచన వచ్చి ఉంటుంది గోపాల్‌ది చాలా జాలి గుండె ఎ వెరీ స్వీట్ యంగ్‌మాన్! ప్రపంచం సంగతి తెలిసే గోపాల్ ఇచ్చిన నిద్ర మాత్రలను విమోచన సాధనంగా పదిల పరుచుకున్నాను


ఎగిరి పోతున్న చిలక

నీ అన్నపూర్ణ

విశాఖ వెళదామనుకొని బస్టాండ్‌కి వచ్చిన నీరజ ఎందుకో చటుక్కున ఆ ప్రయత్నం విరమించుకొని ఇంటి దోవ పట్టింది □



నగర శిల్పకళా వైభవం



ఉగ్ర నరసింహస్వామి ఏక శిలా విగ్రహం

గాన్ని సృష్టిం-
సామ్రాజ్యం ఈ
6 వ సంవత్సరంలో
ంగమ సోదరులు.
విద్యారణ్యస్వామి
రు సమారు రెండు
స్కృతికి రక్షణగా,
సామ్రాజ్యం ఇది
లిత కళలన్నింటిని
ఆధ్వర్యంలో వాస్తు
లేఖనంలాంటి లలిత
ష్ణను అందుకున్నాయి
రం దీనినే ప్రస్తుతం
లుస్తున్నాము ఇది నేటి
హాస్పేట్‌కు 8 కి మీ దూరంలో
ప్రఖ్యాత చారిత్రక నగరాలలో ఇది
యనగర సామ్రాజ్యాన్ని నాలుగు రాజ
శాలు పాలించాయి అవి– 1 సంగమ (1336 - 1485), 2 సాళువ (1485 - 1506), 3 తుళువ (1506 - 1576), 4 ఆరవీటి (1576 - 1685) వంశాలు


విజయనగరరాజుల వాస్తుశిల్పం:

రాజధాని (హంపి) విజయనగర చక్రవర్తుల రాజధాని నగరమైన హంపిని విదేశీయాత్రికులు సైతం పొగిడారు ఈ నగర నిర్మాణం అత్యద్భుతం. ఇక్కడగల దేవాలయాలలో వున్న శాసనాలవల్ల హంపిలోని నిర్మాణ వివరాలు తెలియవస్తున్నాయి. వీరి పరమత సహనానికి నిదర్శనంగా జైన, మహమ్మదీయ, క్రైస్తవ కట్టడాలు కూడా ఈ నగరంలో వున్నాయి సంగమ వంశంలోని రెండో దేవరాయల (1424 - 1446) కాలంలో విజయ-నగరాన్ని (హంపి) దర్శించిన పారశీక రాయబారి అయిన అబ్దుల్ రజాక్, ఇటలీ యాత్రికుడు అయిన నికోలో కాంటే సామ్రాజ్య వైభవాన్ని వేనోళ్ల కొని-యాడారు వారి మాటలలో చెప్పాలంటే "విజయ-నగరం చుట్టుకొలత 60 మైళ్ళు, నగరం చుట్టూ ఏడు ప్రాకారాలున్నాయి ఒక గోడకు మరో గోడకు మధ్య పంట పొలాలు, దుకాణాలు వున్నాయి ఏడవ ప్రాకారం లోపల అత్యంత మనోహరమైన రాజ ప్రాసాదం, ఉన్నతోద్యోగుల భవనాలు వున్నాయి. విశాలమైన రోడ్లు, ఇరువైపులా ఆలయాలతో నగరం తీర్చి దిద్దబడింది సుభిక్షమైన ఐశ్వర్యంతో తుల-తూగుతూ వున్న ఇంతటి వైభవం గల నగరాన్ని కనీ వినీ ఎరుగము."


విజయనగర చక్రవర్తులు వారి రాజధాని నగరం-లోను, వారి సామ్రాజ్యంలోని అనేక ఇతర ప్రాంతాల-లోను సుందరమైన దేవాలయాలను నిర్మించి వారి కళాతృష్ణను తీర్చుకున్నారు. వీరు నిర్మించిన ఆలయాలకు ఎత్తైన గాలి గోపురాలతో కూడిన శిలా ప్రాకారాలు, విశాలమైన రంగ మండపాలు ముఖ్య లక్షణాలు. ఈ మండపాలు వివిధ రూపాల స్తంభాలతో మనోహరంగా వుంటాయి. వీరి శిల్పం చాళుక్య, హొయసాల శిల్ప సాంప్రదాయానికి పరాకాష్ఠ అని చెప్పవచ్చు.

భవనాలు : విజయనగర శిల్పులు తమ కళా-నైపుణ్యాన్ని అత్యద్భుతమైన కోటల, రాజ ప్రాసాద భవన నిర్మాణాలలో చూపించారు. హంపి కోట గోడలు, బురుజులు, రాజ ప్రాసాదాలు, రాణి-

విరలాలయం



ఏక శిలా రథం - హంపి విఠలాలయం




వాసాలు, నీటి పారుదల సౌకర్యం, స్నాన వాటికలు, దసరా దిబ్బ (భువన విజయం జరిగే ఆస్థాన మండపం), దర్బారు హాలు, అశ్వ, గజశాలలు పద్మమహల్, తులాభారం, చంద్రగిరి కోటలోని వేసవి విడిది, మధురైలోని తిరుమల నాయక ప్రాసాదం, జింజీ కోట, గుత్తి, పెనుకొండ, చంద్రగిరి, గండికోట, పుష్పగిరి ప్రాంతాలలోని కోటల, భవనాల నిర్మాణం విజయనగర కళాకారుల పనితనానికి నిదర్శనంగా నేటికీ నిల్చి వున్నాయి ఈ కోటలలోని సామాన్యులు, వర్తకులు, రాజోద్యోగులు నివసించే భవనాలు కూడా కళాత్మకంగా తీర్చిదిద్దబడ్డాయి

విజయనగరం హిందూ వాస్తు శాస్త్రంలోని ఎనిమిది రకాల నగరాలలో ఒకటైన 'పద్మక' వర్గంలో శ్రీ చక్రపద్ధతిలో నిర్మించబడింది

హంపి ఆలయాలు విజయనగర ఆలయ నిర్మాణం శ్రీకృష్ణదేవరాయల, అచ్యుతరాయల కాలంలో వికసించిందని చెప్పవచ్చు విజయనగర ఆలయాలకు సాధారణంగా రంగ మండపం, ముఖ మండపం, అంతరాళం, గర్భగృహం వుంటాయి హంపిలోని హజారామాలయం, విఠలస్వామి ఆలయాలు విజయనగర రాజుల శిల్ప కళా నైపుణ్యానికి మచ్చుతునకలు హజారా రామాలయాన్ని రాజులు, రాణులు ప్రత్యేకంగా, వ్యక్తిగతంగా పూజలు చేయడానికి శ్రీకృష్ణ దేవరాయలు నిర్మించాడు ప్రధాన ఆలయానికి గర్భగృహం, అంతరాళం, ముఖ మండపం వున్నాయి ముఖ మండపంలోని స్తంభాలమీద, అంతరాళం, గర్భగృహం వెలుపలి గోడల మీద పౌరాణిక, రామాయణ దృశ్యాలు రమ్యంగా చెక్కబడ్డాయి ఆలయం చుట్టూ ఎత్తైన ప్రాకారం వుంది

విజయనగర వాస్తునకు మకుటాయమాయమైనది- విఠల స్వామి ఆలయం ఈ ఆలయాన్ని



పంపావతి ఆలయగోపురం


ఎందరో విజయనగర చక్రవర్తులు దశలవారిగా నిర్మించినా, ఈ ఆలయ నిర్మాణం పూర్తి కాలేదు. ఈ ఆలయంలోని కళ్యాణ మండపంలో సప్త విభాగాలుగా మలచిన ఏక శిలా స్తంభాలను చిన్న రాయితో మీటితే సప్త స్వరాలు పలకుతాయి. ఆలయ ఊతకమ్ములు (బ్రేకెట్స్), పీఠ చూళికలు (బేస్ కాపిటల్స్) మనోహరమైన శిల్పాలతో అలంకరించబడ్డాయి. ఈ ఆలయానికెదురుగానే చూపరులను ముగ్ధులను చేసే ఏక శిలా రథం వుంది. ఈ రథమే గాక హంపిలో వినాయక, ఉగ్ర నరసింహ విగ్రహాలు ఒకే శిలతో చెక్కిన పెద్ద శిల్పాలు : ఇవి గంభీర సౌందర్యానికి నిదర్శనాలు.

హంపి బజారుకు ఎదురుగా వున్న పంపావతి లేక విరూపాక్ష ఆలయం ఎత్తైన గోపురంతో, విశాల ఆవరణలో, వివిధ శిల్ప సమన్విత సుందర స్తంభాలతో, రమ్యమైన కళ్యాణ మండపంతో, కుడ్య చిత్రాలతో నేటికీ చెక్కు చెదరకుండా వుంది ఈ ఆలయ కళ్యాణ మండపాన్ని శ్రీ కృష్ణ దేవరాయలు నిర్మాణం గావించాడు కాగా, అచ్యుతరాయలు తన పేరిట అచ్యుతరాయ ఆలయాన్ని, పట్టాభిరామాలయాన్ని 1539లో నిర్మించాడు 1565లో జరిగిన తల్లికోట యుద్ధంలో విజయనగర రాజులపై విజయం సాధించిన మహమ్మదీయులు రక్షణలేని విజయనగరంలో ప్రవేశించి దోచుకుని రాజ ప్రాసాదాలను, ఆలయాలను, కూల్చి ధ్వంసం చేశారు నిత్య కళ్యాణం పచ్చుతోరణంలా వెల్లివిరిసిన ఆ మహా నగరం క్షణాలలో శ్మశానవాటికగా మారిపోయింది


ఇతర ప్రాంతాల ఆలయాలు విజయనగరాధీశులు తమ రాజధాని నగరంలోనేగాక, లేపాక్షి, తాడిపత్రి, అహోబిలం, కాళహస్తి, తిరుపతి, కాంచీపురం, మొదలైన చోట్ల పెద్ద దేవాలయాలను నిర్మించారు. లేపాక్షి వీర భద్రాలయం చిత్ర లేఖనాలకు ప్రసిద్ధి లేపాక్షి బసవయ్య భారత దేశంలోనే అతి పెద్దది నాట్య మండపంలోని శిల్పాలు, అష్టదిక్పాలకుల విగ్రహాలు, నాగలింగం ఇక్కడి ప్రత్యేక ఆకర్షణలు తాడిపత్రిలోని చింతల వెంకట రమణ ఆలయం, బుగ్గల రామలింగేశ్వరాలయం విజయనగర శిల్ప దక్షణాలు వివిధ రకాలైన ఆలయ హంగులను అమర్చడంలో ఈ రాజులు కృతకృత్యులైనారు వందల సంవత్సరాలు గడిచినా, ప్రకృతి ఆటుపోటులకు తట్టుకొని దృఢంగా వున్న ఆలయాల గోపురాలను చూస్తే విజయనగర రాజుల వైభవ దర్పాలు గుర్తుకొస్తాయి మహాసామ్రాజ్యం సమసిపోయి, రాజులు పోయి, వైభవం మసి అయినా గత వైభవానికి తార్కాణంగా విజయనగర రాజుల శిల్పకళాదరణకు, వారి స్వర్ణ యుగానికి నిదర్శనంగా అవి నేటికీ నిల్చి వున్నాయి

—వరికూటి వెంకటసుబ్బారెడ్డి □

పంపావతి లేక విరూపాక్షాలయం



తులాభార మండపం



ఫాల్గుణి వెరైటీ

నరరూప రాక్షసులు


పక్షిణ ఆర్కాటుకు చెందిన అన్నెబోగి అనే వో చిన్న గ్రామంలో నర్సు పని చేస్తున్న22 ఏళ్ల మహేశ్వరి అనే అమ్మాయి అందాన్ని చూసిన28 ఏళ్ల మోహనం 29 ఏళ్ల రాజేంద్రన్, 55 ఏళ్ల కమలనాథన్ 35ఏళ్ల సుబ్రహ్మణ్యం, 31 ఏళ్ల గజపతి అనే అయిదు కామపిశాచాలు ఆమెను అర్ధరాత్రి వేళ ఎత్తుకు పోయి వూరు చివర తోటలో రాత్రంతా తమ పశు కామవాంచ తీర్చుకుని, ఆనక ఆమెను చంపేసి, తీసుకువెళ్లి ఆమె ఇంట్లోనే పడేసి చక్కా పోయారట

వరుడు నచ్చని వధువు ఆత్మహత్య

వేలూరుకు చెందిన రామంగం అనే అతని ఇంట్లో పని చేస్తున్న 26 ఏళ్ల చిన్న పొణ్ణు అనే ఆమె తన తల్లి తనకో పెళ్లి సంబంధం చూసినట్టూ అతను తనకు బొత్తిగా నచ్చనట్టూ చెప్పి ఏడ్చిందట రాన్రానూ పెళ్లిరోజు దగ్గరకు రావడంతో ఆమె మొన్న 25వ తేదీ వేలూరు కోట ఎక్కి, అక్కడ నుంచి కందకంలో వున్న నీళ్లలో దూకి ఆత్మ హత్య చేసుకుందిట- పిచ్చి పిల్ల! ఎనక్కి పుడిక్కవిల్లే అని అరవంలో చెప్పుండాల్సింది!

అవమానం భరించలేక ఆత్మహత్య

చెంగంకు చెందిన 24 ఏళ్ల శేఖర్ అనే వో వివాహితుడు అదే వూరుకు చెందిన 18 ఏళ్ల కృష్ణవేణి అనే అమ్మాయి మీది కోరికతో ఆమెను వోరాత్రి గడపడానికి రమ్మని ఆహ్వానిస్తే ఆమె అతన్ని దుమ్మెత్తి పోసి. నీకు అక్కా చెల్లెళ్ళు, తల్లీ వగైరాలు లేరా అని నిలదీసిందట ఆ భంగపాటు భరించలేని శేఖర్ మార్గాంతరంగా ఆ పిల్ల ప్రవర్తన మంచిది కాదని వూళ్లో యాగీ చేశాడట ఈ అవమానం బరించలేక కృష్ణవేణి మీద కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకు చనిపోయిందట



వేలం వెర్రి!

అలనాటి విఖ్యాత నటీమణి మార్లిన్ మన్రో దేహమనేది ప్రదర్శించుకోడానికే గాని దాచుకోడానికి కాదు అని రాసిన వో కాగితాన్ని ఆమె రసికులు వో వేలం పాటలో 35 వేల రూపాయలు (మన డబ్బు) వరకూ పెంచితే కొనేసుకున్న వొక్కతనికి ఆ కాగితం అంత డబ్బుకు దక్కిందట- వేలం వెర్రి అననిదే నేమోనోయీ వో చదువరీ!

ప్రాణం తీసిన నవ్వు!

బొంబాయి వేశ్యాపురంలో లత అనే వో అమ్మాయికి ఆ వృత్తి నచ్చక, యీ పని విసర్జించి, పారిపోవాలని నిశ్చయించుకుని ఆ విషయం తనతో తన గదిలో వుంటున్న నూరి అనే ఆమెకు చెప్తే ఆమె నవ్వి పోసిందట దాంతో లతకు వొళ్ళుమండి చేతి కందిన కర్రతో ఆమె బుర్ర పగలగొట్టిందట ఆ దెబ్బలకు నూరి అక్కడి కక్కడే చచ్చి పోయిందట

పాముకాటుకి బలైన పోలీసు

కోయిలకుంట్లకు చెందిన అవుకుఅనే గ్రామానికి బందోబస్తుకు వెళ్లిన వో ఇద్దరు పోలీసులను మొన్న 24వ తేదీ రాత్రి పాము కరచిందట వొకతన్ని మాత్రం కర్నూలు ఆసుపత్రి రక్షించ గలిగిందట

ఒంటరిగా ఉన్న యువతిపై అత్యాచారం!

జాఫర్‌గడ్డ అనే గ్రామానికి చెందిన చంద్రకళ అనే 20 ఏళ్లమ్మాయి ఆవులను మేపడానికి వూరు చివరకు వాటిని తీసుకుపోయి అక్కడో చెట్టు క్రింద కూర్చుని వుండగా బిక్షపతి అనే వో దుర్మార్గుడు ఆమె మీద పశువులా పడి తన కామవాంఛ తీర్చుకుని పరారైపోయాట్ట!

విరక్తి కారణంగా ఆత్మహత్య!


ఆలంపూరు తాలూకా మద్దూరు గ్రామంలో 20 ఏళ్ల తెలుగు వెంకటేశ్వరమ్మ అనే ఆమె 23వ తేదీ పొరుగింటి వారితో హోరా హోరీ పోట్లాట పెట్టుకుంటే వారామెను చావ బాదారట భర్త వచ్చాక అతనితో చెప్తే అతను కూడా నీకీ పక్కవాళ్లతో గొడవలెక్కువయ్యాయి పొగరుతో చస్తున్నావు అని ఆమెను చితక బాదాడట దాంతో వెంకటేశ్వరమ్మకు జీవితం మీద విరక్తిపుట్టి నల్లులమందుత్రాగి ఆత్మహత్య చేసుకున్నదట

హత్యకి దారితీసిన అక్రమ సంబంధం!

పలమనేరుకు చెందిన బాయరాజుపల్లిలో 60 ఏళ్ల రామయ్య బార్య 12 ఏళ్లనాడు లేచిపోతే అతను తన అక్క కూతురు తిరుమలమ్మ అనే ఆమెను పెళ్లిచెసుకున్నాడట ఆమె చక్కగా కాపురంచేసి నాలుగేళ్ల క్రతం అదే వూరుకు చెందిన మునుసామి అనే అతనితో అక్రమ సంబందం పెట్టుకున్నదట ఆ మునుసామి తన ప్రియురాలు తనతోనేగాక మరొకరితో కూడా సంబందం పెట్టుకుందన్న అనుమానంతో ఆమెను ప్రతి రోజా సాదించడమేగాక ఆమెను చంపేసి పంటకాలవలో బొక్క బోర్లా పడుకోపెట్టి పరారైపోయాడట

గోనె సంచిలో శవం – భార్య అరెస్టు

17 14 ఏళ్ల యిద్దరు కొడుకులు 12 ఏళ్ల కూతురూ వున్న వో తల్లి తన 35 వ ఏట తన 45 ఏళ్ల మొగుడు గురుసామినాయుడు ఇచ్చే సుఖం సరిపోక 27 ఏళ్ల రాజపాల్ నాయుడు అనే అతనితో అక్రమ సంబందం పెట్టుకుందట ఈ విషయం గుప్పుమని ఆమె బర్త ఆమెను గట్టిగా మందలించాడట ఆ తరువాత నాల్రోజులకు పూతలపట్టు అనే ప్రాతం చిత్తేటివంగ అనే చోట వో గోని మూటలో గురుసామి నాయుడు శవం వుందట పోలీసులు ఆయన భార్యను ప్రియుణ్ణి అరెస్టు చేశారట-పర్స్‌పెయిర్ డ్యూటీ!



చెరువులో శవం


నంద్యాలలోని వో చెరువులో 22వ తేదీన వో ముసలాయన శవం కనుగొనబడిందట ఆ శవ విషయంపై పోలీసు జోక్యం కలుగ జేసుకోక పోవడంతో 27వ తేదీ వరకూ అలాగే వున్నదటా చెరువులో ఫలితంగా వూరంతా అదిరే దుర్గంధంవస్తోందట- రాదామరి □

పరిచయం

అమిత తెలుపు - అత్యంత పొదుపు

చెక్

డిటర్జెంట్ సబ్బు



ACIL/0727/84-Tel

షా వాలెస్
వారి హామీతో

Shaw Wallace





"శాస్త్రీయమైన పరిశోధనలు తెలియ చేస్తున్నాయి సాధారణమైన సబ్బులకంటే- చెక్‌తో రెట్టింపు బట్టలు ఎక్కువ తెల్లగా ఉతకవచ్చునని"

"ఇది నిజమే "ఎన్నో బట్టలు" ఎంతో శుభ్రము చెక్-నా-అమిత తెలుపు అత్యంత పొదుపు నిచ్చే డిటర్జెంట్ సబ్బు"

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

